07-09Pg1exHMNWJQE 1 GNT_07-09Pg1exHMNWJQE.qxd 9/6/2025 11:58 PM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
fb.com/vaartha Digital

న్యాయవ్యవస్థలోకి 'రోబో' జడ్జి'లు!
భారత్‌లో పెరుగుతున్న వృద్ధతరం 9

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 217 పేజీలు: 12 వెల: 8.00

## సవ్యంగా ఎరువుల సరఫరా

### డిమాండ్ మేరకు రైతులకు అందజేత



అందుబాటులో 77 వేల మె.ట ఎరువులు
మరో 10 రోజుల్లో రానున్న 41 వేల మె.ట
కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**విజయవాడ, సెప్టెంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని....రైతులకు డిమాండ్ మేరకు ఎరువులు అందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు వివరించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు శనివారం టెలీకాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఎరువుల సరఫరాపై రైతుల నుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా సీఎం రివ్యూ చేశారు. అధికారులు ఇచ్చే సమాచారంతో పాటు ఆయా జిల్లాల నుంచి తెప్పించుకున్న సమాచారాన్ని పోల్చి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ఏపి జిల్లాల్లో ఎంతెంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి...డిమాండ్ ఎలా ఉంది అనే విషయాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**డిమాండ్ కు సరిపడా ఎరువుల లభ్యత**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. రేపు కాకినాడ పోర్టుకు ఒక వెజల్ వస్తోందని...దీని నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్రంలో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు. ఇవి కాకుండా మరో 10 రోజుల్లో 41 వేల టన్నుల ఎరువులు రాష్ట్రానికి అదనంగా రానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. అయితే బాపట్ల, కృష్ణా, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొరత ఉందని... ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ సమస్య కూడా సత్వరమే పరిష్కరించాలని సిఎం సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి...జిల్లా కలెక్టర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎరువుల సరఫరాను పరిశీలించాలని సిఎం సూచించారు. ఎరువుల లభ్యత గురించి రైతులకు వివరించి వాళ్ళు ఎటువంటి ఆందోళన పడకుండా చూడాలన్నారు. అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాను రైతులకు కల్గించాలని చెప్పారు. వచ్చే రబీలో వెబ్ ల్యాండ్ ఈ పంట అనుసంధానంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువులు సరఫరా చేపట్టాలని అధికారులకు సిఎం సూచించారు. దీని కోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని చెప్పారు. ఎవరు ఎంత పంట వేస్తారో ఈ పంట నమోదు ద్వారా చూసి వారికి అవసరమైన మేరకు ఎరువులు ఇచ్చే మెకానిజం తీసుకురావాలి. దీని కోసం అవసరమైన డేటా అనుసంధానం జరగాలని సిఎం అధికారులకు చెప్పారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యత తీసుకుని రైతులకు ఎరువుల సరఫరాపై అవగాహన కల్పించడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అన్ని జిల్లాల్లో ఈ తరహా కార్యక్రమం చేపట్టి.ఎరువుల సరఫరాలో ఉన్న అన్ని అనుమానాలను తొలగించాలని చెప్పారు. అధికారులు సత్వర స్పందన, సమన్వయంతోనే స్పందించే ప్రభుత్వంగా ప్రజలు గుర్తిస్తారని అధికారులకు సీఎం తెలిపారు.

## నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం



### ఎరుపు, నారింజ రంగులో దృశ్యం

రాత్రి 9.57 నుంచి తెల్లవారుజామున గం.1.26 దాకా భారత్, ఆసియా, ఆస్ట్రేలియా, ఐరోపా, అంటార్కిటిక్ ప్రాంతాల్లో కనిపించనున్న గ్రహణం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించనున్నది. ఈ ఏడాదిలో చివరి ఖగోళ అద్భుతంగా పిలిచే ఈ గ్రహణం 82 నిమిషాల సుధీర్ఘంగా వుండనుంది. వాతావరణంలో కనిపించనున్న మార్పులతో పాటు చంద్రుడు భూమికి చేరువగా వుండ డంతో ఈ గ్రహణం సాధారణంకంటే పెద్దదిగానూ, బ్లడ్ మూన్‌గా శాస్త్రజ్ఞులు నామకరణం చేశారు. ఎరుపు, నారింజ రంగులో చంద్ర గ్రహణం ప్ర కాశవంతంగా కనువిందు చేయనుంది. ఆదివారం రాత్రి 9.57 గంటలకు మొదలుకానున్న ఈ గ్రహణం సోమవారం తెల్లవారుజామున 1.26 గంట ల వరకు వుంటుంది. మూడు గంటల 29

>>2

## కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ వంతెన!



కృష్ణా నదిపై కూచిపూడి నృత్యభంగిమలో ఐకానిక్ కేబుల్ వంతెన

### విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానం

### గుర్తింపునిచ్చేలా నృత్యభంగిమతో నిర్మాణం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై ఒక ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మిస్తుంది. వివిధ ఐకానిక్ మోడల్స్‌లో ఈ వంతెన ఉండాలన్నది క్రడా లక్ష్యం, ఆ దిశలో ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈవంతెన నిర్మాణం ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయడం, ట్రాఫిక్‌ను తగ్గించడం కోసం మాత్రమే కాకుండా, అమరావతికి ఒక సాంస్కృతిక, శిల్పకళా గుర్తింపు తీసుకొచ్చేలా ఈ డిజైన్లను రూపొందించారు. ప్రభుత్వం నాలుగు విభిన్న డిజైన్లు రూపొందించి, వాటిలో ఉత్తమమైనదాన్ని ప్రజలే ఎంపిక చేయాలన్న ఉద్దేశంతో దిళిదీతి వెబ్‌సైట్‌లో ఓటింగ్‌కు పెట్టింది. ప్రతి పౌరుడికీ డిజైన్ ఎంపికలో భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం సీఆర్డీఏ(క్రడ) అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లాలి. పేరు, ఫోన్ నంబర్ నమోదు చేయాలి. నలుగు డిజైన్లలో మీరు ఇష్టపడిన ఒక డిజైన్‌ను ఎంచుకోవాలి. క్యాప్చా కోడ్

>>2

## కొత్తగా 89 రైతు బజార్లు



### యేటా రూ.20 వేలకోట్ల టర్నోవర్: సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 80 కొత్త రైతు బజార్లను తీసుకొచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. అధునాతన హంగులతో సత్వరమే రైతు బజార్లను నిర్మించాలని అధికారులను ఆదేశించినట్లు రైతు బజార్ల నిర్వహణ, కూరగాయలు, ఇతర గృహ అవసర వస్తువులు, రైతులకు గిట్టుబాటు ధర లభ్యత, దళారుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వ్యవసామ మార్కెటింగ్‌శాఖ అధికారులతో చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. ఏటా రూ.2,000 కోట్ల వ్యాపారం టర్నోవర్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. కొత్తగా వచ్చే వాటితో పాటు పాత రైతుబజార్లలో సైతం కూల్ ఛాంబర్లు, కోర్డ్ రూంలను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రంలో 10 చోట్ల వీటిని ఏర్పాటు చేయడంతో రైతులు మార్కెట్‌లో తక్కువ ధర ఉన్నప్పుడు ఉత్పత్తులను అక్కడ నిల్వ చేసుకుని గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత వాటిని అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో వాణిజ్య పంటలను సైతం అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామని ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. రైతు బజార్లు ఇప్పుడు 127 ఉన్నాయి. వీటితో పాటు కొత్తగా మరో 80 రైతు బజార్లను ఏర్పాటు చేయనున్నాం. దీన్ని ఒక వ్యాపార సంస్థగా తీర్చిదిద్దనున్నాం. ప్రస్తుతం కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో వాణిజ్య పంటలను సైతం అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతాం చంద్రబాబు ఈ సందర్భంలో వ్యాఖ్యానించారు. పంట ఉత్పత్తుల తాజా ధరల వివరాలు

>>2

## బిసి సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు

### బిసిలపై సిఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం ఈ అవార్డు: మంత్రి సవిత



**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించింది. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధతమయ్యే నిరుద్యోగ బీసీ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ 2025 సంవత్సరానికి సంబంధించి ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును ఈనెల 20 తేదీన న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కు ఉచిత కోచింగ్ అందజేశారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. ఈ ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి కోచింగ్ అందజేశారు. వారికి నెలకు రూ.1500ల చొప్పున స్టయిఫండ్, పుస్తకాల కొనుగోలు మరో రూ.1000లు అందజేశారు. ఆన్ లైన్ లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ నిర్వహించగా, 4,774 మందికి ఈ శిక్షణను వినియోగించుకున్నారు. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. ఈ శిక్షణల ద్వారా వందలాది మంది బీసీ అభ్యర్థులు టీచర్, గ్రూప్1, రైల్వే సహా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించగలిగారు.

**స్కోచ్ అవార్డు రాకపై మంత్రి సవిత హర్షం**

బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగ బీసీ యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నతస్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో మెగా డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కోచింగ్ అందజేసినట్లు తెలిపారు. ఉచిత శిక్షణ ద్వారా ఎందరో బీసీ అభ్యర్థులు పలు ప్రభుత్వం ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. బీసీయువత ఉన్నతికి సీఎంచంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఈఅవార్డు నిదర్శనమన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీలు తీవ్ర నిరాదరణకు గురయ్యారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను

>>2

లిక్కర్ కేసు నిందితులు ముగ్గురికి బెయిలు 2

## లిక్కరు స్కామ్ కేసు: మిధున్‌రెడ్డికి ముందస్తు బెయిలు



**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడు ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ ఇస్తూ తీర్పునిచ్చింది. ఏపీ లిక్కర్ కేసులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని మిథున్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు అనుమతి ఇవ్వడంతో జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నెల 11న తిరిగి సరెండర్ కావాలని ఆదేశించింది.



విచారణ చేస్తున్న పోలీసులు



చిన్నారి (ఫైల్)

## చిన్నారిని చిదిమేసిన కసాయితల్లి

### ఆర్నెల్ల బాలిక అదృశ్యంలో వీడిన మిస్టరీ

**తిరుపతి,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంలో గొడవలు చివరకు నవమాసాలు మోసి కన్నకూతురినే కసాయిగా మారిన తల్లి చెరువులో పడేసి హతమార్చింది. ఈ విషాద సంఘటన శనివారం ఉదయం ఎన్నో ఉత్కంఠలతో చివరకు కన్నతల్లే కసాయిగా మారిన సంఘటన ఉది. తిరుపతి కొరమేనుగుంట దేవుడికాలనీలో తిరుపాల్, చందన నివాసముంటున్నారు. వీరికి ఆరునెలల చిన్నారి రమ్య ఉంది. అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతోబాటు భర్త వేధింపులు భరించలేకచందనం శనివారం ఉదయం ఇంటికి సమీపంలోని చెరువులో దారుణంగా చిన్నారిని పడేసి హత్యచేసింది. ఆపై ఏమీ తెలియనట్లు బుకాయించి ఇంటివద్దనుండి కనిపించకుండా

>>2

## రాజధాని వైభవానికి ప్రతిబింబం అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్

### పెట్టుబడిదారులకు ప్రత్యేక రాయితీలు తక్షణ మంజూరు


### జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నారెడ్కో) రాష్ట్ర చైర్మన్ గద్దె చక్రధర్




**విజయవాడ, సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని వైభవాన్ని ప్రతిబింబేలా ఏర్పాటు చేస్తున్న అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ 2025ను సద్వినియోగం చేసుకోవాలని జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నారెడ్కో) రాష్ట్ర ఛైర్మన్ గద్దె చక్రధర్ అన్నారు. అందరికీ అందుబాటు ధరలలో సొంత ఇంటి కలను నెరవేర్చుకునే శుభతరుణం ఇదేనన్నారు. శనివారం నగరంలోని పార్క్ హయత్ లో ప్రాపర్టీ ఫెస్టివల్ ప్రారంభ సూచనగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవానికి సంబంధించి అన్ని విశేషాలతో తీర్చిదిద్దిన దృశ్య శ్రవణ ప్రదర్శనను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రధర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్థిరాస్తి రంగం పట్ల అత్యంత సానుకూలంగా చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రస్తుతం పురోగమన దిశలో ఉన్నామన్నారు. నారెడ్కో సెంట్రల్ జోన్ ఛైర్మన్ సందీప్ మండవ మాట్లాడుతూ సెప్టెంబరు 19,20,21 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వినియోగదారులకు అమ్మకందారులు ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాయన్నారు. అర్హతలు ఉన్న వారికి బ్యాంకులు సైతం తక్షణ రుణ మంజూరు పత్రాలు అందచేస్తాయని వివరించారు. సిఆర్ డిఎ సైతం ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి అయా లేఅవుట్‌లు, అపార్ట్‌మెంట్‌లకు

>>2

RAPHE mPhibr
प्रत्यक्षं किम् प्रमाणं
ఇండియాలో వినూత్న ఆవిష్కరణల అత్యుత్తమ ఎయిర్‌క్రాఫ్ట్ ఉత్పత్తిదారులుగా
మేం కాంపోజిట్ లేఅప్ టెక్నీషియన్స్‌ను అద్దె ప్రాతిపదికన ఆహ్వానిస్తున్నాం
ఉత్తరప్రదేశ్ నోయిడా
5+ సంవత్సరాల యొక్క అనుభవం
ప్రయోజనాలు
15 LPA వరకు జీతం
రిలొకేషన్ వ్యయాలు కవర్ అవుతాయి
ఉత్తేజం కలిగించే జాయినింగ్ బోనస్
అభివృద్ధి పొందే అవకాశాలు
40+ వార్షిక సెలవులు
ఆరోగ్య బీమా మరియు OPD ఖర్చులు కవర్ అవుతాయి
ఇన్-హౌస్ భోజన వసతి
24/7 రవాణా



ఇండియాలో 28 రాష్ట్రాలలో 24 రాష్ట్రాల ప్రాతినిధ్యం గల భిన్నత్వం మేధా బృందంలో చేరండి!
ఇప్పుడే దరఖాస్తు చేయండి: hr@mphibr.com



గుజరాత్‌లోని జస్దాన్ తాలూకా జాంగ్వాడ్ గ్రామం సమీపంలో ఆదివారం ప్రమాదానికి గురైన కారు

## చిన్నారిని చిదిమేసిన
# కసాయితల్లి

>> పోయిందని ఆందోళన చెందారు. కొద్దిసేపట్లోనే పాపాకోసం తల్లిదండ్రులు హైరానా పడి పరిసరాల్లో వెదికారు. అయినా చిన్నారి ఆచూకీ తెలియలేదు. ఈ కేసును తొలుత మిస్సింగ్ క్రింద నమోదు చేసిన అలిపిరి పోలీసులు తీవ్రంగా పరిగణించి గాలింపు చేపట్టారు. ఆర్నెళ్ళ చిన్నారిని ఎవరైనా పథకం ప్రకారం అపహరించారా?లేక ఆకతాయిలు ఎవరైనా మద్యంమత్తులో ఎత్తుకెళ్ళారా అనే ఆందోళన ఆ ప్రాంతంలో చోటుచేసుకుంది. చిన్నారి కనిపించకుండా పోయిన సంఘటన తీవ్రంగా పరిగణించిన ఎస్పీ తదుపరి గాలింపుకు ఐదు ప్రత్యేక బృందాలు నియమించారు. కుటుంబసభ్యుల నుండి సేకరించిన సమాచారంతో సిఐ రామకిశోర్ ప్రత్యేక టీమ్‌లు గాలింపు చేపట్టారు. ప్రత్యేక డ్రోన్ కెమెరాలతో ఆ ప్రాంతాల్లో గాలించారు. అనుమానంతో తిరుపాల్, చందనలను విచారణ చేసిన పోలీసులకు దిమ్మతిరిగే సమాధానం తెలిసింది. దీంతో తల్లే హంతకురాలని తేలింది. ముగ్గురు కుమార్తెలు కావడం, ఆరునెలల చిన్నారిని చెరవులో పడేసి హత్యచేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా చిన్నారి తండ్రి పాతసామాన్ల వ్యాపారంచేస్తుస్తున్నారు.

# కొత్తగా 89 రైతు బజార్లు

>> ఎప్పటికప్పుడు తెలిసేలా రైతులు, వినియోగదారుల ఫోన్లకు మెసేజ్‌లు పంపే వ్యవస్థను ప్రభుత్వం రూపొందిస్తోంది. మొబైల్ యాప్‌లు సైతం అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. ధరల వివరాలను తెలియజేసే విధంగా ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నారు. రైతుబజార్ అనేది అన్నదాతకు, వినియోగదారుడికి మధ్య అనుసంధానమై ఉంది. ఇక్కడ రైతు పండించిన పంటకు మంచి ధర లభించడంతోపాటు ప్రజలకూ సరసమైన ధరల్లో కూరగాయలు దొరుకుతాయి. అందుకే వీటి సంఖ్య పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 127 రైతుబజార్లు ఉండగా మరో 80 ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇన్నాళ్లూ కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో ఇక నుంచి వాణిజ్య పంటలూ విక్రయించేలా ప్రణాళిక రచిస్తోంది. చిన్న, సన్నకారు రైతులకు మద్దతుగా నిలిచేందుకు 1999వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్న చంద్రబాబు తెచ్చిన వ్యవస్థే రైతుబజార్. దళారుల దోపిడీకి ఏ విధమైన ఆస్కారం లేకుండా రైతులకు మేలు చేకూర్చడంతో పాటు ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన కూరగాయలను అందిస్తున్నాయి. గత 25 ఏళ్లుగా విశేష ఆదరణతో అంతకంతకూ విస్తరిస్తూ నేడు వీటి సంఖ్య 127కు చేరింది. ప్రతి ఏటా రైతుబజార్ల ద్వారానే దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యాపారం జరుగుతోంది. తక్కువ ధరలకే కూరగాయలు లభిస్తుండటంతో వీటిల్లో కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపడంతో రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రైతుబజార్ల సంఖ్యను పెంచేందుకు కూటమి సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రధానంగా నగరాలు, పట్టణాలు విస్తరిస్తుండటంతో వాటి శివారు ప్రాంతాల్లో ఇంకొన్ని రైతుబజార్లను ఏర్పాటు చేసేందుకు చర్యలను చేపట్టింది.

## మోడీ గొప్ప ప్రధానమంత్రే.. కానీ..
### డొనాల్డ్ ట్రంప్ వాఖ్య

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** భారత్‌పై అమెరికా భారీ సుంకాలు విధించడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు ఇటీవల బలహీనపడ్డాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోడీని పొగిడినట్టే పొగిడి, అతడి తీరు నచ్చలేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో సిఇఒలకు ఇచ్చిన విందు సందర్భంగా మాట్లాడుతూ.. భారత్, రష్యాలకు దూరమయ్యాం అంటూ తన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. ఆ రెండు దేశాలు చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని పేర్కొన్నారు. దీనిపై శనివారం మీడియా ప్రశ్నించగా ఆయన స్పందించారు. రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తోందని, అది తనను చాలా నిరాశకు గురిచేసిందని చెప్పారు. 'భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నారా..?' అని మీడియా ప్రశ్నించగా.. 'కచ్చితంగా' అని ట్రంప్ బదులిచ్చారు. 'నేను ఎప్పుడూ అదే కోరుకుంటా. ప్రధాని మోడీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటా. ఆయన గొప్ప ప్రధాని. కానీ.. ప్రస్తుతం ఆయన చేస్తున్నది నాకు నచ్చడంలేదు. భారత్-అమెరికా దేశాల మధ్య ప్రత్యేకమైన బంధం ఉంది. దీనిపై ఆందోళన అవసరం లేదు' అని చెప్పారు.ఇటీవల మోడీ అమెరికాలో పర్యటించిన విషయాన్ని కూడా ట్రంప్ గుర్తు చేశారు. శుక్రవారం ఆయన ట్రూత్ సోషల్‌లో.. 'భారత్, రష్యాలను అమెరికా కోల్పోయింది. అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయి' అని పేర్కొన్నారు. ఆ పోస్టుతోపాటు ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు కలిసి ఉన్న ఫొటోను కూడా ట్రంప్ పంచుకున్నారు. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు వ్యంగ్య కామెంట్ చేశారు.

## అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది: ప్రధాని మోడీ

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి సహకరిస్తోందంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్న విషయం తెలిసిందే. ఇందుకుగానూ భారత్‌పై భారీ సుంకాలు విధించారు. ట్రంప్ టారిఫ్స్‌తో ఇరు దేశాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చేటుచేసుకుంది. న్యూఢిల్లీపై విమర్శలు చేస్తూ వస్తున్న ట్రంప్.. తాజాగా స్వరం మార్చారు. భారత్-అమెరికా మధ్య ప్రత్యేక బంధం ఉందని, ప్రధాని మోడీతో స్నేహంగా ఉంటానని పేర్కొన్నారు. అంతేకాదు మోడీ గొప్ప ప్రధాని అంటూ కితాబిచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ తాజగా స్పందించారు. ట్రంప్ సానుకూల వైఖరి అభినందనీయమంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్‌గా మారింది.అంతకుముందు భారత్-అమెరికా బంధంపై ట్రంప్ ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టిన విషయం తెలిసిందే.

# చంద్ర గ్రహణం

>> నిమిషాల పాటు వుండనున్న గ్రహణ కాలంలో చంద్రుడిని గ్రహణం పూర్తిగా కమ్మేసే సమయం 82ని మిషాలుగా వుండనుంది. గ్రహణ మధ్య కాలం రాత్రి 11.41 గంటు. మోక్ష కాలం అర్థరాత్రి 1.31 గంటలు. ఈ గ్రహణం భారత్‌తో పాటు ఆసియా, ఆస్ట్రేలియా, ఐరోపా, హిందూ మహా సముద్రం, అంటార్కిటికా. అట్లాంటిక్ మహా సముద్రా ప్రాంతంల్లోనూ కనిపించనుంది. ఇలాంటి గ్రహణం చాలా అరుదుగా సంభవిస్తుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. సూర్యుడు, చంద్రుడి మధ్యలో భూమి వచ్చినపుడు భూమి నీడ చంద్రుడిపై పడు తుంది. దీనివల్ల చంద్రుడు కొంత చీకటిగా లేదా పూర్తిగా చీకటిగా కనిపిస్తాడు. కాగా సంపూర్ణ చంద్ర గ్రహణంలో చంద్రుడు పూర్తిగా భూమి నీడలో కి వస్తాడు. ఈ సమయంలో సూర్యకాంతి చంద్రుడిని నేరుగా చేరదు. భూమి వాతారణంలో ఎరుపు, నారింజ రంగు కాంతి చంద్రుడిని చేరడం వల్ల ఇది బ్లడ్ మూన్‌లా కనిపిస్తుంది. కాగా ఈ గ్రహణాన్ని ఎటువంటి కళ్లద్దాలు లేకుండా చూడవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. కానీ బైనాక్యులర్, టె లిస్కోప్ ఉపయోగిస్తే మరింత స్పష్టంగా చూడవచ్చు. గ్రహణ సమయం ఆయా దేశాల సమయాన్ని బట్టి మారుతుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కాగా గ్రహణ సూతకాలం ఆదివారం మధ్యాహ్నం 12.57 గంటలకే మొదలవుతుందని వారంటున్నారు. ఇదే సమయంలో ఆలయాలను మూసివేయాలని, ఇళ్లలో పూజగదులను మధ్యాహ్నం 12 గంటలకే మూసివేయాలని వారు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాళహస్తి దేవాలయం మిన హా తిరుపతి సహా అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను ఆదివారం మధ్యాహ్నం నుంచే మూసివేయనున్నారు. ఇక గ్రహణం తెల్లవారు జామున 1.26 గంటలకు ముగుస్తున్నా తెల్లవారుజామున సూర్యోదయానికి గంట ముందు వరకు సూతకాలం వుంటుందని ఆగమ పండితులు చెబుతున్నారు. దీ ని తరువాతే స్నానాధికాలు చేసి, ఇళ్లతో పాటు ఆలయాలను, పూజా గదులను కడగాలని, విగ్రహాలకు సంప్రోక్షణ చేయాలని ఆగమ పండితులు చెబుతున్నారు. కుంభరాశి, మిన రాశుల వారిపై ఈ గ్రహణం ప్రభావం వుంటుందని. ఈ రాశుల వారు గ్రహణ సమయంలో దైవ ప్రార్థన చేయాల ని వారంటున్నారు. ఇక ఆదివారం సాయంత్రం ఆరు గంటలకే భోజనాలు పూర్తి చేయాలని వారు చెబుతున్నారు. గర్భిణీ స్త్రీలు గ్రహణ సమయం లో బయటకు రావద్దని, ఇళ్లలోనే వుండాలని వారంటున్నారు. గ్రహణం ముగిసిన తరువాత అంటే సోమవారం ఉదయం ఆలయాలలో దాన, ధర్మాలు చేయడం మంచి ఫలితాలను ఇస్తుందని ఆగమ పండితులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

07-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
○పౌర్ణమి రా. 11.35
శతభిష రా. 9.38
వర్జ్యం : రా. 11.41-12.12
దు.సా. 4.35-5.24
శుభసమయం:ఉ. 6.30-7.15,సా. 7.30-8.10
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

- **మేషం :** వివాదాస్పదమైన అంశాలలో తల దూర్చకండి. "తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతీ" అన్నారు.
- **వృషభం:** అనుకూల వాతావరణం కొత్త ఆశలకు దారితీస్తుంది. ప్రయాణాలు.
- **మిథునం:** అధికారులు, సహోద్యోగులతో సామరస్యంగా మెలిగి లాభపడతారు.
- **కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.
- **సింహం:**బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. శుభవార్తలు.
- **కన్య :** సన్నిహితులు నుండి కీలక సమాచారం అందుకుంటారు. విరాళాలు సేకరిస్తారు.
- **తుల :**పుస్తక పఠనం యందు ఆసక్తి కలిగి వుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.
- **వృశ్చికం:** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలం.
- **ధనుస్సు:** నూతన పెట్టుబడులకు అనుకూలమై కాలం. ఋణ బాధల నుండి బయటపడుతారు.
- **మకరం:** కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. భూములు కొనుగోలు యత్నాలు చేస్తారు.
- **కుంభం:**సంఘంలో మీకంటూ ఓ ప్రత్యేక గౌరవం ఏర్పడుతుంది. వివాహ యత్నాలు కలిసి వస్తాయి.
- **మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన కాంట్రాక్టులు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ వంతెన!

>> నమోదు చేసి, సబ్మిట్ చేయాలి. ఈ ఓటింగ్ ప్రక్రియ పూర్తిగా ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించేలా డిజైన్ చేశారు. ఈ నాలుగు డిజైన్‌లు కూడా కూచిపూడి నృత్య కళ, ఆధునిక ఇంజనీరింగ్ శైలి మేళవింపుతో ఉన్నాయి. హస్త ముద్ర రూపంలో: ఈ డిజైన్ కూచిపూడి నృత్యంలోని హస్త ముద్రను పోలి ఉంటుంది. రేడియేటింగ్ స్టైల్లో కేబుల్స్ ఉండటం వల్ల ఇది ఒక శక్తివంతమైన నిర్మాణంగా కనిపిస్తుంది. ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని, నాట్య కళను సమగ్రంగా చూపుతుంది. జంట పైలాన్ బ్రిడ్జ్ ఎరుపు, తెలుపు రంగుల్లో రూపొందిన ఈ డిజైన్ రెండు పైలాన్‌లతో ఉంటుంది. ఇది కూచిపూడిలో కనిపించే స్వస్తిక ముద్రను పోలి ఉంటుంది. ఇది భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి చిహ్నంగా ఉంటుంది.ఎ ఆకార వంతెనఅమరావతిని సూచించేలా ఈ డిజైన్ ఆంగ్ల అక్షరం ఎ రూపంలో ఉంటుంది. అమరావతి పేరుని సూచించేలా ఉండటం, అభయ ముద్రలా ఉండటం వల్ల ఇది శాంతి, రక్షణకు సంకేతంగా కనిపిస్తుంది. ఇది అత్యంత ఆధునికతను ప్రతిబింబిస్తుంది.ఒ.ఒ నమునాను కూచిపూడిలోని కపోత ముద్ర ఆధారంగా డిజైన్ చేశారు. చేతులు ఎత్తి నమస్కరించేలా ఉంటూ, ఓ స్వాగత ద్వారంలా కనిపిస్తుంది. ఇది సందర్శకులకు ఓ సంస్కృతిక అర్థం కలిగిన అపూర్వ అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఐకానిక్ కేబుల్ వంతెన అమరావతిలోని రాయపూడి నుంచి ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు నిర్మించనున్నారు. దాదాపు 5 కి.మీ. పొడవుతో, ఇది రాజధానిని విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారికి అనుసంధానిస్తుంది. వంతెన పూర్తయిన తర్వాత, ఇది పర్యాటక ఆకర్షణగా మారే అవకాశమూ ఉంది. పక్కనే ఉన్న ప్రాంతాల అభివృద్ధికి సైతం దోహదపడుతుంది.

ఈ ఐకానిక్ బ్రిడ్జ్ కేవలం ఒక రహదారి కట్టడమే కాదు. ఇది మన సంస్కృతిని, కళను, అభివృద్ధిని ప్రపంచానికి చాటే ఒక ఐకానిక్ వంతెగా నిలవనుంది. ప్రజలే ఓటు వేసి ఎంచుకునే ఈ డిజైన్, అమరావతి నగరానికి శాశ్వత గుర్తింపునిస్తుందనే దానిలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ డిజైన్లలో మీకు ఏది ఇష్టమో మీరు ఓటు వేయడం ద్వారా అమరావతి నగర భవిష్యత్తులో మీ వంతు పాత్రను పోషించవచ్చు. మీరు ఇంకా ఓటు వేయలేదు అంటే, ఇప్పుడే వెబ్‌సైట్‌కి వెళ్లి ఓటు వేయండి. మీ అభిప్రాయం అమరావతి రూపాన్ని తీర్చిదిద్దుతుంది!. ఇది మన సంస్కృతి, కళ, అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుంది.

# లిక్కర్ కేసు నిందితులు ముగ్గురికి బెయిలు

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణంలో కేసులో నిందితులుగా ఉన్న ఏ31ధనుంజయ రెడ్డి, ఏ32కృష్ణ మోహన్ రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. ముగ్గురు నిందితులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఇరువర్గాల వాదనలు ముగిసినట్లు తెలిపింది.శనివారం ముగ్గురికీ బెయిల్ మంజూరు చేస్తూ.. ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు మే 14న బాలాజీ గోవిందప్ప, మే 17న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నేపథ్యంలో ముగ్గురు బెయిల్ కోసం.. ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు ఇవాళ(శనివారం) బెయిల్ మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే.. ముగ్గురు పాస్‌పోర్టులు అధికారులకు అప్పగించాలని కోర్టు ఆదేశించింది. ఒక్కొక్కరు లక్ష చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని తెలిపింది. జగన్ ప్రభుత్వం హయాంలో మద్యం విక్రయాల లావాదేవిలన్ని నేరుగా జరిగాయి. అంటే ఎక్కడ డిజిటల్ చెల్లింపులు అనేవి జరగలేదు. దీంతో ఈ ప్రభుత్వంలో జే బ్రాండ్ మద్యం విక్రయాలకు తెర తీశారు. ఈ మద్యం తాగడం వల్ల అనేక మంది మృత్యువాత పడ్డారు. అలాగే పలువురు అనారోగ్యానికి గురయ్యారు. అంతేకాకుండా.. ఈ మద్యం విక్రయాల్లో భారీగా అవినీతి చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం కుంభకోణంపై సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డిను సిట్ అధికారులు అరెస్ట్ చేసి.. విచారించారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు.

## బిసి సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు

>> పక్కదారి పట్టించారన్నారు. బీసీల స్వయం ఉపాధి యూనిట్లు అందజేయకుండా నోట్లో మట్టికొట్టారన్నారు. నా బీసీలంటూ వెనుకబడిన తరగతుల వారిని జగన్ ఓటు బ్యాంకుగానే చూశాడన్నారు. బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ అవార్డు రాకతో తమపై మరింత బాధ్యత పెరిగిందని మంత్రి సవిత తెలిపారు.




న్యూఢిల్లీలోని మయూర్ విహార్ వద్ద ఉన్న ఫ్లైఓవర్ కింద ఆశ్రయం పొందుతున్న వరదబాధిత ప్రజలు

## రాజధాని వైభవానికి ప్రతిబింబం
# అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్

>> సంబంధించిన వాస్తవ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతుందన్నారు. రానున్న రోజుల్లో అమరావతి ప్రాంతంలో ధరలు పెరిగే అవకాశం ఉందని, ప్రస్తుతమే పెట్టుబడులకు అనువైన సమయమన్నారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి మాట్లాడుతూ ఎ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించే స్థిరాస్తి ఉత్సవాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రారంభించనున్నారన్నారు. అరవైకి పైగా ప్రదర్శన సంస్థలు తమ ఉత్పత్తులను ప్రజలకు వివరిస్తాయన్నారు. రాష్ట్ర కోశాధికారి చావా రమేష్ మాట్లాడుతూ సాధారణ రిజిస్ట్రేషన్ తో ప్రతి ఒక్కరికీ ఉచిత ప్రవేశం కల్పించామని, ప్రాపర్టీ ఫెస్టివల్ వద్ద తక్షణ రిజిస్ట్రేషన్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని వివరించారు. సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్థిరాస్తి రంగాన్ని బలోపేతం చేయటం వల్లే ప్రస్తుతం విభిన్న ప్రాజెక్టులు వినియోగదారులకు అందుబాటుకి వచ్చాయన్నారు. సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ మాట్లాడుతూ అమరావతి నిర్మాణం వేగవంతమైన తరుణంలో అందరి దృష్టి ఇక్కడే ఉందన్నారు. కార్యక్రమంలో సిఆర్డిఎ ప్రతినిధులు , సీతారామయ్య, వాసిరెడ్డి వంశీ, పివి కృష్ణ, కోడే జగన్, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం దసరా సమయంలో నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ ను ప్రజలలోకి తీసుకువెళ్లేలా నారెడ్కో వేదిక ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం నిర్ణయించింది.

# నిమజ్జనంలో విషాదం
## కొత్తపట్నం బీచ్‌లో సముద్రంలో మునిగి ఇద్దరు మృతి

**కొత్తపట్నం. సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామానికి చెందిన పురిని నాగరాజు (50) ఈయనకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు, మరో మృతుడు పురిని పాల చంద్రరావు (45) ఈయనకు ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లోడు, ఉన్నట్లు సమాచారం. చిన్నపిల్లలు కావడంతో వారి యొక్క ఆవేదన వర్ణనాతీతంగా ఉన్నది. మోటు మాల గ్రామం మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకెళ్తే ప్రతి సంవత్సరం మోటుమాల గ్రామంలోని వినాయక నిమజ్జనాలు అన్ని ఒకేరోజు గుండుమాల సముద్ర తీరంలో జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా శనివారం నిమజ్జనాలు జరిగాయి మధ్యాహ్నం ఒంటిగంటకు నిమజ్జన కార్యక్రమం ముగించుకొని అందరూ ఇళ్లకు చేరారనీ, మృతులతో పాటు మరో ముగ్గురు ఉన్నట్లు సముద్రం వద్ద ఉన్నట్లు సమాచారం. మృతుడు పురిని నాగరాజు సముద్రంలోకి వెళ్లి మునుగుతూ కొట్టుకుపోవడంతో మరో మృతులు బాలచంద్రరావు తనను కాపాడుకోవడానికి వెళ్లగా ఇద్దరు సముద్రంలోకి కొట్టుకుపోయి తుది శ్వాస విడిచారు. మిగిలినవారు గ్రామస్తులు సమాచారం తెలియజేయడంతో స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఎస్పై వి సుధాకర్ హుటా హుటిన సాధన స్థలాన్ని చేరుకొని పరిశీలించడం జరిగింది. మృతదేహాలను ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్పై తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. మృతి చెందిన కుటుంబాలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఫోన్ ద్వారా పరామర్శించి వారి యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. అలాగే వినాయక నిమజ్జన సమయంలో అందరూ జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపలేకపోయా
### రిపబ్లికన్ ప్రతినిధులతో ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** ఎన్నికలలో తానున ఇచ్చిన ఒక ముఖ్యమైన హామీని నెరవేర్చడంలో విఫలమయ్యానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా అంగీకరించారు. రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపలేకపోయానని, అది తాను ఎదుర్కొన్న సమస్యల్లోకెల్లా అత్యంత కఠినమైనదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో కాంగ్రెస్ సభ్యులతో ఏర్పాటు చేసిన విందు సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో తనకు సత్సంబంధాలు ఉండటం వల్ల ఈ యుద్ధాన్ని చాలా సులభంగా ఆపగలనని మొదట భావించానని, కానీ అది జరగలేదని అన్నారు. నేను ఎన్నో యుద్ధాలను ఆపాను. కానీ అన్నింటికంటే సులభం అనుకున్న రష్యాఉక్రెయిన్ యుద్ధమే అత్యంత కఠినమైనదిగా మిగిలిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చాక ఏడు సుదీర్ఘ యుద్ధాలను ఆపానని తెలిపారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న కొన్ని అంతర్జాతీయ వివాదాలను కేవలం గంటల వ్యవధిలోనే పరిష్కరించగలిగానని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. కానీ ఉక్రెయిన్ విషయంలో మాత్రం ఆశించిన ఫలితం రాలేదని వివరించారు. గత ఏడు నెలల కాలంలో తాను చేసినంతగా ఎవరూ చేయలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఒక ఘర్షణ ముగియడం అసాధ్యమని అందరూ భావించారని, కానీ తాను రెండు గంటల్లో ముగించానని అన్నారు. కాగా, తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే కేవలం 24 గంటల్లోనే రష్యాఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని ట్రంప్ తన ప్రచారంలో పదేపదే హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, అధికారం చేపట్టిన తర్వాత ఈ విషయంలో చెప్పుకోదగ్గ పురోగతి కనిపించలేదు. ఇటీవలే ఆగస్టులో చరిత్రాత్మక అలస్కా సదస్సులో ఇరు పక్షాలతో చర్చలు జరిపినా, ఎలాంటి అధికారిక ఒప్పందం కుదరకపోవడం గమనార్హం.

# తురకపాలెంలో ప్రతిఒక్కరి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం కావాలి
## రేపటికల్లా రెడీ చేయండి: అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ సెప్టెంబర్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** అంతుచిక్కని ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు లోతైన అధ్యయనం చేయడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాల్సి బాధ్యతను హెల్త్ విభాగంలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత వైద్యాధికారుల వరకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీ చంద్రబాబు నాయుడు అన్నారు. కొన్ని రోగ లక్షణాలు అంతు చిక్కవు వాటిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలన్నారు.ఏ రోగం వల్ల ప్రాణ నష్టం ఉండకూదన్నారు.చికిత్స అందిస్తునే రోగుల దగ్గర నుంచి నమునాలను సేకరించి, నూతన తరుణోపాయాలను అందుబాటులోకి తేవాలన్నారు.గత రెండు నెలలుగా గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో సంభవిస్తున్న వరుస మరణాలపైనా, ఆ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యారోగ్య శాఖాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో దీనిపై చర్చించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జూలై, ఆగస్ట్ నెలల్లో ఈ గ్రామం నుంచి 20 మంది చనిపోవడానికి గల కారణాలపై మొదట దృష్టి పెట్టాలన్నారు.ఇది సామాన్య విషయం కాదన్నారు.అందుకే ముందుగా అనుమానిత లక్షణాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అన్నికోణాల్లోనూ పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం శని, ఆది వారాలు ప్రత్యేక వైద్య బృందాలు తురకపాలెం పంపించాలని... గ్రామంలోని అందరికీ నిర్దేశిత 42 వైద్య పరీక్షలు నిర్వహించి సోమవారం కల్లా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలన్నారు. అక్కడ ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి... దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలన్నారు. అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు.

**కేంద్ర వైద్య బృందాల సాయం తీసుకోండి**

సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ˇఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించండి...అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోండి... పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి, భూమి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించే అవకాశం ఉంది. అప్రమత్తంగా వ్యవహరించండి. తురకపాలెంలో అందరికీ సురక్షిత తాగునీరు అందించండి. పరిశుభ్రమైన వాతావరణం, ఆహారంపై అవగాహన కల్పించండి. ప్రతీ రోగిని వైద్య పర్యవేక్షణలో ఉంచాలి. హెల్త్ ప్రొఫైల్ నిరంతరం పర్యవేక్షించాలి. కొత్త కేసులు ఏమాత్రం నమోదుకాకూడదు. పరిస్థితులు నియంత్రణలోకి రావాలి... స్థానికుల్లో నమ్మకాన్ని పెంచాలి. జ్వరంతో బాధపడుతున్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండండి˚ అని సీఎం సూచించారు.మరోవైపు తురకపాలెంలో ప్రస్తుతం ఉన్న కేసులను పరిశీలిస్తే ˇమెలియోయిడోసిస్ లక్షణాలు ఉన్నట్టు వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని... 72 గంటల్లో రిపోర్టులు వస్తాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. పశుపోషణ పైనా ఎక్కువ మంది ఆధారపడటంతో పశువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో డయాబెటిస్, హైపర్ టెన్షన్, కార్డియాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని... అలాగే అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని, స్టోన్ క్రషర్లు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో వాతావరణ నాణ్యతను కూడా చెక్ చేస్తున్నామని వివరించారు. మొదట జ్వరం, దగ్గు, తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎక్కువ మందిలో సాధారణంగా కనిపిస్తున్నాయని అధికారులు చెప్పారు. యాంటిబయాటిక్స్ ఆరు వారాలు నిరంతరాయంగా వాడటం వల్ల వ్యాధి నియంత్రణలోకి వస్తోందని చెప్పారు. దీనిపైన మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామన్నారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ కూడా పరిశోధన చేస్తోందని తెలిపారు.

మెలియోయిడోసిస్ ప్రధానంగా భూమిలోనూ, నిల్వ నీరులో, తడి నేలలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో, వరదల సమయంలో వ్యాప్తి చెందుతుంది. డయాబెటిస్, కిడ్నీ, లివర్ సమస్యలు ఉన్నవారు... వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు... రైతులు, నీటిలో ఎక్కువగా పనిచేసేవారు ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెప్పారు. మట్టిలో, నీటిలో ఉన్న బ్యాక్టీరియా గాయాలు లేదా చర్మ పగుళ్ల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. కాలుష్యమైన నీరు తాగినా, ఒక్కోసారి శ్వాస ద్వారా కూడా సంక్రమించవచ్చని చెప్పారు.

07-09Pg3 GNT 3_07-09Pg3 GNT.qxd 9/6/2025 11:46 PM Page 1



## ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

### విచారణకు ఆదేశించిన కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన బొగ్గవరపు నరసింహ కుమార్ మరో అయిదుగురు వ్యక్తులు కలసి విజేత ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసారు.ఎన్.టి.ఆర్ జిల్లా, వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలో భూమి రిజిస్ట్రేషన్ లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సంస్థ మేనేజింగ్ పార్టనర్ గా వ్యవహరిస్తున్న గోనుగుంట్ల లక్ష్మణకుమార్ మరణించారు. ఆయన ఆస్తులను ఆయన వారస్తులను విస్మరించి. అతని సోదరి పులిపాటి లక్ష్మీ సుకన్య పేరుతో ఆన్ రిజిస్టర్ వీలునామా బంధువుల సృష్టించారు.దాంతో మృతుని వారసులు,సహా కంపెనీ ప్రతినిధులు విజయవాడ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు.దాంతో వాస్తవాస్తవాలు విచారించిన కలెక్టర్ మార్గదర్శనంలో సబ్‌కలెక్టర్ లక్ష్మీ సుకన్య పేరిట జారీచేసిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసారు.సబ్ కలెక్టర్ ఆదేశాలను అమలు చేయకుండా... ఆస్తిని రిజిస్టర్ చేసిన సబ్ రిజిస్ట్రార్, పి.ఆర్.జి.యస్ లో వచ్చిన ఫిర్యాదుతో విచారణ చేయించిన కలెక్టర్ లక్ష్మీశ వాస్తవమని తేలడంతో రిజిస్టర్ చేసిన అప్పటి జగ్గయ్యపేట ఇన్ ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్, . ఇప్పటి సీనియర్ అసిస్టెంట్ వి.రామకృష్ణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.



## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఏడుకొండలు!

**16న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం**

**23న అంకురార్పణ**

**24న ధ్వజారోహణం**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వేడుకగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇప్పటికే ఏడుకొండలు, ఆలయం పరిసరాలు పూర్తిగా గ్యాలరీలు, ఇనుపకంచెల ఏర్పాటు పనులు మొదలయ్యాయి. సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వతేదీ వరకు జరిగే తిరుమలేశుని తొమ్మిదిరోజుల ఉత్సవాలకు తొలిఘట్టంగా 16వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 23వతేదీ అంకురార్పణ చేపడతారు. తిరుమలకొండపై ప్రతిరోజూ ఉత్సవాలు, సేవలే. ఏడాదికోసారి తొమ్మిదిరోజులు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. బ్రహ్మోత్సవాలకు కొండ సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. ఇలవైకుంఠం నుంచి కలియుగవైకుంఠానికి సాక్షాత్తు శ్రీమహావిష్ణువు శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించడం, ఆనాటి నుంచి నేటికీ అంగరంగవైభవంగా దేవుని బ్రహ్మోత్సవాలను అకుంఠిత దీక్షతో, భక్తిశ్రద్ధలతో టిటిడి యంత్రాంగం జరిపిస్తుండటం పరిపాటిగా మారింది. 24వతేదీ బుధవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామికి మంగళవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత,గరుడ,చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరాలను తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల్లో ప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడుకొండలవాని వాహనసేవలు ఆరంభమవుతాయి. తొలివాహనంగా బుధవారం రాత్రి 9గంటలకు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు.

అక్టోబర్ 1వతేదీ రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా ఊరేగిస్తారు. 24వతేదీ రాష్ట్రప్రభుత్వం తరపున వేంకటేశ్వరస్వామికి సిఎం చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

అనంతరం రంగనాయకుల మండపంలో 2026కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. ఉత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల,అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

## తిరుమల సమాచారం

### ఆగమోక్తంగా పుష్కరిణిలో చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** భాద్రపదమాసం శుక్లచతుదర్ధశిన అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శనివారం ఎంతో పవిత్రమైన రోజు స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానమహోత్సవం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఉదయం ఆలయంలో పూజలు చేసిన తరువాత సుదర్శన చక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా మాఢవీధుల్లో తీసుకెళ్ళి వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామిపుష్కరిణిలో పాలు,పెరుగు,తేనె,చందనం, కొబ్బరినీళ్ళు, పసుపుతో అభిషేకం చేశారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు. శ్రీమహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి ఉన్న ప్రాశస్త్యం అనంతపద్మనాభస్వామికి ఉంది. ఈ నేపధ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలో ప్రధానమైన అనంతపద్మనాభవ్రతాన్ని తిరుమలలో ఆఅర్చకులు అగమోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు .అదే సమయంలో భక్తులు కూడా పవిత్రస్నానాలాచరించారు. ప్రతినెలా పౌర్ణమి ఘడియల్లో తిరుమలలో జరిగే గరుడసేవ ఆదివారం రద్దయ్యింది. చంద్రగ్రహణం కారణంగా గరుడసేవ రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది.

### శ్రీవారిసేవలో తెలంగాణ హైకోర్టు సిజె జస్టిస్ ఎకె సింగ్



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్ శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా ఆలయంవద్దకు విచ్చేసిన జస్టిస్ ఎకె సింగ్ దంపతులకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కుకున్న ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రం, చిత్రపటం బహుకరించారు. స్వామివారి దర్శనంతో ఆనందంగా వుందని తెలిపారు.

### స్వామివారి దర్శనంతో సకల శుభాలు

**- తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి : దాసరి అరుణ్‌కుమార్**



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని దాసరి అరుణ్‌కుమార్ తెలిపారు. తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. దాసరి అరుణ్ కుమార్ దంపతులు శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పోలీసు రక్షణతో ఫలించిన పెద్దారెడ్డి నిరీక్షణ

### భారీ బందోబస్తు మధ్య తాడిపత్రికి చేరిన పెద్దారెడ్డి

### 15 నెలల తర్వాత స్వేచ్ఛగా సొంతింటికి చేరుకున్న కేతిరెడ్డి



తన స్వగృహంలోకి ప్రవేశిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**తాడిపత్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఘర్షణలు చోటు చేసుకున్నప్పటి నుంచి తాడిపత్రిలోని తన సొంతింటికి దూరంగా ఉంటున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 15 నెలల తర్వాత ఎట్టకేలకు శనివారం భగత్‌సింగ్ నగర్‌లోని సొంతింటికి చేరుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాడిపత్రికి రావడానికి పెద్దారెడ్డి చేయని ప్రయత్నం లేదు. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో భారీ బందోబస్తు మధ్య పోలీసు రక్షణ కల్పించడంతో పెద్దారెడ్డి నిరీక్షణ ఫలించింది. మొదట తన స్వగ్రామం తిమ్మంపల్లిలో ఆయన నిర్మించిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భార్య రమాదేవితో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 8.30 గంటలకు తాడిపత్రికి బయలు దేరారు. ఎస్పీ జగదీష్, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిల ప్రత్యేక పర్యవేక్షణలో ప్రధాన కూడళ్లతో పాటు ప్రత్యర్థులిద్దరి ఇళ్ల వద్ద ప్రత్యేక పోలీసు బలగాలతో గస్తీ ఏర్పాటు చేశారు. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల అమలు తమ మెడకు చుట్టుకోకూడదనే పోలీసులు తగిన భద్రతతో పెద్దారెడ్డిని తాడిపత్రికి అనుమతించారు. అందుకు తగ్గట్లు ఇలియాజ్ బాషా అనే ఏఆర్ ఏఎస్పీ, నీలకంఠేశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి అనే ఇద్దరు డీఎస్పీలతో పాటు 15 మంది సీఐలను, 19 మంది ఎస్సైలను, 16 మంది పీఎస్సైలను, 65 మంది ఏఎస్సై,హెడ్ కానిస్టేబుళ్లను, 175 మంది కానిస్టేబుళ్లను పోలీసు బందోబస్తుకు కేటాయించారు. వీరుగాక తాడిపత్రి సబ్‌డివిజన్‌లోని పోలీసులందరూ బందోబస్తు విధులకు హాజరయ్యారు. ప్రధాన రహదారి నుంచి పెద్దారెడ్డి ఇంటి వరకు పోలీసులతో మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. పెద్దారెడ్డి ఇంటికి చేరుకోగానే అనుచరులు గుమ్మడికాయ కొట్టి ఆయనకు స్వాగతం పలికారు. మేడ మీద నుంచి ఇంటి పరిసరాలను పరిశీలించి ఏడాదిన్నర కిందటి పరిస్థితిని గుర్తుచేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు పూర్తిగా సహరిస్తామని, తమ పార్టీ కార్యకర్తలు, ప్రజాసమస్యలపై మాత్రం శాంతియుతంగా గళమెత్తుతామని తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలు నిదర్శనం : వై.ఎస్ షర్మిల



**విజయవాడ, సెప్టెంబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల తెలిపారు. గత 5 నెలలుగా మరణాలు సంభవిస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటి వరకూ 35 మంది మరణిస్తే కారణాలు అన్వేషించి అరికట్టకపోవడం సిగ్గు చేటని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతుచిక్కని వ్యాధికి ఇంకా ఎంత మంది బలి కావాలని గ్రామస్తులు భయాందోళనలకు గురువుతున్నారని చెప్పారు. ప్రజలు ప్రాణ భయంతో విలవిల్లాడుతుంటే మహమ్మరిని అదుపు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని వేయాలని, గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించని కారణంగా ఇప్పటి వరకూ జరిగిన మరణాలకు బాధ్యత వహించి బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం అందించాలని కోరారు.

## శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**- స్త్రీ, శిశు సంక్షేమ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం**

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్ (విజయవాడ)లో అడ్మినిస్ట్రేటర్ ఒక పోస్ట్, సైకో సోషల్ కౌన్సెలర్ ఒక పోస్టు భర్తీచేసేందుకు గతేడాది అక్టోబర్ 16న నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వ హించడం జరిగిందని.. అయితే ఇంటర్వ్యూలో ఎవరూ అర్హత సాధించనందున తిరిగి నోటిఫికేషన్ జారిచేసినట్లుశనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టు లేదా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేసేందుకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయసు కలిగిన మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు గరిష్ట వయసులో సడలింపు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 9 వరకు ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు డౌన్లోడు చేసుకొని.. పూర్తిచేసి, ధ్రువీకరణ పత్రాల నకళ్లను గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి.. ఆ దరఖాస్తులను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వారి కార్యాలయం, డోర్ నెంబర్ 31 429/తి, గద్దె పూర్ణచంద్రరావు విధి, మారుతీ నగర్ సెకండ్ లేన్, విజయవాడ కార్యాలయంలో అభ్యర్థులు స్వయంగా సమర్పించాలని తెలిపారు.

## గ్లోబల్ మార్కెట్‌లో స్వయం సహాయక మహిళల ఉత్పత్తులు : కలెక్టర్ లక్ష్మీశ

**- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలోకి తీసుకొచ్చేందుకు ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను ఆధునిక సాంకేతికతతో గ్లోబల్ మార్కెట్లో అమ్మకాలు నిర్వహించుకొని.. ఆర్థిక ప్రగతి సాధించేందుకు అడుగులు ముందుకు వేయాలని జిల్లా కలెక్టర్‌పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని రైతు శిక్షణ కేంద్రంలో డీఆర్‌డీఏ, మెప్మా, యూసీడీ సంయుక్త ఆధ్వర్యంలో ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, ఇప్పటికే ఓ మంచి ఆలోచనను వ్యాపారంగా ఎలా మలచుకోవాలి, అవసరమైన ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకోవాలి? తదితర అంశాలపై మహిళా పారిశ్రామికవేత్తలతో బ్రాండింగ్, మార్కెటింగ్‌పై శిక్షణ ఇచ్చామని.. ఫలితంగా దాదాపు 700 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు కొత్త వ్యాపారాలు ప్రారంభించి, లఖ్‌పతి దీదీలుగా ముందడుగు వేయడం జరుగుతోందన్నారు. ఇప్పుడు స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌కు చేరువ చేసుకునేందుకు ఆధునిక సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఏఐ నిపుణులతో 160 మంది స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. చాట్‌జీపీటీ వంటి వాటి సహాయంతో బ్రోచర్లు, ఫ్లయర్లు, బ్యానర్లు వంటి వాటిని తయారు చేసుకోవడం, రీల్స్, షార్ట్స్‌ను రూపొందించి వాటిని వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా తదితర సోషల్ మీడియా ...శాలపై శిక్షణ డిజిటల్ మార్కెటింగ్, ఈ కామర్స్ అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. పేపరుతో రూపొందించిన పర్యావరణహిత అందమైన బొమ్మలు, అలంకరణ ఉత్పత్తులు, వస్తువులు, హెర్బల్ ఉత్పత్తులు, మిల్లెట్స్ తాటిబెల్లంతో తయారుచేసిన ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు, స్పోర్ట్స్ వేర్, సంప్రదాయ, ఫ్యాషన్ వస్త్రాల డిజైన్లు, లెదర్ వస్తువులు వంటివి మన మహిళా శక్తి సృజనాత్మకతకు ప్రతిరూపాలన్నారు.



[illegible] మార్కెటింగ్ చేయవచ్చునని విషయాలు వివరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

## రాష్ట్రంలో ఆస్తుల్ని పప్పుబెల్లాల్లా అమ్ముతున్నారు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** సంపద సృష్టిస్తానని ఎన్నికల ముందు కల్లబల్లి కబుర్లు చెప్పి అధికారంలో రాగానే ఆస్తులన్నీ పప్పుబెల్లాల్లా అమ్ముతున్నారని మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో చేసిన పోస్టులో ప్రజల కోసం కాకుండా దోపిడీ కోసం నిర్ణయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. 1923 నుండి 2019 వరకూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల సంఖ్య 12 అని, వైసిపి అధికారంలోకి వచ్చాక 17 కళాశాలలను మొదలుపెడితే ఐదు పూర్తయి క్లాసులు కూడా ప్రారంభం అయ్యాయని వివరించారు. ఆ పనిచేయకుండా కాలేజీలు వచ్చిన తర్వాత భూములు రేట్లు పెరగడంతో వాటిని కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో 2360 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే వైసిపి హయాంలో వాటిని 4910 సీట్లకు పెంచే పనిచేశామని పేర్కొన్నారు. ప్రతి జిల్లాల్లో వైద్య ఆరోగ్య రంగంలో ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ రంగం కూడా ఉండాలని, అప్పుడే నాణ్యమైన వైద్యం అందుతుందని తెలిపారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద

REDEMPTION NOTICE

టు:

1. శ్రీ చందోలు వెంకట మణి కృష్ణ, తండ్రి: వెంకట రామ నరసింహారావు, డి.నెం.3-7-23/101, పాతూరు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. (ఋణగ్రహీత)
2) శ్రీమతి చందోలు లీలామాధవి, భర్త: వెంకట మణికృష్ణ, డి.నెం.3-7-23/101. పాతూరు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 (సహ-ఋణగ్రహీత)

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీ చందోలు వెంకట మణి కృష్ణ, తండ్రి: వెంకట రామ నరసింహారావు, డి.నెం.3-7-23/101, పాతూరు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 48,01,780.60/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఏడు వందల ఎనభై రూపాయల అరవై పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద తేది 27.11.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 03.02.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును తేది. 07.02.2025 న ఆంధ్రప్రభ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.02.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 52,78,033.65/- (అక్షరాల యాభై రెండు లక్షల డెబ్బై ఎనిమిది వేల ముప్పై మూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా, నరసరావుపేట యస్ఆర్‌ఓ, నరసరావుపేట, ఇస్సాపాలెం గ్రామపంచాయతీ, సరస్వతీ శిశు మందిర్ దగ్గర, డి.నెం.1-2-51 సమీపంలో, డి.నెం.112 నందు 120.72 చ॥గ॥ల స్థలము మరియు అందులో నిర్మించిన రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ చందోలు వెంకట మణికృష్ణ, తండ్రి: వెంకట రామ నరసింహారావు మరియు శ్రీమతి చందోలు లీలామాధవి, భర్త: వెంకట మణికృష్ణ.

తేది: 02.09.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ పాడకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**విజయవాడ, సెప్టెంబర్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జీవశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ సుధాకర్ పొడ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది, రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం (కేటగిరీ–॥) ఆయనకు దక్కింది, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా డాక్టర్ పోడ స్వీకరించారు. ఈ సందర్భంగా నేతలు డా. పోడ ఉన్నత విద్యా రంగానికి, జీవశాస్త్ర పరిశోధనలకు చేసిన విశేష సేవలను కొనియాడారు. బోధన, మార్గదర్శకత్వం, ఆధునిక పరిశోధన రంగాల్లో డా. పోడ నిరంతర కృషి చూపుతూ గుర్తింపు తెచ్చుకు న్నారు. ఆహార భ్రష్టత, మైకోటాక్సిన్లు, యాంటీ బయాటిక్ అవశేషాలను గుర్తించడానికి బయో సెన్సర్లు, లేటరల్ ఫ్లో అస్సేలు, ఈలిసా ప్లాట్ ఫార్మ్‌లు రూపకల్పనలో పరిశోధనలు చేశారు.

## రూ.791 కోట్లతో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు

### అమరావతిలో 12 జోన్లలో టెండర్లు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగర నిర్మాణంలో కీలకమైన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించారు. మొత్తం 12 జోన్లలో సుమారు రూ.791 కోట్లతో నిర్మించబోయే ప్లాంట్లకు సంబంధించి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎడిసిఎల్) టెండర్లను ఆహ్వానించింది. 2019లో దీనికి సంబంధించిన పనులు నిలిచిపోయాయి. 2024లో టిడిపి ప్రభుత్వం రావడంతో మరలా ఇప్పుడు పనులు వేగవంతం చేశారు. మరోవైపు ట్రంక్ ఇన్‌ఫ్రా పనులు చేయాల్సి ఉండటంతో ముందుగానే ఎస్‌టిపిలు నిర్మించాలన్నారు.

## భాషకు కొత్త సొగసులు గ్రామీణ మాండలికాలు

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



తూమాటి సంజీవరావు విశిష్ట తెలుగు దిగ్దర్శనం, డా.మారం శ్రీనివాసులు రచించిన బిరుదోపనిషత్తు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ మాండలికాలు భాషకు కొత్త సొగసులు అద్దుతాయని, గ్రామీణులు మాట్లాడే భాషను వెలుగులోకి తేవాల్సిన అవసరం వుందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఆచార్య తూమాటి దోణప్ప శతజయంతి సంవత్సరం, 30వ వర్ధంతి సందర్భంగా సిద్ధార్థ కళాపీఠం- చెన్నపురి తెలుగు అకాడమీ సంయుక్త నిర్వహణలో సిద్ధార్థ కళాపీఠం ఆడిటోరియంలో శనివారం ఉదయం తూమాటి సంజీవరావు రచించిన విశిష్ట తెలుగు దిగ్దర్శనం పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు తూమాటి సంజీవరావు విశిష్ట తెలుగు దిగ్దర్శనం, డా.మారం శ్రీనివాసులు రచించిన బిరు దోప నిషత్తు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆచార్య దోణప్ప గారు ఓ నిబద్ధత గల గురువు. గతాన్ని తెలియజేసి, వర్తమానాన్ని ఆవిష్కరించి, యువత భవిష్యత్తును నిర్మించడంలో కీలకపాత్ర పోషించే గురువులు దేశ భవిష్యత్తును కూడా నిర్మిస్తారన్నారు. గురువులు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తే భవిష్యత్తు సమాజం కూడా అంత ఉన్నతంగా ఆలోచిస్తుందన్నారు. గురువులతో పాటు విద్యార్థులు, యువత కూడా మాతృమూర్తి పట్ల, మాతృదేశం పట్ల, మాతృభాష పట్ల విశ్వాసం. నమ్మకం ప్రేమ కలిగి వుండాలన్నారు. నా విశ్రాంత జీవితమంతా భాష కోసమే గడుపుతున్నానన్నారు. దేశమంతా తిరిగి యువ తను కలిసి మంచిని బోధించాలని నిర్ణయిం చుకున్నానన్నారు.

తెలుగు కోసం పనిచేసిన తెలుగుజాతి యుగపురుషుడు ఎన్టీఆర్, ఆచార్య తూమాటి దొణప్పలాంటి మహనీయుల్ని ఈతరం గుర్తుంచుకోవాలన్నారు.

## కాణిపాకం ఆలయంలో ఘనంగా ఆచార్య ఉత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఆచార్య ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గత నెల 27 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం జరిగిన ధ్వజావరోహణంతో ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కంకణదారుడైన ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ధర్మేశ్వర్ గురుకుల్‌లు కంకణ విసర్జన చేసిన అనంతరం వారికి ఆలయంలో ఆచార్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

వ్యవసాయ శాస్త్రజ్ఞులు నానో యూరియాను తయారుచేశారు. సాధారణ యూరియా కంటే ద్రవరూపంలో ఉన్న యూరియా ధరలో సుమారు రూ.70 వరకు తక్కువ ఉంటోంది. పైగా ఈ నానోబాటిల్ చిన్నసైజులో ఉండంతో రవాణా ఖర్చులు కూడా 75 శాతం తగ్గుతున్నాయి. ముఖ్యంగా నానో యూరియాను రైతులు నమ్మడం లేదు. దీనికి తోడు ఈ నానో యూరియాలో నత్రజని శాతం తక్కువగాఉండటంతో ఆశించిన మేరకు ఇవి పనిచేయడం లేదని తెలుస్తోంది. ఈ విషయాన్ని కొందరు వ్యవసాయ శాఖఅధికారులు కూడా అంగీకరిస్తున్నారు. నానో యూరియా కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సమర్థవంతంగా పనిచేస్తుందని చెబుతున్నారు. దీనితో ఇదిఇంకా పరిశోధనల దశలోనే ఉండటంతోరైతులువీటి కొనుగోలుకు ఆసక్తి చూపించడంలేదు. సాధారణ యూరియాను వేయడంఅలవాటు పడిన వారు ద్రవరూపంలో ఉన్న యూరియాను ఉపయోగించడానికి సిద్ధంగా లేరు. వ్యవసాయ నిపుణులు చెబుతున్న ప్రకారం ద్రవ యూరియాను ఉపయోగించడం వల్ల నేరుగా వరి వేరుకు బలం చేకూరుతుందని స్పష్టం చేస్తున్నారు. సాధారణ యూరియాను వెదజల్లుతూ వెళ్లడంవల్ల సుమారు 40శాతం వృధా అవుతుందని, ఈ నష్టాన్ని నానో యూరియా ద్వారా భర్తీచేయవచ్చని చెబుతున్నారు. సాంప్రదాయంగా వస్తున్న యూరియాను వేయడానికే రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ఇకనైనా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తే ముందునుంచే కేంద్రంనుంచి యూరియాను సాధించే అవకాశం కలుగుతుంది. ప్రస్తుతం సుమారు మూడు లక్షల టన్నుల యూరియా కొరతఉన్నదృష్ట్యా కేంద్రం నుంచి సాధించ డానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలి. అదే సమయంలో రైతులకు వాస్తవ పరిస్థితులు వివరించి త్వరలోనే ఆశించినమేరకు యూరియాను అందిస్తామన్న భరోసా ఇచ్చివారిలో ఆందోళనను నివారించడానికి వ్యవసాయశాఖ ద్వారా రైతులను చైతన్యపరచాల్సిన అవసరం ఉంది.

# యూరియా రాజకీయాలతో అన్నదాత సతమతం

**మురళీధర్ శ్రీవాస్తవ**

అన్నదాతలకు యూరియా రాజకీయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆరుగాలం కష్టించి పంటను ఉత్పత్తి చేస్తే సరైన గిట్టుబాటు లేకుండా నష్టాలు చవిచూస్తున్న రైతులకు ప్రస్తుతం పంట ప్రారంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ముఖ్యంగా యూరియా విషయంలో రాజకీయాలు కీలక పాత్రను పోషించడంతో పరిస్థితిని మరింత సంక్షోభంలోకి నెట్టినట్లు అయ్యింది. అధికారపార్టీ చెబుతున్న దానికి, ప్రతిపక్షాలు చేస్తున్న ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉండటంతో ఈసీజన్‌లో తమకు యూరియా పూర్తిస్థాయిలో అందుతుందా లేదా తెలియని అయోమయ పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి యూరియా కష్టాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో యూరియా కొరత వేధిస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణలో రైతులు యూరియా దొరక్క ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రంనుంచి కావలిసిన మేరకు యూరియా రాకపోవడం, ముందుగా రాష్ట్రప్రభుత్వం తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోకపోవడం యూరియా కష్టాలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. దీనికితోడు సాగు విస్తీర్ణం పెరగడం, గతంతో పోలిస్తే ప్రస్తుతం యూరియా వినియోగాన్ని రైతులు పెంచుకోవడం మరిన్ని చిక్కులను తెచ్చిపెట్టింది. సాధారణంగా కొరత ఉంది అనగానే అవసరం లేకపోయినా కొనుగోలు చేయడం మానవనైజం. ప్రస్తుతం ఇది కూడా యూరియాకు మరింత కొరత సృష్టించడానికి కారణంగా నిలుస్తోంది. మరో మూడు నెలలవరకు క్రమపద్ధతిలో యూరియాను వినియోగించుకోవడాన్ని పక్కనపెట్టి మొత్తం యూరియాను కొనుగోలు చేయాలని రైతులు తాపత్రాయ పడటం యూరియా సంక్షోభాన్ని సృష్టిస్తోంది. సాధారణంగా వరికి మూడు నుంచి నాలుగు దఫాలుగా యూరియాను రైతులు ఉపయోగిస్తారు. వరి సాగు విషయంలో కలుపు తీసే సమయంలోను, తరువాత పక్షం రోజులకు, మళ్లీ నెలరోజులకు, 50 రోజులకు ఒకసారి యూరియాను వినియోగించడం అన్నది తెలంగాణలో సాంప్రదాయంగా వస్తోంది. మెజారిటీ రైతులు వీటిని అనుసరిస్తున్నారు. అయితే కొందరు రెండు విడతలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. వీరి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. వరి నాట్లు జరిగినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఎకరాకు సుమారు వంద కిలోల యూరియాను ఉపయోగిస్తారు. మధ్యలో పొటాష్, ఫాస్పేట్ వంటి ఎరువులను కూడా వేస్తున్నారు. దీనితో యూరియా వినియోగం గణనీయంగా పెరుగుతూ వస్తోంది. ఇక తెలంగాణకు ఏమేరకు యూరియా అవసరం అన్న విషయం పరిశీలిస్తే వ్యవసాయ శాఖ అధికారులు




పేర్కొంటున్న లెక్కల ప్రకారం సుమారు 62 లక్షల ఎకరాల్లో వరి పంటను వేశారు. ఈ మేరకు ఈసారి సీజన్‌లో సుమారు 9.5లక్షల టన్నుల యూరియా అవసరం అవుతుందని అధికారిక సమాచారం. ప్రతి సీజన్‌కు ముందుగానే వ్యవసాయ ప్రణాళికను రూపకల్పన చేసి ఆమేరకు ఎరువులు నిల్వఉంచుకోవల్సిన బాధ్యత ఆయా రాష్ట్రాలు చేపట్టాలి. ఎరువులపరంగా ఏ రాష్ట్రానికి ఎంత కావాలనే విషయంపై ఆయా రాష్ట్రాల నుంచి ఇండెంట్ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి పంపుతుంది. దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి, ఎరువులను ఆయా రాష్ట్రాలకు సరఫరా చేస్తుంది. రాష్ట్రానికి వచ్చిన తర్వాత జిల్లాల అవసరాలను బట్టి పంపిణీ చేసే బాధ్యత వ్యవసాయ శాఖపై ఉంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళికను సిద్ధం చేయడం లేదు. దీనివల్ల కూడా కష్టాలు మొదలు అయ్యాయి. ప్రస్తుతం సాగు అవుతున్న వరి పంటకు పూర్తి స్థాయిలో అన్నదాతలకు యూరియాను అందించాలంటే సుమారు 9.5లక్షల టన్నుల యూరియా అవసరం అవుతుంది. గత సీజన్‌లో అంటే యాసంగిలో గత సంవత్సరం అక్టోబర్ నుంచి ఈ మార్చి నెలవరకు వచ్చిన యూరియాలో సుమారు రెండు లక్షల టన్నుల యూరియా మిగిలి ఉంది. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు కేంద్రం 5లక్షల టన్నుల యూరియాను పంపించింది. దీనితో బఫర్ స్టాక్‌తో ప్రస్తుతం వచ్చిన యూరియాను కలుపుకుంటే సుమారు 7 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ఇంకా సుమారు 2.75 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉంది. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల అధికారికంగా ప్రకటించారు. వాస్తవానికి ఈ స్టాక్‌ను జిల్లాల వారిగా అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేస్తే చాలా వరకు కొరత లేకుండా నివారించవచ్చు. అయితే ప్రభుత్వంపై పట్టున్న రాజకీయ ప్రతినిధులు తమ ప్రాంతాలకు అవసరానికి మించి నిల్వలను తరలించుకున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కేవలం వ్యవసాయానికి ఉపయోగించాల్సిన యూరియాను ఇతర అవసరాలకు తరలిస్తున్నారు. ఈ విషయంలో కొందరు మంత్రులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. మొత్తం మీద యూరియా పంపిణీ సక్రమంగా జరగడం లేదన్న విషయం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. మరోపక్క తెలంగాణలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పనితీరు మరో సమస్యను తెచ్చిపెడుతోంది. ఈ సంవత్సరంలో సుమారు80 రోజులు ఫ్యాక్టరీ మూతపడింది. అమ్మోనియా లీకేజీ, సాంకేతిక కారణాలతో ఫ్యాక్టరీ సక్రమంగా నడవడం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో ఏటా సుమారు 12 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. అందులో నిబంధనల ప్రకారం 11శాతం ఉత్పత్తిని స్థానికంగా ఉపయోగించుకునే అవకాశం ఉంది. సరిగ్గా యూరియా అవసరం వచ్చే సమయంలో ఈ కార్మాగారం మొరాయించడంతో తెలంగాణలో అన్నదాతలకు వెన్నువిరిచినట్లు అయ్యింది. కారణాలు ఏమైనప్పటికీ సుమారు మూడు లక్షల టన్నుల యూరియా కొరత పట్టి పీడిస్తోంది. కేంద్రం అన్ని రాష్ట్రాలకు వారు పంపిన ఇండెంట్‌లను ఆధారం చేసుకుని ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్‌ను విడుదల చేస్తుంది. అయితే ప్రస్తుతం కొరత ఉందని ప్రచారం జరగడంతో ఒక్కసారిగా రైతులు యూరియా కొనుగోలు కోసం ఎగబడటంతో పరిస్థితి మరింతగా దిగజారింది. సరిగ్గా ఇదే సమయంలో రాజకీయ పార్టీలు యూరియా కొరతను ఉపయోగించుకోవడానికి వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. ప్రతిపక్షాలు కొరతను భూతద్దంలో చూపిస్తూ ఇక యూరియా రాదన్నవిధంగా ప్రచారం చేయడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. వాస్తవానికి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలో మాత్రమే ముందుగా యూరియా కొరత ఏర్పడింది. అయితే ప్రస్తుతం ఇది రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు పాకింది. ఎక్కడ చూసినా రైతులు యూరియా కోసం ఎగబడటం, ఉద్రిక్తతలు చోటు చేసుకోవడం వంటి ఘటనలు కొనసాగుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో యూరియా అంశం కూడా కీలకంగా మారింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏకంగా అసెంబ్లీ నుంచి పాదయాత్రగా బయలుదేరి అబిడ్స్‌లోని వ్యవసాయ శాఖ కమిషనరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. కేంద్రం తాము కోరిన మేరకు యూరియాను పంపించడం లేదని, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీలు కలిసి నాటకం ఆడుతున్నాయని, ఈ పరిస్థితికి కారణం ఈ రెండు పార్టీలేనని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ఆరోపిస్తున్నారు. యూరియా సరఫరా విషయంలో ముఖ్యమంత్రి కేంద్రంపైఎందుకు వత్తిడి తీసుకురావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే బిజెపీ వాదన అందుకు భిన్నంగాఉంది. గత సీజన్‌లో సుమారు రెండున్నర లక్షల టన్నుల యూరియా మిగిలి ఉందని, వాటిని ప్రస్తుతం లెక్కల్లో రాష్ట్ర ప్రభుత్వం చూపించకుండా కొరతను సృష్టిస్తోందని చెబుతున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యూరియా కొరత లేదని, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలతో చెలగాటమాడుతోందని అన్నారు. మొత్తం మీద యూరియా అంశాన్ని రాజకీయ పార్టీలు తమ అజెండాగా తీసుకోవడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ●

బీహార్

ఓటరు అధికార యాత్ర పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లోని పలు జిల్లాల్లో జరిపిన 'ప్రచారం'ఎన్నికలలో కాంగ్రెస్‌కు గాని, వారి కూటమికి గాని ఎంతవరకు ప్రయోజనం కలిగిస్తుంది? అనే ప్రశ్నకు భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఆగస్టు 17 నుంచి గత సోమవారం ( 1,సెప్టెంబరు) దాకా రెండువారాల పాటు రాష్ట్రంలోని 25 జిల్లాల్లో 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగిన యాత్రలో రాహుల్ యధాశక్తి పార్టీ పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నించినా, 'మహాఘట్ బంధన్' లోని మిగిలిన పార్టీలు అంతగా సహకరించలేదనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది. విపక్ష కూటమిలో లాలూ నాయకత్వంలోని ఆర్జేడీ ప్రధాన పక్షంగా ఉంది. గత ఎన్నికల్లో ఆ పార్టీకి లభించిన సీట్లు కూడా ఎక్కువే. మొత్తం కూటమికి 110 సీట్లు రాగా, దానిలో అధిక భాగం అంటే 75సీట్లు ఆర్జేడీకి లభించాయి. 19 సీట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో మాత్రమే ఉంది. వామపక్షాలు, ఇతరులకు కలిపి ఓ 20 సీట్ల దాకా ఉన్నాయి. సింహభాగం సీట్లు ఉన్న ఆర్జేడీలో లాలూ కుమారుడు, మాజీ డిప్యూటీ సిఎం అయిన తేజస్వి యాదవ్ ఈసారి సిఎం పదవి కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. యుపి తరహాలోనే గతంలో బీహార్‌లో కూడా ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ రాహుల్ యాత్రతో మళ్లీ అధికారంలోకి రావాలనుకొంటోంది. కానీ ఏ విధంగా చూసినా అది సాధ్యమయ్యేది కాదనే విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చే అవకాశమే ఉంటే అదితమకే దక్కాలనే వ్యూహంతో 'యాదవులు' కదులుతూండడంతో, రాహుల్ యాత్రల నుంచి అనుకూల ప్రభావం ఉంటే అది ఆర్జేడీకి ఉపయోగపడుతుంది కానీ కాంగ్రెస్‌కు పెద్దగా లబ్ధి చేకూరకపోవ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఐదేళ్లలో జరిగిన ఐదారు ఉపఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఎటువంటి అనుకూల ఫలితాలు సాధించలేకపోవడంతో ప్రస్తుత 'సీట్ల సర్దుబాటు' లో కూడా ఎదురుదెబ్బ తగిలే సూచనలే కనిపిస్తున్నాయి. ఒకవంక ఎన్నికలు సమీపిస్తున్నా సీట్లపై ఇంతవరకు ఒక స్పష్టత రాకపోవడంతో అదికూడా కాంగ్రెస్ ఫలితాలపై అనేక అనుమానాలను కలిగిస్తోంది. ఆర్జేడీ బలమైన పార్టీ అనే

# తప్పులో కాలు!

**ఎ.వి.వి ప్రసాద్**

ఉద్దేశంతో అధిక శాతం సీట్లు తమకే కావాలని లాలూ అనుకొంటున్నారు. ఓటరు అధికారయాత్రలో అప్పుడప్పుడు తేజస్వికూడా పాల్గొన్నాఆయన అంటీముట్టనట్లుగానే వ్యవహరించినట్లు సమాచారం. గతంలో భారత్ జోడోయాత్ర వల్ల కాంగ్రెస్‌కుగాని, కూటమికి గాని ఏమేరకు ప్రయోజనం లేకపోయింది. ఈ యాత్రలో కాంగ్రెస్ ప్రధానంగా చేసిన ఆరోపణ బిజెపి ఓట్లచౌర్యం గురించి.


రాహుల్ గాంధీ

అయితే అధికారంలో ఉన్నప్పుడు, అవకాశం ఉన్నప్పుడు ఏపార్టీ ఓట్ల చౌర్యం చేయలేదనే ప్రశ్నకూడా ఉత్పన్నమవుతోంది. గతంలో కాంగ్రెస్, ఆర్జేడీలే ఓట్ల చౌర్యానికి పాల్పడ్డా యని బిజెపి ఆరోపిస్తోంది. ఈమధ్యలో మరోవివాదం కూడా మొదలై విమర్శల కుంభవృష్టి కురిపిస్తోం ది. రాహుల్ యాత్ర ముగింపునకు వస్తున్న దశలో ప్రధాని మోడీ తల్లిపై కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు కొందరు తీవ్రమైన విమర్శలు చేయడం ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో చాలాగందరగోళం సృష్టిస్తోంది. విదేశ పర్యటనలో ఉన్న ప్రధాని రాగానే ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ 'అన్నెం పున్నెం ఎరుగని స్వర్గస్థురాలైన మా అమ్మను అంత మాటలంటారా? ఇది దేశంలోని మాతృ మూర్తులందరికి, మొత్తం మహిళా జాతికే తీరని అవమానం. కాంగ్రెస్, ఆర్జేడీలు మాతృశక్తినే అగౌరవించడం మహిళలకు చేసిన మహాద్రోహం' అని విమర్శించడం ఇప్పుడు ఎక్కువచర్చనీయాంశంగా మారుతోంది. ఓటరు అధికార యాత్రలో రాహుల్ బిజెపిపై చేసిన ఆరోపణలకంటె, తన మాతృ మూర్తిని కాంగ్రెస్, ఆర్జేడీలు అవమానించాయంటూ ప్రధాని మోడీ చేస్తున్న ప్రచారానికి ఎక్కువ స్పందన లభిస్తోంది. ఏదిఏమైనా, ఎన్ని విమర్శ లైనా చేయొచ్చు గానీ రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని, అతి నిరాడంబరమైన జీవితాన్ని చివరిదాకా గడిపిన, ప్రధాని తల్లిగా ఎలాంటి భేషజంలేని మాతృమూర్తిని అనవసరంగా విమర్శల బరిలోకి లాగడం కాంగ్రెస్ నేతలు చేసిన పెద్దతప్పు అని ఆర్జేడీనేతలు సైతం విమర్శించడం ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. ఆవిమర్శ తాము చేయలేదనీ, కాంగ్రెస్ నేతలే చేశారనీ ఆర్జేడీ అంటోంది. ప్రధాని వేదన ప్రకటన తర్వా త ఎన్డీయేపార్టీలు బీహార్‌లోకాంగ్రెస్, ఆర్జేడీలకు వ్యతిరేకంగా ఆందోళనలు ప్రారంభించాయి. దానితో ఓట్లచౌర్యం వివాదం కంటెప్రధాని తల్లిపై విమర్శల వివాదం ఎక్కువ 'ట్రెండింగ్' లోకి వచ్చింది. సోషల్ మీడియాలో దానికే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. దీనితో ఎన్నికలపై ప్రతి కూల ప్రభావం పడుతుందని ఆర్జేడీ భావిస్తోంది. విపక్ష కూటమికి సీట్లు తగ్గితే మళ్లీ బిజెపికే ఆధిక్యత లభిస్తుంది గనుక, అందుకు బాధ్యతకాంగ్రెస్ దే అవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనితో రాహుల్ కొత్త తలనొప్పి ఎదుర్కొనవలసి వస్తోంది. ఓటరు అధికార్‌యాత్ర ద్వారా ఏదోఅద్భుతం సృష్టించాలని అనుకొంటే, అది తమకే ఎదురు తిరుగుతోందని గమనించే సరికి కాంగ్రెస్ నేతలు అయోమయంలో పడుతున్నారు. విమర్శలు ఓట్ల చోరీపై మాత్రమే చేసి ఉంటే బాగుండేదనీ, అనవసరంగా లేనిపోని వివాదాల్లోకి జారిపోయామనీ కాంగ్రెస్ నేతలే చింతిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దొరికిన అవకాశాన్ని బాగా ఉప యోగించుకోగల బిజెపి ఇప్పుడు దానిపైనే కేంద్రీ కరిస్తూ ఎన్నికల ప్రచారంలో కూడా' మహిళలకు కాంగ్రెస్ చేసిన అవమానం' ప్రధానంగా తీసుకొంటున్నట్లు కనిపిస్తోంది. ఈ వివాదం వల్ల ఆర్జేడీ కంటె కాంగ్రెస్ కే ఎక్కువ నష్టం కలుగవచ్చు. దీనిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్‌కు ఆర్జేడీ తక్కువ సీట్లు కేటాయించవచ్చు. ఎలా చూసినా, రాహుల్ జరిపిన యాత్ర ప్రభావం అనుకూల ఫలితాలు తగినంతగా ఇవ్వకపోవచ్చనే అభిప్రాయాలే వినిపిస్తోంది. ఎన్నికలు ఏం చెప్తాయో చూడాలి. ●

థాయిలాండ్

ఆగ్నేయాసియాలోని చిన్న దేశంలో రాజకీయ సంక్షోభం తెరదించేందుకు అక్కడి రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి రావాల్సిన తప్పనిసరి పరిస్థితులు అలుముకున్నాయి. రెండేళ్లలోనే ముగ్గురు ప్రధానులు మారిన ఇండోచైనా ప్రాంతంలోని ఈ చిన్నదేశంలో రాజకీయ పరిణతికూడా ఎక్కువే. పొరుగుననే ఉన్న కంబోడియా అధ్యక్షుడు హన్ సేన్‌తో మాట్లాడిన ఫోన్ సంభాషణలు లీక్ అవడంతో సుదీర్ఘకాలం పాలించిన థక్సిన్ షినవత్ర వారసురాలు పేటోంగ్టార్న్ షినవత్ర పదవీచ్యుతి పొందారు. రాజ్యాంగ ధర్మాసనం ఆమెను పదవి నుంచి తొలగించడంతో థాయిపాలన మళ్లీసంక్షోభంలోకి చిక్కుకుంది. అప్పటినుంచి సార్వత్రిక ఎన్నికలు వాయిదా పడుతూనే వచ్చిన థాయిలాండ్‌లో కొత్తప్రధానిగా భూమ్‌జైథాయ్ పార్టీ నేత అయిన అనుతిన్ చార్న్ విరకుల్ అనూహ్యంగా ప్రధాని పదవికి ఎంపికయ్యారు. అనుతిన్ ఎన్నికకోసం నిర్వహించిన ఓటింగ్‌లోభూమ్ జైథాయ్ పార్టీనేతగా మొత్తం 492 మందిసభ్యుల్లో ఆయనకు 311 ఓట్లు లభించాయి. కేవలం 247 ఓట్లు మాత్రమే అవసరం అయినప్పటికీ మెజార్టీ మార్కును అధిగమించి మద్దతుపొందారు. అయితే ఆరునెలల్లోపు థాయ్ ఎన్నికలు నిర్వహిస్తానన్న హామీతోనే ఆయనకు పట్టం కట్టారు. థాయ్‌రాజు మహా వజిరాలాంగ్కోర్న్ నుంచి అధికారిక ఆమోదపత్రం లభించిన తర్వాత ఆయన మళ్లీ తన సొంత కేబినెట్ కూర్పుతో ప్రధాని పదవిని చేపట్టనున్నారు. గత ప్రధాని పేటోంగ్టార్న్‌షినవత్ర పొరుగుననే ఉన్న కంబోడియా సెనేట్ అధ్యక్షుడు హన్‌సేన్‌తో జరిపిన సంభాషణలో థాయి మిలిటరీ చీఫ్‌కువ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు దేశంలోని రాజకీయ పార్టీల్లో తీవ్ర నిరసనను తీసుకువచ్చాయి. సుమారు పదిరోజులపాటు దేశంలో నెలకొన్న రాజకీయ ఉద్యమాలు చివరకు రాజ్యాంగ ధర్మాసనం ఆమె ప్రధాని పదవికి అనర్హురాలని తేల్చి పదవినుంచి తొలగిస్తూ తీర్పు వెలువరించింది. ఈనేపథ్యంలో దేశంలో నెలకొన్న రాజ్యాంగ సంక్షోభం నివారించేందుకు థాయిలాండ్‌పార్టీలు నడుంబిగించాయి. వీటిలోప్రధాన పక్షంగా ఉన్న భూమ్‌జైథాయ్ పార్టీ ఈసారి ప్రధానిపదవిపై దృష్టిసారించింది. ఇందుకోసం ఇతర పార్టీల మద్దతును కూడగట్టిన

# ప్రధానికి 'సంకీర్ణ' సవాళ్లు!

**గన్ని మోహన్**

అనుతిన్ చివరకు తన లక్ష్యంసాధించుకో గలిగారు. అయితే మత్తు ఉత్పత్తుల సాగును చట్టబద్దం చేసేందుకు ఆయనచేపట్టిన కార్యాచరణ గతంలోమంచి ఫలితాలువచ్చినా ఇపుడు ప్రధాని పదవిని అధిరోహిస్తున్నందున ఎంతమేర విజయం సాధించగలరన్నది ప్రశ్నార్థకమే. థాయిలాండ్‌లో మారిజువానా విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. రాజకీయ సంక్షోభం కారణంగా


అనుతిన్‌చార్న్ విరకుల్

సైనికపాలనకు మారే ముప్పును ప్రస్తుత థాయ్ ప్రధాని సులువుగా అధిగమించారనే చెప్పాలి. బిలియనీర్ వ్యాపారి అయిన అనుతిన్ థాయ్ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించారు. మారిజువానాను చట్టబద్ధంచేయాలనే ఆయన పార్టీవైఖరి దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈవిధానం యువతతో పాటు వ్యవసాయ దారులనుంచి కూడా భారీ ఎత్తున మద్దతును తెచ్చిపెట్టింది. మరో వారం రోజుల్లో ప్రధాని పదవిని చేపట్టనున్న అనుతిన్ ఈవివాదాస్పద విధానం అమలులో ఎంతమేరకు సఫలీకృతులవుతారన్నది స్పష్టంగాచెప్పలేం. మత్తు పదార్థాల వాడకం, ఎగుమతులు థాయిలాండ్‌లో భారీ ఎత్తునే సాగుతుంటాయి. ఔషధాల్లో వినియోగించే ఉత్పత్తులను సాగుచేయడం ఇక్కడ పరిపాటి. అయితే చట్టబద్ధతలేని ఈ సాగుపై థాయ్‌ప్రధానిగా వచ్చిన అనుతిన్ చట్టబద్ధతను తీసుకురాగలరా అన్నది ఆయన స్పష్టత ఇవ్వాల్సి ఉంది. గతప్రధాని షినవత్ర ప్రభుత్వంలో కూడా పనిచేసారు. కానీ ఫోన్‌కాల్ లీక్ వ్యవహారంతో ఆయన తన మంత్రిపదవికి రాజీనామా చేసి ఆమె సంకీర్ణ ప్రభుత్వానికి తన మద్దతును కూడాఉపసంహరించారు. ప్రస్తుతం ఆపద్ధర్మ ప్రభుత్వానికి ఫ్యూథాయ్ నేతృత్వం వహిస్తున్నారు. ఆయననైతే పార్లమెంటును రద్దుచేసి ఎన్నికల నిర్వహణకు ప్రయత్నించారు. అయితే ముందు దేశంలో నెలకొన్న సంక్షోభం అధిగమించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలంటూ థాయ్‌రాజు తిరస్కరించడంతో ఆయనప్రధాని పదవికి పోటీలో తన అభ్యర్థిని కూడానిలిపారు. ఆయనకు 152ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో మెజార్టీ సాధించిన అనుతిన్ ఎన్నికైనట్లు స్పీకర్ ప్రకటించారు. 58 ఏళ్ల అనుతిన్ 2023నుంచే అధికారంలో ఉన్నారు. మారిజువానా వినియోగం, సాగును చట్టబద్ధంచేసేందుకు ఆయన చేసిన లాబీయింగ్‌పై ఆయనకు ఎక్కువ పేరుతెచ్చిపెట్టడంతో అప్పటినుంచి అనుతిన్ పేరు వార్తల్లో పతాక శీర్షికల్లోకి వచ్చింది. మరో సంకీర్ణ మిత్రపక్షం పీపుల్స్ పార్టీ నాలుగునెలల్లో పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలు నిర్వహిస్తేనే మద్దతిస్తామన్న షరతుతో మద్దతును సాధించిన అనుతిన్ ఇపుడు పాలనతో ఆయన చేపట్టే సంస్కరణలే కీలకం అవుతున్నాయి. అయితే థాయ్‌లో కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాన్న ఇతర పక్షాల డిమాండ్‌ను కూడా ఆయన నెరవేర్చాల్సి ఉంది. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్చేందుకు అనుతిన్ చేపట్టే కార్యాచరణ ఒక్కటే ముఖ్యం. మూవ్ ఫార్వర్డ్ పార్టీ అని పేరు పెట్టిన పీపుల్స్ పార్టీకి గత ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచింది. కానీ హౌస్, సెనేట్ సంయుక్తంగా ఓటువేసి ప్రధాని అభ్యర్థిని గెలుచుకోలేకపోయింది. దీనితో అధికారం నుంచి తొలగిపోయి ప్రభుత్వాలనుసంక్షోభంలోకి నెట్టడంలో ఈపార్టీ సింహభాగంలో నిలిచింది. సెత్రాథావిసిన్‌ను కూడా ప్రధానిగావచ్చినప్పటికీ రాజ్యాంగ న్యాయస్థానం అవినీతి, నైతిక ఉల్లంఘనలతో ఆయన్ను కూడా పదవినుంచి తొలగించింది. మొత్తంగా ఈచిన్న ఆగ్నేయాసియా దేశం బయటి నుంచి వచ్చే ముప్పునుఅధిగమించడంతోపాటు సరిహద్దుల పరిరక్షణ, దేశంలో సంకీర్ణ భాగస్వాముల నుంచి వచ్చే సవాళ్లను అధిగమించి అనుతిన్ సుపరిపాలనలో ఎలా అధిగమించగలరన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నే. ●

# ఓటర్ల జాబితా రూపకల్పనలో మరో ముందడుగు

**డాక్టర్ టి. సేవకుమార్**

ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన 'ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతిపక్ష పార్టీల తీవ్రవిమర్శలను ఎదుర్కొంటుంది. ఒకరి లబ్ధికోసమే మా సానుభూతిపరుల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారనేది వారి ప్రధాన అభియోగం. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)ఆదేశాల మేర రాష్ట్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో హఠాత్తుగా, అతి తక్కువ సమయంలో,పాత ఓటర్ల జాబితాను రద్దుచేసి ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐఆర్) పేరుతో ప్రభుత్వ సిబ్బందిని ఇంటింటికి పంపించి, మళ్లీ కొత్తగా ఓటర్ల జాబితాను తయారు చేయించింది. ఆ ఓటర్ల జాబితా ముసాయిదా ప్రతిని ఇటీవల విడుదల చేసింది. ఈజాబితాలో గతంలో ఉన్న ఓటర్లలో 65లక్షల మందిని తొలగించడం జరిగింది. ఈ 65 లక్షల మందిలో 22 లక్షల మంది గత రెండు దశాబ్దాల కాలంలో మరణించిన వారని,7 లక్షల మంది ఒకటికి మించి ఎక్కువ (డూప్లికేట్ ) ఓటర్ కార్డులు కలిగిన వారని, 36 లక్షల మంది అసలు ఏమయ్యారో జాడే తెలియడం లేదని ఈసీ పేర్కొంది. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాను చూసిన ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ ఒక్కసారి భగ్గుమన్నాయి. ఆ తదనంతర పరిణామాలన్నీ అందరికీ తెలిసినవే. అసలు ఇంత హఠాత్తుగా ఎస్.ఐ.ఆర్.అవసరం ఎందుకొచ్చింది?ఓటర్ నమోదుకు అర్హత పత్రంగా ఆధార్,ఓటర్,రేషన్ కార్డులను ఎందుకు అంగీకరించలేదు? ఓటరు బర్త్ సర్టిఫికేట్, వారి తల్లిదండ్రుల బర్త్ సర్టిఫికెట్లు, ఎస్.ఎస్.ఎల్.సి సర్టిఫికెట్,ప్రభుత్వ ఉద్యోగుల ఐడెంటిటీ కార్డ్, పాస్ పోర్టలను మాత్రమే అంగీకరించడంలో అంతరార్థం ఏమిటి ?ఆధార కార్డును అంగీకరించమని సుప్రీంకోర్టు ఆదేశించినా ఎందుకు అంగీకరించలేదు?18 సంవత్సరాల నిండిన యువతను ఓటర్లుగా చేర్చడంలో ఈసీ ఎందుకు ఉత్సాహం చూపలేదు?తదితర ప్రశ్నలను ప్రతిపక్ష పార్టీలు సంధించాయి. ఓటుహక్కు గల వారిలో ఎవరు మన మనదేశీయులు,ఎవరు విదేశీయులో నిగ్గుతేల్చాలి అన్నది ఈసీ నిర్ణయం అనుకోవచ్చునా?కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఐతే అదే అని చెప్పవచ్చు. అయితే ఆ పని 'ఈసీ'ది కాదు కదా! కేంద్ర హోంశాఖచూసుకుంటుంది అన్నది ప్రతిపక్షాల వాదన. ఈసీ మాత్రం మన దేశ పౌరసత్వం కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత తమదేనని, అది రాజ్యాంగం మాకు ఇచ్చిన బాధ్యతని చెబుతోంది. ప్రతిపక్ష పార్టీలు మాత్రం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 'ఒక పార్టీ గెలుపు కోసమే ఈ మతలబులన్నీ చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. కోర్టులలో వ్యాజ్యాలు, ఆదేశాలు,ప్రతిపక్ష పార్టీల ఆందోళన నేపథ్యంలో గత నెల కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి తామేమి తప్పులు చేయలేదని, జాబితా సరిదిద్దుకోవడానికి ఇంకా సమయం ఉందని, మీ ఆరోపణలు నిజంగానే 'నిజమని' మీరు భావిస్తే అఫిడవిట్ దాఖలు చేయమని లేకపోతే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పమని తేల్చి చెప్పింది. ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితా రూపకల్పనలోపారదర్శకత కోసం ఈసీ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్స్ (బిఎల్ ఏ)కు భాగస్వామ్యం కల్పించింది. వీరిని బిఎల్‌ఓలతో అధికారికంగా అనుసంధానం చేసింది. వీరిని నియమించుకునే స్వేచ్ఛ, అధికారం పూర్తిగా రాజకీయ పార్టీలకే ఇచ్చింది. అయితే వారికి నేరపూరిత చరిత్ర ఉండకూడదు. తప్పనిసరిగా బిఎల్‌ఓలు రాజకీయ పార్టీల బిఎల్‌ఏ లను సమన్వయ పరచుకుంటూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితా రూపకల్పన చేయాల్సి ఉంటుంది. ఇదే ఓటర్ జాబితా రూపకల్పనకు గ్రాస్ రూట్ లెవెల్. అయితే సరిగ్గా ఇక్కడే అనేక ఇబ్బందులు,సమస్యలుఎదురవుతున్నాయి. గ్రామీణ ,అర్బన్ ప్రాంతాలలో కొద్దిపాటి తేడాలు ఉండవచ్చు కానీ ,ఇప్పుడు ఏ కుటుంబాన్ని, ఇల్లుని ఉదాహరణగా తీసుకున్న ఎక్కువ మంది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు వృత్తి రీత్యానో,వారి వారి పనుల రీత్యానో ఇంటిలో ఉండడం లేదు. పిల్లలు కూడా స్కూల్స్,కాలేజీలకు వెళ్లడం జరుగుతుంది. నేటి జీవన పరిస్థితులలో ముసలి వారు



కూడా చాలా కుటుంబాలలో ఉండటం లేదు .అందువల్ల ఇంటింటికి వెళ్లడానికి ఆ సమయం అంత అనుకూలమైనది కాదు. ఉదయాన్నే వెళితే చాలామంది హడావిడిగా ఉంటారు. సాయంత్రమో ఆదివారమో రమ్మంటారు. సాయంత్రం అయితే ఇప్పుడే ఇంటికి వచ్చాం రేపు రా అంటారు .సరే ఆదివారం వెళ్తే చాలామంది ఏదో ఒక ప్రోగ్రాం పెట్టుకుని ఉంటారు. ఇలా కొంతమంది పౌరులు ఇబ్బంది పెడుతుంటే మరోవైపు బిఎల్‌ఓలకు వివిధ రాజకీయ పార్టీల బిఎల్‌ఎ లకు సమన్వయపర్చుకోవడంలోను చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాష్ట్ర పార్టీలు (టిడిపి, వైకాపా,జనసేన )ఆరు జాతీయ పార్టీలు ఉన్న వీటిలో రెండు మూడు పార్టీలు కూడా అన్ని బూత్‌లకు శ్రద్ధగా పనిచేసే ఏజెంట్లను నియమించలేకపోతున్నాయి. రాజకీయ పార్టీలు, తాము నియమించామని లిస్టులు, ధ్రువీకరణ పత్రాలుఇచ్చిన వారితో బిఎల్‌ఓలకు సమయ, సమన్వయ సమస్యలు తలెత్తుతున్నాయి. చాలామంది అయితే బిఎల్‌ఓలతో కలిసి పనిచేయడం లేదు. నిజానికి అన్ని పార్టీలకు నేడు ఏజెంట్ల సమీకరణ పెద్ద సమస్యగా ఉంది. నిజానికి ఏ ఒక్కరూ రోజుల తరబడి పార్టీ మీద అభిమానంతో స్వచ్ఛందంగా పని చేసేవారు దొరకడంలేదనే చెప్పాలి. ఈ రోజుల్లో ఎవరి బతుకు తెరువు వారిది. ఎలక్షన్ ఒక్కరోజు కూడా అనేక సౌకర్యాలు కల్పించి, ఎంతోకొంత ఆర్థిక లాభం చేకూర్చితే గాని ఎవరు పార్టీ పోలింగ్ బూత్‌లకు ఏజెంట్లుగా ఉండడం లేదన్నది వాస్తవం. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎన్నికల రోజునే ఇదొక పెద్ద సమస్యగానే ఉంది. ఇక రోజుల తరబడి జరిగే ఓట్ల జాబితా రూపకల్పనలో ఏజెంట్లను పంపడం ,వారిచేత పని చేయించుకోవడం పార్టీలకు తలకుమించిన భారంగానే ఉంటుంది. అటుప్రజలు, ఇటు రాజకీయ పార్టీల ఏజెంట్ల మధ్య బిఎల్‌ఓల పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితులలో బిఎల్‌ఓలు నిర్దిష్ట గడువులో ప్రక్రియ పూర్తిచేయాలి కనుక చాలామంది వాళ్ల పని వాళ్లు చేసుకోవడం జరుగుతుంది. ఈసీ నిర్వహిస్తున్న ఓటర్‌జాబితా రూపకల్పన శిక్షణాతరగతులలోఉత్తేజం పొంది ఉత్సాహంతో తమకు కేటాయించిన బూత్‌స్థాయిలో తప్పులులేకుండా ఖచ్చితమైన ఓటర్ లిస్టు తయారు చేయాలనుకునే వారికి నిరుత్సాహమే మిగులుతుంది. నమోదు చేసుకునే యాప్‌లు కూడా మధ్య మధ్యలో సరిగా పనిచేయక చికాకులు కలిగిస్తాయి. యాప్‌లలో ఆంగ్లభాషలో ఫీడ్ చేస్తే,ఆంగ్లంతో పాటు స్థానిక భాషల్లో కూడా వస్తుంది. అయితే ఆ స్థానిక భాషలపేర్లలో ,అడ్రస్సులలో ఆటోమేటిక్ ట్రాన్స్‌లేషన్‌లో తప్పులు ఎక్కువగా ఉంటున్నాయి. వయస్సు, ఇంటి నెంబర్ వంటి అంకెలు కరెక్ట్‌గా ఫీడ్ చేసిన సాఫ్ట్వేర్, నెట్‌వర్క్ వంటి కారణాలవల్ల తప్పుగా నమోదవుతున్నాయి. మొత్తం డేటా ఫీడ్ చేసిన తర్వాత ఏ కారణం చేతనైనా అప్లోడ్ కాకపోతే మళ్లీమొదటి నుంచి ఫీడ్ చేయాల్సి ఉంటుంది. పౌరుల నుండి సంపూర్ణ సహకారం లేకపోవడం బిఎల్‌ఏలతో సమన్వయ లోపం, మధ్యలో యాప్ కష్టాలు బిఎల్‌ఓలను సరిగ్గా పని చేయనీయడం లేదు. చివరకు నిరుత్సాహపడిన చాలామంది బిఎల్‌ఓలు పాత ఓటర్ లిస్టునే ఖాయం చేసుకొని ఆఫీసులలోనే కూర్చుని ఓటర్ లిస్టులు రూపొందించిన సందర్భాలు లేకపోలేదు. దేశవ్యాప్తంగా ఆధార్‌తో ఓటర్ కార్డును అనుసంధానం చేస్తే ఈ సమస్యకు పూర్తి పరిష్కారం దొరికేది. గత సంవత్సరం ప్రారంభంలో ఓట్ల జాబితా రివిజన్ ప్రక్రియ తొలి నాళ్ళలో ఈ అనుసంధాన ప్రక్రియ వేగంగా జరిగింది. ఆ తర్వాత కొన్ని రాజకీయ పార్టీలు ఆధార్ అనుసంధాన విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సుప్రీంకోర్టు ఆధార్ కార్డును ఓటర్ కార్డుతో అనుసంధానం "తప్పనిసరి ఏమీ కాదని "ఆధార్ కార్డు పేరుతో పౌరులఓటు హక్కుకు భంగం కలిగించవద్దని పేర్కొంది .అయినప్పటికీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారి ఆధార్ కార్డులను ఓటర్ కార్డుతో అనుసంధానం చేయడం జరిగింది. దాదాపు చాలా రాష్ట్రాల్లో 6070 ఓటరు కార్డులు ఆధార్ కార్డుతో అనుసంధానమయ్యే ఉన్నా యని అనధికారికంగా తెలుస్తోంది .మిగిలిన వారికి కూడా ఆధార్ అనుసంధానం చేస్తే తప్ప డూప్లికేట్ ఓట్లనుపూర్తిగా తొలగించటం సాధ్యం కాదు. బూత్‌స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయి అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు నిజాయితీతో పనిచేస్తేనే ఓటు హక్కుకు అర్హులైన అందరి పారదర్శక ఓటర్ జాబితా సిద్ధమవుతుంది. ●

గుంటూరు వార్త



# తాడికొండలో ఎంపీడీవో అక్రమాలు

## 'టిడిపి' గ్రీవెన్స్ లో ఫిర్యాదు

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 6: బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం ప్రాసంగులపాడు గ్రామానికి చెందిన పిన్నిక వెంకటేశ్వర్లు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం గ్రామంలో తన స్థలాన్ని ప్రభుత్వం అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ పద్మాకర్ కబ్జా చేసి అక్రమ విద్యుత్ కనెక్షన్ తీసుకొని ఖాళీ చేయడం లేదు. తాడికొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినా పంచాయతీ వారు డోర్ నంబర్ రద్దు చేసినా విద్యుత్ శాఖ వారు అతనిపై చర్యలు తీసుకోలేదు. అక్రమ విద్యుత్ కనెక్షన్ తొలగించలేదు. కావునా తమయందు దయఉంచి వారిపై చర్యలు తీసుకోని తమ స్థలాన్ని తమకు ఇప్పించాలని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ ఎస్. రాజశేఖర్ లకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామానికి చెందిన కూండ్రపు వెంకటరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే

**-దివ్యాంగురాలి పేరుతో వైసీపీ నాయకుల కుట్ర.. వారసత్వ భూమి కబ్జాకు యత్నం**
**- 20 ఏళ్ల అసైన్డ్ భూమి.. వైసీపీ నేతల పేరుపై అక్రమ రిజిస్ట్రేషన్**
**- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
**- ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్. రాజశేఖర్**

నెం.4055తిలో వారసత్వ భూమిని కలిగి ఉన్నాం. తమ భూమిని కబ్జా చేయడానికి వైసీపీ నేతలు బండారు గంగునాయుడు, బండారు నాగేశ్వరరావు,చిరికి రావలయ్య, చిరికి అమ్మన్న వేచలపు ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంపై 14082025న దేవరాపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాం. తమ ఫిర్యాదుకు వ్యతిరేకంగా కబ్జాదారుల కుటుంబంలో దివ్యాంగురాలైన వేచలపు ఈశ్వరమ్మ చేత తప్పుడు ఫిర్యాదు చేయించారు. ఈ తప్పుడు ఫిర్యాదు ఉపసంహరించుకోవాలంటే తమ భూమిని వదులుకోవాలని లేకపోతే పోలీస్ స్టేషన్, కోర్టు తిరిగేలా చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతకాయల కొత్తగూడెం గ్రామానికి చెందిన కలపాల మరియమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. రాఘవాపురం రెవెన్యూ గ్రామంలో ఆర్.యస్.నెం. 579/5, 580/2,580/3లలోయ. 3.30ట్లు అసైన్మెంట్ భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. సదరు భూమికి ప్రభుత్వం వారు 20 సంవత్సరాల క్రితం ఎల్.డి. పట్టా మంజూరు చేసియున్నారు. సదరు భూమిపై తమకు చట్టపరమైన హక్కులున్నాయి. గత ప్రభుత్వంలో తమ భూమిని వైసీపీ పార్టీకి చెందిన శెట్టిపల్లి నారాయణ, అతని భార్య శెట్టిపల్లి కృష్ణకుమారిల పేరుతో అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేయించుకున్నారు. వీరికి ప్రభుత్వ అసైన్డ్ భూమి 10 ఎకరాలు, జిరాయితీ భూమి 10 ఎకరాలు కలిగిన భూస్వాములు. తమ భూమిని తమ పేరున ఆన్లైన్ చేయమని గత ప్రభుత్వంలో అధికారులు చుట్టూ తిరిగినప్పటికి తమ పేరున ఆన్లైన్ చేయలేదు. గౌరవ హైకోర్టును ఆశ్రయించాను. హైకోర్టు ఉత్తర్వుల మేరకు అప్పటి ఏలూరు కలెక్టరు గారు 3 సార్లు నోటీసులు పంపారు. చివరగా జనవరి 2024న నోటీసు పంపారు తాము హజరైయ్యాము. కానీ అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. తమకు ఎటువంటి న్యాయం జరగలేదు. కావునా తమయందు దయవుంచి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం శాఖమూరు గ్రామానికి చెందిన ఆరుదల శంకరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. నాగమల్లేశ్వరరావు, కంచేటి నవీన్ చౌదరి, మాదల దుర్గా వసంతి తమకు ఒక పొలం చూపించి ఇంకో పొలానికి రిజిస్ట్రేషన్ చేయించారు. రూ.12,00,000 కట్టాను. దీంతో పొలం రాలేదు ఫలితంగా డబ్బులు పోయాయి. దీనిపై సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సీఐ, కంచేటి నవీన్ ఇద్దరు కలిసి తమను మోసం చేస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించాడు.ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గుమ్మళ్ల బ్రహ్మయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 15/5 లో య. 112 సెంట్లు విస్తీర్ణం గల భూమి తమ పూర్వీకుల నుండి వంశపారంపర్యంగా వచ్చింది. కానీ నాగిరెడ్డిపాలెం గ్రామస్తులైన గుమ్మల అంజమ్మ, అనుమల సాంబయ్య, అనుమల కోటేశ్వరి, అనుమల సురేష్, శ్రీను, సుజాత, వెంకటేశ్వర్లు అనువారు తనను పొలములోనికి వెళ్లనివ్వకుండా బెదిరిస్తూ పొలం దున్నించటానికి ట్రాక్టర్ వెళితే ఆ డ్రైవర్లను కూడా బెదిరించి వెనక్కు పంపిస్తున్నారు. అర్జీక, కోర్టువారు య.1.08 సెంట్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చారు. 10012025 తేదీన పొలంలో వాళ్లు తిట్టు కొట్టుకొని వెళుతుండగా ట్రాక్టర్ కు అడ్డంగా వెళ్లాను. దీంతో తీవ్రంగా కొట్టి దుర్భాషలాడారు. కావునా వారిపై చర్యలు తీసుకొని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరాడు.

## మహాగణపతి పూజల్లో ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

గుంటూరు విద్య ప్రభాతవార్త: గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ లోని ఏర్పాటు చేసిన 99 అడుగుల మట్టి విగ్రహానికి విశేష స్పందన వస్తుంది, ఎంతోమంది ప్రజా ప్రతినిధులు స్వామి వారిని దర్శించుకుంటున్నారు. దానిలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్



99 అడుగుల మట్టి విగ్రహాన్ని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నసీర్ ని ప్రత్యేక ఆహ్వానంతో పూజారులు స్వామివారి వద్దకు తీసుకువెళ్లి ఆయనకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ చైర్మన్ నరేంద్ర వైస్ చైర్మన్ రాజా నాయుడు సెక్రటరీ లక్ష్మారెడ్డి, జాకీర్, రామానుజనేయరెడ్డి, గంటా స్వామి, దుర్గారెడ్డి, హేమంత్, గణేష్ కమిటీ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ టీచర్లను మున్సిపల్ ఉద్యోగులుగా పరిగణించకపోవడం దురదృష్టకరం

**ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు సోమరౌతు శ్రీనివాసరావు**

గుంటూరు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: అపాయింట్మెంట్ చేసిన మున్సిపల్ మేనేజ్మెంట్ వారు మున్సిపల్ టీచర్స్ ని కనీసం మున్సిపల్ ఉద్యోగులుగా పరిగణించకపోవడం దురదృష్టకర మని ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ టీచర్స్ సమస్యలపై ఆయన రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆయా సమస్యల గురించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 వరకు మున్సిపల్ టీచర్స్ కి ఎలాంటి సర్వీసు రూల్సు ఏర్పాటు చేయలేదు. నిన్నగాక మొన్న ఏర్పాటైన సచివాలయ ఉద్యోగులకు కూడా సర్వీసు రూల్సు విడుదల చేయడం ప్రమోషనల్ ఛానల్ ప్రకటించడం జరిగిపోయింది. కాని స్వతంత్రానికి పూర్వమే ఏర్పడిన మున్సిపల్ టీచర్స్ కి నేటికి కూడా ప్రమోషనల్ ఛానల్ లేకుండానే సర్వీసు రూల్సు 2016 లో విడుదల చేయడం జరిగింది. 2000 సంవత్సరం పూర్వం వరకు మున్సిపల్ టీచర్స్ రిక్రూట్మెంట్ మున్సిపల్ పానెల్ కమిటీ ద్వారా నియామకం చేయడం జరిగింది. 1965 మున్సిపల్ చట్టం ప్రకారం జూనియర్ అసిస్టెంట్లను సెకండరీ గ్రేడ్ టీచర్ గా కన్వర్షన్ చేయడం కూడా జరిగింది. కాని రెండు రకాల గ్రాడ్యుయేషన్ చేసిన ఉపాధ్యాయులను మాత్రం మినిస్టీరియల్ సర్వీసులలోకి తీసుకోకపోవడం జరిగింది. 1965 మున్సిపల్ చట్టంలో ఉపాధ్యాయులను మినిస్టీరియల్ సర్వీసులలోకి తీసుకోకూడదని ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుంది. కారణం ఉపాధ్యాయులు కన్నా ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉండటమే. రాజ్యాంగం కల్పించిన హక్కులను బలవంతులకు దారాదత్తం చేస్తూ, మైనారిటీలైన మున్సిపల్ టీచర్స్ కి ద్రోహం చేయడం జరిగింది ఇది దురదృష్టకరమని పేర్కొన్నారు.

## వెంగళరావు నగర్ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే

గుంటూరు విద్య ప్రభాతవార్త: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వెంగళరావు నగర్ పాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించటం జరిగినది. పి రమేష్ అధ్యక్షతన నిర్వహించబడిన కార్యక్రమంలో ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను హైస్కూలు ప్రధానోపాధ్యాయిని కే. ప్రమీల మరియు మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయిని గుర్రం లక్ష్మీ ప్రభావతి లు విద్యార్థులకు వివరించడం జరిగినది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తమ ఉపాధ్యాయుల గొప్పతనం గురించి ప్రసంగించడం విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆకట్టుకోవడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో గొప్పగా నిర్వహించి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు టి సుజాత, ఆర్. మంగ , టి. సుష్మా రెడ్డి పి. దివ్య ఎం. వెంకటలక్ష్మి , టి.తేజోవతి , వై.మధు శ్రీ , ఆర్ అనూష , పి రామయ్య మాస్టారు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డా. సూర్యదేవరకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

గుంటూరు విద్య ప్రభాతవార్త: నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నడుపబడుతున్న చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డా. సూర్యదేవర విద్యాధర కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం - 2025ను ప్రదానం చేసింది. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి టీచర్స్ డే వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

## నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 16సంవత్సరాలుగా ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం ఎముకలు,కీళ్ళు,కండరాల వ్యాధులపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 7వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు నిర్వహించబడే ఆరోగ్యసభలో సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కొల్లి జయకృష్ణ ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.

## సీడాప్ ద్వారా 5ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యం

### -5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి

### -జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతకు మంత్రి లోకేష్ అభినందన

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 6: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీడాప్, ఓంక్యాప్ బలోపేతంపై దృష్టిసారించామని, సీడాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో ఇతర దేశాల్లో 50వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్



ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఇండో యూరో సింక్రనైజేషన్ జర్మన్ హెల్త్ కేర్ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్లేస్ మెంట్ పథకం (నర్సింగ్ ప్రొఫెషనల్స్) కింద 14మంది నర్సింగ్, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ కి జర్మనీలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ కాల్ లెటర్స్ అందాయి. ఈ సందర్భంగా ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జర్మనీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు.

## ఎమ్మెల్యే మాధవి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ - స్త్రీశక్తి సన్నాహక సమావేశం

గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ - స్త్రీశక్తి సభకు సన్నాహక సమావేశం,పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి అధ్యక్షతన జరిగింది.సెప్టెంబర్ 8 సోమవారం సాయంత్రం 4గంటలకు ఏటుకూరు రోడ్డులోని



వివాహ కన్వెన్షన్ హాల్లో నిర్వహించబోయే "సూపర్ సిక్స్-సూపర్ హిట్ - స్త్రీశక్తి" సభను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలైన ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే స్త్రీశక్తి పథకం సరికొత్త స్థాయిలో ప్రజల్లో ప్రశంసలు పొందుతుందని,ఈ పథకం ఆగస్టు 15న ప్రారంభమైనప్పటి నుంచి మహిళల్లో భరోసా,స్వావలంబన నింపుకుందన్నారు.సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.ఎన్డీయే కూటమి పరిపాలనలో మహిళా సాధికారత ప్రాముఖ్యాన్ని మరింత పెంచడం,స్త్రీ శక్తితో సహా ప్రజాశక్తిని కూడా కలసి గుంటూరు పశ్చిమ అభివృద్ధికి ముందుకు తీసుకెళ్లామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సన్నాహక సమావేశంలో టిడిపి,బిజెపి,జనసేన,మహిళా నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తురకపాలెం మరణాల సంఘటనలో బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలి

గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : స్థానిక శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ తురకపాలెంలో గత 90రోజుల్లో 23మంది అంతుచిక్కని వ్యాధితో చనిపోయారు.ఆయా మరణాలకు కారకులను గుర్తించి సస్పెండ్ చేయాలని అదేవిధంగా



మృతుల కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోనే వైద్య రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన గుంటూరుకి అత్యంత సమీపంలో ఉన్న తురకపాలెంలో 23మంది చనిపోతున్నా వైద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమన ఆవేదన చెందారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో గ్రామ ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలిపారు.బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాలని,వారి ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను కోరారు.

## ప్రముఖ కవి బుర్రి కుమార్ రాజుకు ఘన సన్మానం

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రచయితల సంఘం కార్యదర్శి బుర్రి కుమార్ రాజుకు ఆంధ్ర సారస్వత




పరిషత్,ఆంధ్రప్రదేశ్ మరియు విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ కళాభారతి,విశాఖపట్నం సంయుక్తాధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు 2026సన్నాహాల్లో భాగంగా ఉత్తరాంధ్ర సాహితీ మరియు సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సన్నాహాల్లో భాగంగా జరిపిన కవి సమ్మేళనంలో తెలుగు వెలుగు అంటూ కవితాగానం చేసిన కవిత ఆహుతుల ప్రశంసలందుకుంది.ఈ సందర్భంగా డాక్టర్ గజల్ శ్రీనివాస్,విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చీ కవి కుమార్ రాజుకు దుశ్శాలువా,ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం

గుంటూరు విద్య, ప్రభాతవార్త: కొత్త రెడ్డిపాలెం కేసి హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ గణితం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సిహెచ్ శివశంకర్ రెడ్డి గుంటూరు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను అందుకున్నారు. గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయన గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు , జిల్లా విద్యాశాఖ అధికారిని సి వి రేణుక చేతుల మీదుగా ఈ అవార్డును శివశంకర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా శివశంకర్ రెడ్డితో పాటు ఆయన సతీమణిని కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు స గౌరవముగా వేదిక పైకి ఆహ్వానించి ఇరువురికి శాలువాను కప్పి, పుష్ప గుచ్ఛాలను అందించి మో మోంట్ ను బహుకరించారు. శివశంకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించడానికి చేబ్రోలు కొత్తరెడ్డిపాలెం నుండి కొండవీటి కమిటీ విద్యాసంస్థల అధ్యక్షులు, కరస్పాండెంట్, కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, శివశంకర్ రెడ్డి మిత్రులు, అభినందనలు తెలిపారు.

## 'విద్యార్థుల భవిష్యత్ నిర్మాతలు ఉపాధ్యాయులే'

గుంటూరు విద్య, ప్రభాతవార్త: జైన్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శోభాయమానంగా, ఆహ్లాదకరంగా జరిగాయి. పాఠశాల ఆవరణ పూలమాలలతో అలంకరించబడగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ మున్ను గారిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఆయనను సత్కరించడం ద్వారా తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

## 'తొగట వీర క్షత్రియులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

గుంటూరు విద్య, ప్రభాతవార్త: వేల సంవత్సరాల చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం కలిగి రెండు తెలుగు రాష్ట్రాలలో 13 లక్షల పైగా జనాభా కలిగిన తొగట వీర క్షత్రియులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనగళ్ళ నారాయణకు తొగట వీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల నుండి నాయకులు హాజరై వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కోశాధికారి ఎన్ శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షులు బాబు అరుణ్ బాబు ప్రచార కార్యదర్శి శీలం వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా అధ్యక్షులు సిహెచ్ బాలయ్య గుంటూరు జిల్లా అధ్యక్షులు అనంత మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి పూజల అర్జున్, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ కొత్త స్లాబులతో రాష్ట్రానికి మరింత ఆదాయం

### - ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 6: పన్ను విధానంలో గత 50 ఏళ్ల చరిత్రలో పన్నులు తగ్గిస్తున్నామని ప్రకటించిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వమేనని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పన్నులను 5 , 10 చొప్పున పన్నులు తగ్గించడం స్వాగతించదగ్గ విషయం. జీఎస్టీలోని నాలుగు స్లాబులను రెండింటికి కుదించారు. ఈ విధానంతో పన్నులు తగ్గుతాయి. తద్వారా ఆంధ్రప్రదేశ్ కు అదనపు ఆదాయం వస్తుంది. కూటమి ప్రభుత్వం కొత్త జీఎస్టీ స్లాబులను స్వాగతిస్తుంది. సంపూర్ణంగా కొత్త జీఎస్టీ విధానాన్ని తెలుగు దేశం ఆహ్వానిస్తుంది. అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ భారత్ పై టారిఫ్ ల పేరుతో అధిక భారం విధించినా మనకు ఎక్కడా ఆర్థిక భారం పడకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ స్లాబులతో దేశ ప్రజలకు ముందుగానే దీపావళి పండుగ వచ్చింది. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు వస్తువులు చౌకగా లభిస్తాయి. రైతులకు పంట ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. నిత్యవసర వస్తువుల ధరలు గత వైసీపీ హాయంలో మాదిరిగా కాకుండా చాలా తక్కువ ధరకే లభిస్తాయి. దీని ద్వారా వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. ఇక్కడే పెట్టుబడులు పెట్టేందుకు ఉపయోగపడుతుంది. హెల్త్ ఇన్సురెన్స్ పై పన్ను తొలగించారు. ఇది చాలా ఉపయోగకరమైన విధానం. గృహ నిర్మాణ ఖర్చులు తగ్గుతాయి. నిర్మాణ రంగంలో 5 ఖర్చు తగ్గుతుంది. సిమెంట్, గ్రానేట్, ఇతర వస్తువుల ఖర్చు తగ్గడంతో ఇళ్ల నిర్మాణాలు పెరుగుతాయన్నారు.

## 'నూటా' ఎన్నికలు ఏకగ్రీవం - అధ్యక్షునిగా బ్రహ్మాజీరావు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు6, ప్రభాతవార్త: నాగార్జున యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్స్ (నూటా) 2025-26 నూతన కార్యవర్గం ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి ఆచార్య యస్.మురళీమోహన్ తెలిపారు. ఆచార్య పి.బ్రహ్మాజీరావు (ఎన్విరాన్‌మెంటల్ సైన్స్) ప్యానల్ నుంచి మాత్రమే నామినేషన్‌లు దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఆ ప్యానల్ అభ్యర్థులు గెలిచినట్లు మురళీమోహన్ ప్రకటించారు.





దీంతో అధ్యక్షునిగా ఆచార్య బ్రహ్మాజీరావు, ఉపాధ్యక్షునిగా ఆచార్య యం.సుబ్బారావు (కెమిస్ట్రీ), కార్యదర్శి ఆచార్య యం.త్రిమూర్తిరావు (సోషియాలజీ/సోషల్‌వర్క్), సంయుక్త కార్యదర్శి ఆచార్య డి.రామచంద్రన్(కెమిస్ట్రీ), కోశాధికారి ఆచార్య సి. హెచ్. లింగరాజు(ఫిజిక్స్), సైన్స్ ప్రతినిధులుగా డాక్టర్ పి.సుధాకర్ (బయోటెక్నాలజీ), డాక్టర్ లావణ్య(కంప్యూటర్ సైన్స్), ఆర్ట్స్ కోర్సుల ప్రతినిధులుగా ఆచార్య వై.అశోక్ కుమార్ (డాక్టర్ అంబేద్కర్ చైర్), ఆచార్య వి.తులసీదాసు (హెచ్‌ఆర్‌యం)లు గెలిచారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఎడ్‌సెట్ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు6, ప్రభాతవార్త: ఏపి ఎడ్‌సెట్ -2025 ప్రవేశాలకు సంబందించి ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎడ్‌సెట్ 2025 కన్వీనర్ ఆచార్య ఏవివి స్వామి తెలిపారు. రాష్ట్రంలో బియిడి కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎడ్‌సెట్ నిర్వహించారు. మొదటి విడత కన్వీనర్ కోటా ప్రవేశాలకు సంబందించిన సమావేశం శనివారం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తదితరులు పాల్గొన్నారని తెలిపారు. ఈసమావేశంలో తీసుకున్న నిర్ణయాలను స్వామి వెల్లడించారు. ప్రవేశాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్‌కు ఎస్‌సి/ఎస్‌టి/పిహెచ్ కేటగిరిల అభ్యర్థులు రూ.600, ఓసి/బిసి అభ్యర్థులు రూ.1200 ఆన్‌లైన్‌లో చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అనంతరం వారి సర్టిఫికెట్‌లను అప్లోడ్ చేసుకోవాలన్నారు. సర్టిఫికెట్‌ల పరిశీలన 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగుతుందని, అర్హత సాధించిన అభ్యర్థులు 13నుంచి 15లోగా వెబ్ ఆప్షన్‌లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 18న సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌సిసి/క్యాప్/స్పెషల్ కేటగిరిల అభ్యర్థులు 12వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ హెల్ప్‌లైన్ సెంటర్‌కు హాజరుకావాలని స్వామి సూచించారు. అడ్మిషన్ల వివరాలు సెట్స్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునని వివరించారు.

## నేడు పీసెట్ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు6, ప్రభాతవార్త: ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీసెట్)2025 ప్రవేశాలకు సంబందించి నోటిఫికేషన్‌ను ఆదివారం విడుదల చేయనున్నట్లు పీసెట్ కన్వీనర్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. బిపిఇడి, డిపిఇడి కోర్సుల్లో ప్రవేశాలకు పీసెట్ నిర్వహించారు. అభ్యర్థులు ఈనె 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్‌సి/ఎస్‌టి/పిహెచ్ కేటగిరిల అభ్యర్థులు రూ.500, ఓసి/బిసి అభ్యర్థులు రూ.1000 ఆన్‌లైన్‌లో చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అనంతరం వారి సర్టిఫికెట్‌లను అప్లోడ్ చేసుకోవాలన్నారు. సర్టిఫికెట్‌ల పరిశీలన అనంతరం అర్హత సాధించిన అభ్యర్థులు 14నుంచి 16లోగా వెబ్ ఆప్షన్‌లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 19న సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌సిసి/క్యాప్/ స్పెషల్ కేటగిరిల అభ్యర్థులు 11వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ హెల్ప్‌లైన్ సెంటర్‌కు హాజరుకావాలని పాల్‌కుమార్ సూచించారు. అడ్మిషన్ల వివరాలు సెట్స్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునని వివరించారు.

## జీవశాస్త్ర పరిశోధనల్లో డాక్టర్ సుధాకర్ ప్రతిభ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు6, ప్రభాతవార్త: వర్సిటీలోని బయోటెక్నాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పోడ సుధాకర్ జీవశాస్త్ర పరిశోధనల్లో రాష్ట్ర బెస్ట్ టీచర్ అవార్డును అందుకోవడం జరిగింది. సీయం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల నుంచి కేటగిరి-2 కింద అవార్డును అందుకున్నారు. బోధన, పరిశోధన రంగాల్లో ఆధునిక



పోకడలపై చేస్తున్న పరిశోధనలపై సుధాకర్ నిరంతరం కృషిచేస్తు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆహారబద్రత, మైకోటాక్సిన్‌లు, యాంటీ బయోటిక్ అవశేషాలను గుర్తించడానికి బయోసెన్సర్లు, లేటరల్ ఫ్లో అస్సేలు, ఈలిసా ప్లాట్‌ఫార్మ్‌ల రూపకల్పనలో విశేష పరిశోధనలు చేశారు. అలాగే నానోకణాల గ్రీన్ సింథసిస్ ద్వారా వైద్య, వ్యవసాయ రంగాల్లో వినూత్న పరిశోధనలకు మార్గం సుగమం చేశారు. సమాజ ప్రయోజనాలకు అనువైన విధంగా పరిశోధనలు మలచడం, విద్యార్థులకు ఉన్నతమైన బోధన అందించడం ద్వారా సుధాకర్ గణనీయమైన పాత్ర పోషించారు. సుధాకర్ అందుకున్న పురస్కారంతో వర్సిటీ ప్రాముఖ్యతను మరింత ఇనుమడింపచేసిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ప్రతిభింబిస్తుంది.

## వీనుల విందుగా శ్రీకృష్ణ రాఘవ వయోలిన్ సోలో కచేరి

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ కళావేదిక పై విద్వాన్ వారణాసి శ్రీకృష్ణ రాఘవ,హైద్రాబాద్ వాయులీన సోలో శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా జరిగింది.వీరికి మృదంగం పై విద్వాన్ సిహెచ్ సూర్య,గుంటూరు, ఘటంపై విద్వాన్ ఏ.కౌండిన్య,హైదరాబాదు వారు చక్కటి వాయిద్య




సహకారాన్ని అందించారు.కృష్ణ రాఘవ కచేరీని నవరాగమాలక వర్ణంతో ప్రారంభించి శ్రీ త్యాగరాజ కీర్తనలతో పాటు అనేక వాగ్గేయకారుల కీర్తనలను వయోలిన్ పై శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించిరు.కళాకారులను సంస్థ ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్,సలహాదారు నేతి విశ్వేశ్వరరావు ఘనంగా సత్కరించారు.

## 'టాప్ కిడ్స్' పాఠశాల బోధనలు ప్రశంసనీయం


గుంటూరు విద్య , ప్రభాతవార్త: రెండున్నర దశాబ్దాలుగా గుంటూరు నగర శివారు అడవి తక్కెళ్ళపాడులో అత్యాధునిక భవనాలతో సీబీఎస్సీ సిలబస్ బోధిస్తూ ఉన్నత ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న , పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రశంసనీయులని



గుంటూరు నగర డిప్యూటీ మేయర్ షేక్ సజిల పేర్కొన్నారు. స్థానిక జెకెసి కళాశాల రోడ్డు అడవి తక్కెళ్ళపాడు టాప్ కిడ్స్ పాఠశాలలో రాఘవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన 30 మంది అత్యుత్తమ ఉపాధ్యాయులకు ఖి అక్షర శిల్పంఖి (క్యారెక్టర్ స్కల్ప్చర్) అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. రమేష్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత మాట్లాడుతూ ప్రాథమిక విద్య విద్యార్థి జీవిత భవనానికి పునాది అన్నారు. ప్రాథమిక ఉపాధ్యాయులకు కావలసినంత ఓర్పు, ప్రావీణ్యత, సృజనాత్మకత తో కూడి విద్యార్థులను తీర్చిదిద్దగలిగితే వారు అద్భుత శిల్పాలుగా మారి దేశ నిర్మాతలుగా మారతారని చెప్పారు. పాఠశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ లతా థామస్ , రాఘవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాడభూషి రవికుమార్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆదర్శ అధ్యక్షురాలు అనురాధ మన్నే, టాప్ కిడ్స్ డైరెక్టర్ థామస్ సెబాస్టియన్, ప్రిన్సిపల్ కె సజాత, వైస్ ప్రిన్సిపల్ ఎం కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## 'స్టెమ్'లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గుంటూరు విద్య, ప్రభాతవార్త: స్టెమ్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. స్కూల్ కరస్పాండెంట్ రేవ. ఫా. వై.జె.ఆర్. భరత్ రెడ్డి ఉపాధ్యాయులను సత్కరించి, విద్యారంగంలో వారి నిరంతర కృషిని గుర్తించారు. ప్రతి



ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. కార్యక్రమానికి తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## అందరికీ ఆరోగ్యం, సంక్షేమం, నిరంతర అభివృద్ధే 'కూటమి' ప్రభుత్వ లక్ష్యం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త : ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ఉచిత ఆరోగ్యభీమా నిర్ణయంపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం విలేకరలు సమావేశంలో తెలిపారు. మంచి ఆలోచనతో అందరికి ఆరోగ్యం, అందరికి సంక్షేమం అంతిమంగా రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమని



కూటమి ప్రభుత్వం తెలియచేసిందని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మంచి నిర్ణయం వెలువరించిన ఏకైక నాయకుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిలిచారని అన్నారు. అనారోగ్యసమస్యలు, అంతుచిక్కని వ్యాధులతో ప్రజల ఎదుర్కొనే ఇబ్బందులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాశ్వత ముగింపు పలికారని అన్నారు. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఉచిత ఆరోగ్యభీమా అందించాలన్న ప్రభుత్వ ఆలోచన గొప్ప స్ఫూర్తిదాయకం, సదా ప్రశంసనీయమని ప్రత్తిపాటి తెలిపారు. రూ 2.5లక్షల వరకు నగదు రహిత ఉచిత వైద్య సేవలతో పేద, మధ్యతరగతి వర్గాలు ఎనలేని లబ్ది పొందుతాయని అన్నారు. ఆరోగ్య సమస్యలకు వెచ్చించే డబ్బును ఆదా చేసుకోవడం ద్వారా తమ కుటుంబాల బాగుకు అవసరమైన ఇతరత్రా ప్రయోజనాలు పొందుతారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వనిర్ణయంతో మొత్తం 2493 ఆసుపత్రులు, 31 సూపర్‌స్పెషాలిటీ విభాగాలలో 3257 వ్యాధులకు నాణ్యమైన వైద్యచికిత్సలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ పథకాలలోని చిరులోపాలను భూతద్దంలో చూపే వైసిపి అనుకూల మీడియా ఉచిత ఆరోగ్య భీమా పథకం విశిష్టతను, దానివల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను గుర్తించకపోవడం సిగ్గుచేటని ప్రత్తిపాటి తెలిపారు.

## 'దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి'

చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వం దేవాలయాలను, దేవుళ్లను కూడా తమ స్వార్ధరాజకీయాలకు వాడుకుందని, రథాలు తగులబెట్టి, విగ్రహాలు ధ్వంసం చేసినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పవిత్రమైన తిరుమల క్షేత్రంపై కూడా విషప్రచారానికి పాల్పడిందని మాజీమంత్రి,



శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దేవుళ్లను అవమానించి, పవిత్రమైన, సున్నితమైన అంశాలతో రాజకీయాలు చేసినందుకే గత ఎన్నికలలో వైసిపికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని మెయిన్ బజార్‌లో గల సీతారామస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ధర్మకర్తల మండలిలోని సభ్యులను ప్రత్తిపాటి పేరుపేరునా అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సీతారామస్వామి దేవస్థానం అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించానని, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి రూ 45లక్షల నిధులు సమకూర్చడం జరిగిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సీతారామస్వామి దేవస్థానం పట్టణానికి గుండెకాయవంటిదని, దేవాలయానికి ఉన్న విశిష్టత, ప్రాధాన్యతను అందరూ గుర్తించాలని అన్నారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు అందించడానికి కూటమి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. పురుషోత్తమపట్నంలోని వేణుగోపాలస్వామి దేవాలయం అభివృద్ధికి రూ 1.30 కోట్లు, తుర్లపాడులోని దేవాలయానికి రూ 1కోటి వరకు నిధులు తీసుకువచ్చానని ప్రత్తిపటి తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలోలేని దేవాలయాల అభివృద్ధికి కూడా నిధులు అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలు గౌరవించి, వారి ఆలోచనలకు అనుగుణంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తిరుమలక్షేత్రాన్ని కూటమి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని అన్నారు. సీతారామాస్వామి దేవస్థానం కమిటి చైర్మన్‌గా గ్రంధి బాస్కరరావు, సభ్యులుగా వెల్లంపల్లి శ్రీరాములు, ఆర్వపల్లి వీరాంజనేయులు, జరపల మోతీబాయి, శనగవరపు గోపినాధశాస్త్రి, గుళ్ల నాగలక్ష్మీ, కోదూరి శ్రీనివాసరావు, దీవి మాధవాచార్యుల ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, కొత్తకుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, అమరా రమాదేవి, గుర్రం సాంబశివరావు, శ్రీనివాసగుప్తా, చేవూరి కృష్ణమూర్తి, బిజెపి నాయకులు గట్టా హేమకుమార్, మల్లెల శివనాగేశ్వరరావు, కూటమి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తన నివాసంలో లబ్దిదారులకు అందచేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాదపడుతూ వైద్యసేవల కోసం తగినంత ఆర్థిక సహాయం అందించాలని పలువురు తమ సమస్యలను ప్రభుత్వానకి తెలియచేశారు. వారి



వినతులను పరిశీలించిన ప్రభుత్వం తాజాగా వారికి ఆర్థిక సహాయం అందిస్తూ చెక్కులు మంజూరు చేసింది. 45మంది లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరుచేసిన రూ 24.76లక్షల విలువైన చెక్కులను ప్రత్తిపాటి స్వయంగా అనారోగ్య బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, పిల్లి కోటేశ్వరరావు, తుపాకుల అప్పారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో 8మంది ఉపాధ్యాయులకు సత్కారం

చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి చిలకలూరిపేట రోటరిక్లబ్, చిలకలూరిపేట ఇన్నర్‌వీల్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో చిలకలూరిపేట ప్రాంతంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 8మంది ఉపాధ్యాయులను రెండు క్లబ్‌ల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ పాల్గొన్నారు. సన్మానం పొందిన వారిలో సిఆర్ కళాశాల




మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ మానం శ్రీనివాసరావు, మహిళా కళాశాల విశ్రాంత అధ్యాపకురాలు కె విమలకుమారి, వివిధ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయునిలు పి అనీలా కుమారి, వి అరుణ, జి కళ్యాణీ, కె సరళాకుమారి, ఎన్ సభాషిణి, కె రామతులశమ్మలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పుటూరి ప్రసాద్, బోడి రామసుబ్బారావు, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నార్నె జయలక్ష్మీ, చెన్నుపాటి చైతన్య, రోటరి డైరక్టర్లు చిలుకూరి శ్రీనివావసరావు, గళ్లా సాంబశివరావు, కరణం వెంకటశివ, దండా లక్ష్మీనారాయణ, టి వెంకటేశ్వరరావు, దండా గోపి, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, కటకం శివరాం ప్రసాద్, తాళ్ల అంజిరెడ్డి, హరిదాసుల శ్రీనివాసరావు, యండి యూసఫ్ ఆలీ, రామారావు, ఇన్నర్‌వీల్ డైరక్టర్లు జాష్టి ప్రమీల, గట్టు సరోజని, తియ్యగూర రమాదేవి, ఉప్పాల రమాదేవి, కరణం విజయలక్ష్మీ, దండా విజయశ్రీ, బోడె అనంతలక్ష్మీ, కె విజయలక్ష్మీ, దండా రమాదేవి తదితరులు పాల్గొని వారిని సన్మానించారు.

## గణపవరం అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదానం

నాదెండ్ల, సెప్టెంబర్6, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం అయ్యప్పస్వామి దేవాలయంలో



శనివారం మండలనేని శ్రీనివాసరావు, మండలినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు 41 రోజులపాటు చేసే అన్నదాన కార్యక్రమాన్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్, జనసేన యువనాయకుడు మండలనేని చరణ్‌తేజ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో ప్రధమ బహుమతి సాధించిన చేగు విద్యార్థిని షేక్ చాంద్‌పర్వానా

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :లైఫ్ ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఆఫ్‌ఇండియా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో స్థానిక చేగు విద్యాలయ పదవ తరగతి విద్యార్థిని షేక్ చాంద్‌పర్వానా ప్రథమ బహుమతి సాధించింది. ఈసందర్భంగా శనివారం విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు,



యాజమాన్య ప్రతినిధులు తాడేపల్లి సోమయ్య, కొత్తమాసు మల్లిఖార్జునరావు, పెనుగొండ వెంకటరాజీవ్, నకిరికంటి శ్రీనివాస్, ఉపాధ్యాయుడు రామానుజం విద్యార్థిని చాంద్‌పర్వానాను అభినందించారు.

## బిఎస్‌పి రాష్ట్రకార్యదర్శి కొదమల ప్రభుదాసు హఠాన్మరణం



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :జగ్గయ్యపేట పట్టణానికి చెందిన బిఎస్‌పి రాష్ట్రకార్యదర్శి కొదమల ప్రభుదాసు హఠాన మ్రణం చెందారు. హృద్రోగంతో బాధపడుతున్న ప్రభుదాసు మరణించటం బిఎస్‌పికి తీరని లోటుగా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ ఈసమాచారం తెలుసుకుని ప్రభుదాసు ఇంటికి వెళ్ళి ఆయన భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ప్రజా జీవనంలో పేదబడుగు వర్గాల అభ్యుతికోసం ప్రభుదాసు గతంలో సిపిఐ నుండి ప్రస్తుతం బిఎస్‌పి నుండి నాయకత్వం వహిస్తూ అనేక పోరాటాలు చేశారని ఈసందర్భంగా రఘురామ్ శ్లాగించారు. బిఎస్‌పి నేతలు పలువురు తమ సంతాపాన్ని తెలిపారు.

---

### వినగడప కట్టలేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం హామీ

# నీటి మూటలేనా?

ఎ కొండూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :నూజివీడు - గంపలగూడెం ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారిపై ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప తోటమూల గ్రామాల మధ్యలో ఉన్న కట్టలేరు యేరుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం లేక సుమారు 100 మంది ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రజలు విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ బ్రిడ్జి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూలిపోగా ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ.24కోట్లు కేటాయిస్తున్నట్లు అప్పటి సిఎం జగన్మోహన్‌రెడ్డి అప్పటి ఎమ్మెల్యే రక్షణనిధి సాక్షిగా ప్రజల ముందు బహిరంగ సభలో హర్షధ్వానాల మధ్య ప్రకటించి ఆ తర్వాత నిధులు



మంజూరు చేయకపోవడంతో ఇదంతా సార్వత్రిక ఎన్నికల ముందు జగన్ ఎన్నికల స్టంట్‌గా ఈ ప్రాంత ప్రజలు ఎద్దేవా చేశారు. ఈ వంతెనపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ఎంపి కేశినేని శివనాద్ (చిన్ని) ఎమ్మెల్యే కె.శ్రీనివాస్‌లు బ్రిడ్జిని సందర్శించి అదికారులతో మాట్లాడి త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ప్రకటించి నేటివరకు కనీసం మరమత్తు పనులు కూడా చేపట్టకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలకు ఆంధ్రా తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రజా సంబంధాలు స్థంబించిపోయాయి. ఇక విద్యార్థుల పరిస్థితి చదువుకోసం ఎంతో ఆరాటపడుతూ వంతెన కూలిపోవడంతో విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ యేరుదాటడం సాహం చేయరా డింబక అన్నట్లున్నదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ఈ కట్టలేరుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తమ కష్టాలను తొలగించి ప్రజా జీవనం స్థంభించకుండా కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఈ ప్రజలు విద్యార్థులు వ్యాపారులు ఉద్యోగులు డిమాండ్ చేశారు.

## రైతులందరికీ యూరియా, డిఎపి పంపిణీ చర్యలు

ఎ కొండూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త : ఎపి స్టేట్ గవర్నమెంట్ ఉత్తర్వుల మేర ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులందరికి యూరియా మరియు డిఎపి సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తిరువూరు ఆర్డీవో కె.మాధురి శనివారం మీడియాకు తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడాది 25శాతం అధికంగా యూరియా సరఫరా చేయడానికి



నిర్ణయించినట్లు ఆర్డీవో కె.మాధురి తెలిపారు. ప్రభుత్వం మరియు ప్రయివేట్ ఫర్టిలైజర్స్ షాపుల ద్వారా రైతులకు యూరియా మరియు డిఎపి సరఫరా చేస్తున్నప్పటి కొంత మంది ఉద్దేశ పూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆ విధంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో మాధురి హెచ్చరించారు. తిరువూరు మండలం మునుకుళ్ల వావిలాల గ్రామాల్లోని పిఎసిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను ఆర్డీవో తనిఖీ చేసి రైతులతో మాట్లాడి వారి సమస్యలు ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం రైతులకు యూరియా పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు రెవిన్యూ పోలీస్ వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో యూరియా డిఎపి సక్రమంగా పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు ఏమైనా సమస్యలుంటే ఎన్‌టిఆర్ జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 9154970454కు ఫోన్ చేయాలని పైన పేర్కొన్న కంట్రోల్ లో 24 ఇంటూ 7 ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఏ సమయంలోను ఫిర్యాదులు స్వీకరిస్తారని ఆర్డీవో కె.మాధురి తెలిపారు.

## గోద్రేజ్ జెర్సీతో పోషకాహార వారం

విజయవాడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : భారతదేశంలో శాఖాహార ఆహారంలో ప్రోటీన్‌కు సంబంధించి, సమతుల్య ఆహారంగా పనీర్ కీలకంగా నిలుస్తుందని గోద్రేజ్ పనీర్ సామర్థ్యం ఈ పోషకాహార వారంలో తెలుసుకోవాని గోద్రేజ్ జెర్సీ మార్కెటింగ్ హెడ్ శంతనురాజ్ అన్నారు. పనీర్ కేవలం ప్యాక్ చేయబడ్డ ఆహారం కాదు, ఆరుగుడ్లకు సమమైన ప్రోటీన్ పనీర్‌లో లబిస్తుందని అందుకే సమతుల్య ఆహారం కూడా అన్నారు.

## 'సుధాస్వామి' ఆధ్వర్యంలో కోటి పూలతో గణేశునికి పూజలు

విజయవాడ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త: లెనిన్ సెంటర్ లోని ఓం శ్రీ షిర్డి నాగసాయిబాబా, నాగమానసాదేవి మందిరంలో అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి మందిర వ్యవస్థాపక అధ్యక్షులు సుధాస్వామి అథ్వర్యంలో మహిళా భక్తులు కోటి పూలతో వినాయకుని విగ్రహాన్ని విశేషంగా పూజించారు. అనంతరం భక్తుల కోలాహలం మధ్య ఆలయాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న రైవస్ కాల్వలో గణేష్ ప్రతిమను నిమజ్జనం చేశారు. అనంతరం సుధాస్వామి అథ్వర్యలో అన్నప్రసాద వితరణ కొనసాగింది.



## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయుడు దండా గోపి, బుజ్జిబాబు, శ్రీనివాసరావులకు సత్కారం

చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: చిలకలూరిపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీనియర్ పాత్రికేయుడు దండా గోపి, దార్ల బుజ్జిబాబు, పేరుబోయిన శ్రీనివాసరావులను శనివారం ఆర్యవైశ్య



కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో క్లబ్ సభ్యుల ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు అయితా ప్రసాద్ మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు దండా గోపి గత 30 సంవత్సరాలుగా తాను పనిచేసిన పత్రికల ద్వారా పట్టణంలోని అన్ని సమస్యలను ప్రభుత్వానికి, సంబందిత అధికారులకు తెలియచేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలియచేశారు. స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు, కళా సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు, పలు అంశాలను ఎప్పటికప్పుడు పత్రికలద్వారా బహిర్గతం చేసి వాటిని ప్రజా ప్రతినిధుల ద్వారా పరిష్కరింపచేస్తున్నారని అన్నారు. సిటి కేబుల్ విలేకరి దార్ల బుజ్జి క్లబ్ కోశాధికారి శనగపల్లి వెంకటేశ్వరరావు, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ డైరక్టర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, చేవూరి కృష్ణమూర్తి, పొట్టి సుబ్బారావు, వనమా కోటేశ్వరారవు, మారం చిన నాగేశ్వరరావు, శిఖాకొల్లి రామారావు, యం సుబ్బరాయుడు గుప్తా, చుక్కా విన్సెంట్‌పాల్, నాయుడు శివకుమార్, పాత్రికేయులు మురికిపూడి ప్రసాద్, ధూళిపాళ శ్రీనివాసరావు, ఆలపాటి ఆంజనేయులు, న్యాయవాది దాసరి చిట్టిబాబు తదితరులు పాల్గొని జర్నలిస్ట్‌లకు అభినందనలు తెలిపారు.

## వాసవీ ప్లాటినం క్లబ్ ఆధ్వర్యంలో పలువురు పాత్రికేయులకు ఘన సత్కారం

చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: వాసవిప్లాటినం, ఫ్యామిలిక్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వారోత్సవాలలో బాగంగా పట్టణంలో పలు దినపత్రికలు, న్యూస్ ఛానల్స్‌లో పనిచేస్తున్న పాత్రికేయులను



పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఘనంగా సత్కరించారు. సత్కారం పొందిన వారిలో దార్ల బుజ్జిబాబు, మురికిపూడి ప్రసాద్, ఆలపాటి ఆంజనేయులు, నంబూరి ప్రసాద్‌లు ఉన్నారు. క్లబ్ అధ్యక్షుడు ఆర్వపల్లి సత్యనారాయణ, వివిధ క్లబ్‌ల నాయకులు కొలిశెట్టి శివసుబ్రహ్మణ్యం, తవ్వా నాగమల్లేశ్వరరావు, శిఖాకొల్లి సుబ్బారావు, శిఖాకొల్లి భాస్కరరావు, మారం చిన నాగేశ్వరరావు, కొప్పురావూరి నాగేశ్వరరావు, చేవూరి కృష్ణమూర్తి, దామిశెట్టి నాగేంద్రం, శ్రీనివాసరావు, లక్ష్మీ, చరణ్ తదితరులు పాల్గొని పాత్రికేయులను సత్కరించారు.

## ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు

నాదెండ్ల, సెప్టెంబర్6, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని 10మంది విద్యార్థినిలకు హైదరాబాద్‌కు చెందిన ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కొక్క విద్యార్థినికి రూ



వెయ్యిరూపాయల వంతును ప్రతిభా పురస్కారాలను పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ కృష్ణనాయక్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల యొక్క సేవలు ఉపయోగించుకొని విద్యాభ్యాసంలో ముందు ఉండాలని, వారియొక్క ఆర్థిక అవసరాలకు ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్న శుభసందర్భంలో చదువులో కూడా రాణించాలని విద్యార్థులను కోరారు. ఉల్లాస్ ట్రస్‌వారికి ఈ సందర్భంగా పాఠశాల, విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## వేద పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: పట్టణంలోని వేద పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న




ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు లందరిని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప ఉపాద్యాయ దినోత్సవం గురించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితి విశేషాలను వివరించారు. అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి ఉపాద్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషనల్ హెడ్ జోసఫ్, పాఠశాల ప్రిన్సిపల్ డేనియల్, ఇన్‌చార్జి శ్రీలక్ష్మీ, పిఈటి మనోహర్, ఉపాద్యాయ, ఉపాద్యాయేతర బృందం, విద్యార్ధిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు వెల్లంపల్లి శ్రీరాములుకు సత్కారం

చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: పట్టణంలోని మెయిన్ బజార్‌లోన ఉన్న శ్రీ సీతారామస్వామి దేవస్థాన పాలకమండలి సభ్యులుగా ప్రమాణం చేసిన బిజెపి నాయకులు వెల్లంపల్లి శ్రీరాములను శనివారం బిజెపి ముఖ్య నాయకులు కలసి



సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, బిజెపి నాయకులు పొత్తూరి బ్రహ్మానందం, గోరంట్ల పిచ్చయ్య, ఆల శివకోటిరెడ్డి, చేరెడ్డి భాస్కరరెడ్డి, ఉప్పాల బాస్కరరావు, సీతారామాంజనేయులు, శ్రీరాములుకు అభినందనలు తెలియచేశారు.

## బిఆర్‌ఐజి ఉపాధ్యాయురాలు కోట వేదమణికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: బిఆర్‌ఐజి పాఠశాలలో ఎన్‌సిసి అధికారిగా విధులు నిర్వహిస్తున్న కోట వేదమణి పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలల జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కోట వేదమణిని హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గేరా నాగేశ్వరరావు, హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యేయతర బృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్‌యం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఉపాద్యాయుడు కష్టపడి విద్యార్థులకు విద్యాబోధన చేసి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవాలని కోరారు.

## విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మగతాల వెంకటేశ్వరరావు మృతి


చిలకలూరిపేట, సెప్టెంబర్6, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన విశ్రాంత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మగతాల వెంకటేశ్వరరావు శనివారం సాయంత్రం పట్టణంలోని సిఆర్‌క్లబ్ ఎదురుగా ఉన్న వారి నివాసంలో మృతి చెందారు. గత కొద్ది కాలంగా వెంకటేశ్వరరావు అనారోగ్యంతో బాదపడుతున్నాడు. ఉపాద్యాయ వృత్తిలో 30 సంవత్సరాల పాటు మండలంలోని పలు పాఠశాలలలో పనిచేస్తూ పాఠశాలల అభివృద్ధికి



వెంకటేశ్వరరావు ఎంతో కృషి చేశారు. అదేవిధంగా ఉపాద్యాయులు అసోసియేషన్‌లో కీలక పదవులలో బాద్యతలు నిర్వహిస్తూ, ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేశారు. పెన్షనర్స్ అసోసియేషన్‌లో కూడా నాయకులుగా పనిచేశారు. తన సర్వీస్‌లో 18 సంవత్సరాలు నాదెండ్ల మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాద్యాయుడిగా పనిచేశారు. ఈ తరువాత చివరిగా దండమూడి గ్రామలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేశారు. వెంకటేశ్వరావు మృతి పట్ల పలు ఉపాద్యాయ సంఘాల నాయకులు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. కాగా వెంకటేశ్వరరావు అంత్యక్రియలు ఆదివారం మద్యాహ్నం జరుగుతాయని వారి కుటుంబసభ్యులు తెలియచేశారు.

## జగ్గయ్యపేట యార్డు చైర్మన్ పదవి ఎస్‌సి మహిళకు రిజర్వేషన్ విధానంలో అమలుపర్చాలి

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఎస్‌సి మహిళకు రిజర్వేషన్ అయిన విధానంలోనే తక్షణమే అమలుపర్చేలా ప్రభుత్వ పరంగా తోడ్పాటునందించాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు శనివారం ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్‌కు వినతిపత్రం అందజేశారు.



రాజ్యాంగం కల్పించిన హక్కులను, అధికారాలను, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ యార్డు చైర్మన్ పదవి ఎస్‌సి మహిళకు అప్పగించాలని కోరారు. ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని రఘురామ్ వారికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు కోట డానియల్, మంద పిచ్చయ్య, మాతంగి దావీదు, మొండితోక విజయ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు చింతరాల గోపి, నేతలు వేమవరపు స్వామి, పెసరమల్లి రాంబాబు, అన్నెపాక పవన్, మాతంగి కిషోర్, యంద్రాతి ప్రకాష్‌రావు, పులి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## 'అధికారుల బాధ్యతారాహిత్యం..ఆరోగ్య రక్షణకు తీవ్ర విఘాతం'

తాడేపల్లి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : అధికారులు,ఉద్యోగుల బాధ్యతారాహిత్యం వలన పసి పిల్లల ఆరోగ్య రక్షణకు తీవ్ర విఘాతం కలిగిసు_ందని ఎమ్మార్పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్,న్యాయవాది,విద్యావేత్త చిలువూరు నాగరాజు మాదిగ ఆరోపించారు.చిలువూరు గ్రామ పంచాయితీ పరిధిలో చెత్తా చెదారం తీసుకెళ్ళే పారిశుధ్య వాహనం(ట్రాక్టర్)ను అంగన్వాడీ పిల్లలు ఉన్న వేళల్లో రాత్రివేళ అంగన్వాడీ కేంద్రానికి సమీపంలో ఎదురుగా నిలపడం వలన పార్కింగ్ చేయడం



వలన సదరు వాహనం నుండి వెలువడే దుర్గంధం,ఈగలు ముసరటం వలన పసిపిల్లల ఆరోగ్యానికి తీవ్ర విఘాతం ఏర్పడమే కారణంగా పక్కనున్న కమిటీ హాలు పరిసరాల్లో సాయంత్రం స్థానిక ప్రజలు కాసేపు కూర్చొవాలన్నా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉత్పన్న మవుతున్నాయి.చాలా కాలం నుండి ఈ దుస్థితి కొనసాగుతుంది.అ ంతే కాకుండా స్థానిక పారిశుధ్య కార్మికులు,సదరు వాహన చోదకుడు కావాలనే సదరు వాహనాన్ని అంగన్‌వాడీ కేంద్రానికి ఎదురుగా ట్రాక్టర్‌ను పార్కింగ్ చేసు_న్నారు.పసిబిడ్డలకు అనుకోని విధంగా ప్రాణాంతక వ్యాధులు సంక్రమించి తాత్కారణంగా ప్రాణ నష్టం సంభవిస్తే పసిపిల్లల తల్లుల కడుపుకోతకు ఎవరు బాధ్యత వహించాలి? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పారిశుద ్య వాహనాన్ని అక్కడి నుండి తొలగించాలని ఎంత చెప్పినా వినకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవరి_స్తున్న సంబంధిత అధికారులు జవాబుదారీ తనం లేకుండా రెచ్చగొట్టే విధంగా ప్రవరి _స్తూ పసిపిల్ల ఆరోగ్య భద్రత,రక్షణకు తీవ్ర విఘాతం కలుగచేసు _న్నారని నాగరాజు అన్నారు.సంబంధిత వ్యక్తులను పారిశుద ్య కార్మికులు,డ్రైవర్‌లను వెంటనేవిధుల నుండి తొలగించాలని సస్పెండ్ చేయాలని చట్ట పరిధిలో వారిని కఠినంగా శిక్షించాలని ఉన్నతాధికారులను నాగరాజు మాదిగ డిమాండ్ చేసు_న్నామన్నారు.

## కెఎల్‌యులో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు

తాడేపల్లి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : వన్ ఎర్త్ వన్ లైఫ్,కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సంయుక్తాద ్వర్యంలో వడ్డేశ్వరంలోని కెఎల్‌యు గ్రీన్ ఫీల్డ్ ప్రాంగణంలో ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిస్తూ స్థానికంగా పర్యావరణ అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. సదసు ్సకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత,ప్రతి చిన్న మార్పు పెద్ద ఫలితాలకు దారితీస్త ుందన్నారు. నదుల్లో





ఫ్యాక్టరీల వ్యర్థాలను పడేయడం వలన మానవ మనుగడకు ప్రమాదకరంగా మారుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.గుంటూరు జిల్లా అటవీశాఖ అధికారిణి ఎం.హిమ శైలజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన చుట్టూ ఉన్న పర్యావరణం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.తాడేపల్లి మండల తహసీల్దార్ డి.సీతారామయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి పేరుతో జరుగుతున్న భారీ నిర్మాణా వాతావరణం కలుషితం వలన నదులు,సముద్ర జీవరాశులు పెద్దఎతు _న చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.కెఎల్‌యు డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశారు.వన్ ఎర్త్ వన్ లైఫ్ వ్యవస్థాపకురాలు లీలాకుమారి ఏలూరి మాట్లాడుతూ ప్రస్తుతం ఆకుకూరలు,కూరగాయలు,పురుగు మందులు లేకుండా ఉత్పత్తి చేసేందుకు మిద్దె తోటలను తాము విజయవాడ వేదికగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో వర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత,వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ,ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్ వెంకట్‌రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక ్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సాక్ డైరెక్టర్ పి.సాయి విజయ్,వన్ ఎర్త్ వన్ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చివుకుల దుర్గాప్రసాద్ నియామకంపై బ్రాహ్మణ మహాసభ హర్షం

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్‌గా చివుకుల దుర్గాప్రసాద్ నియామకంపై స్థానిక బ్రాహ్మణ మహాసభ హర్షం వ్యక్తం చేసింది. మన ప్రక్కనే గల బాపట్ల(భావపురి)కి చెందిన దుర్గాప్రసాద్‌ను డైరెక్టర్‌గా నియమించడం అభినందనీయమని



బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షుడు పులిపాక సత్యసాయివరప్రసాద్(పివిఎస్ఎస్‌వి ప్రసాద్) చెప్పారు. దుర్గా ప్రసాద్ ఈ ప్రాంత వాసిగా బ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దుర్గాప్రసాద్‌కు పొన్నూరు బ్రాహ్మణ మహాసభ పూర్తి మద్దతును ప్రకటిస్తుందన్నారు. కార్పోరేషన్ ద్వారా బ్రాహ్మణులకు ఏ మేరకు న్యాయం చేయాలో, చేగలమో ఆలోచించి బ్రాహ్మణుల ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌కు పివిఎస్ఎస్‌వి ప్రసాద్‌తోపాటు బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణపవరపు రామశాస్త్రి, ఆముదాలపల్లి శేషతల్పసాయి, దేశిరాజు శ్రీనివాసరావు, దేశిరాజు బాలగంగాధర్ తిలక్, నాగలింగం హరిహరపంత్, ఎం.కృష్ణకిశోర్, కొలను మంగనాథరావు, తాడేపలి వెంకటరత్నం తదితరులు అభినందనలు తెలిపారు.

## దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

### -నేడు చంద్ర గ్రహణం సందర్భంగా దేవాలయం మూసివేత

### -అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామివారి దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల



కామేశ్వరమ్మ కోరారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడారు. దేవాలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయని వాటికి దాతల సహకారాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే దేవాదాయశాఖ నిధుల ద్వారా పురాణ కాలక్షేప మండపం నిర్మాణం జరుగుతుందన్నారు. దాతలు ముందుకు వస్తే మరో రెండు గదుల నిర్మాణం చేసుకొనేందుకు వీలుంటుందన్నారు. దాతలను ఆహ్వానిస్తున్నామన్నారు. చంద్రగ్రహం సందర్భంగా దేవాలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు మూసివేస్తున్నట్లు చెప్పారు. ఆదివారం రాత్రి జరిగే నివేదన ప్రసాద వినియోగం ఉదయం 8.30గంటలకు జరుగుతుందన్నారు. గ్రహణం అనంతరం సోమవారం ఉదయం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి అనంతరం భక్తులకు దర్శనమునకు అనుమతిస్తామన్నారు. ఈ అసౌకర్యాన్ని భక్తులు గమనించాలని కామేశ్వరమ్మ కోరారు.

## నేడు శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం మూసివేత

### -కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్



పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: దక్షిణ కాశీగా పేరుగాంచి స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయాన్ని సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12.30గంటలకు మూసివేయడం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ తెలిపారు. తిరిగి మరలా 8వ తేదీ ఉదయం దేవాలయం శుద్ధి అనంతరం భక్తులకు పునఃదర్శనం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ అసౌకర్యాన్ని భక్తులు గమనించాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు. భక్తులు, దాతల వల్లే దేవాలయాలు మరింత మనుగడ సాధిస్తాయన్నారు. దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు దాతల సహకారాన్ని కోరుతున్నట్లు కార్యనిర్వహణాధికారి చెప్పారు.

## దొప్పలపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ టీచర్లకు ఘనసత్కారం

గుంటూరు విద్య ప్రభాతవార్త: దొప్పలపూడి జెడ్పీ హెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు టీచర్ రాచకొండ విజయకుమారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడతో రెవెన్యూ కల్యాణ మండపంలో జిల్లా స్థాయి టీచర్స్ డే వేడుకల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయు రాలితో పాటు తన భర్త అయిన చిల్డ్రన్స్



స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు జి. శాంతమూర్తిని కూడా వేదికపై సత్కరించారు.

**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**
గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం డి.నెం.16-5-14 నకిరికంటి లక్ష్మీ సరస్వతి, భర్త(లేటు) రాజా రామకృష్ణరావు గారికి చెందిన 165.3/16 చ.గ ఆర్‌సిసి దాబాకి సంబంధించిన సేల్‌డీడ్ నెం.461/2002 ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్ తీసుకొనిపొన్నూరులో పలు ప్రదేశాలు సంచరించగా ఒరిజినల్ దస్తావేజులు పోయినవి దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు 9848727076.

## సమస్యలపై గవర్నర్‌కు వినతిపత్రం అందజేసిన లక్ష్మణరావు

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలని అందుకు ఉద్దేశించిన 30వ చట్టాన్ని, జీఓ నెం.114ను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్



అబ్దుల్ నజీర్‌కు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వినతిపత్రం అందజేశారు. జీవో నెం.114ప్రకారం 10,117మంది రెగ్యులరైజేషన్ చేయడానికి అర్హులుగా ఉన్నారన్నారు. వీరిలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌లో మూడువేల మందికిపైగా రెగ్యులరైజేషన్ అయ్యారన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో పనిచేసే 3,600మంది, పాలిటెక్నిక్ కళాశాల్లో 399మంది, డిగ్రీ కళాశాలల్లో 600మంది కాంట్రాక్టు అధ్యాపకులు రెగ్యులరైజేషన్ కాలేదన్నారు. వీరిని రెగ్యులరైజేషన్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 2004 సెప్టెంబరు ఒకటో తేదీ నుండి సిపిఎస్ విధానం అమలులోనికి వచ్చిందన్నారు. కానీ 2003డిఎస్సీ ఉపాధ్యాయులు, కొంతమంది ఉద్యోగులు 2004సెప్టెంబరు ఒకటో తేదీకి ముందు ఎంపిక కాబడి, సాంకేతిక కారణాల వల్ల 2004 సెప్టెంబరు 1 తర్వాత నియమితుల్యారన్నారు. వారందరూ ప్రస్తుతం సిపిఎస్ విధానంలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం మెమో నెం.57విడుదల చేసి, ఇటువంటి వారందరిని ఓపిఎస్(ఓల్డ్ పెన్షన్ స్కీము)లోకి తేవాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. 15రాష్ట్రాలు ఈ మెమోని అమలు చేశాయన్నారు. మన రాష్ట్రంలో కూడా మెమో నెం.57అమలు చేయాలని, 003డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు.

## స్మార్ట్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలి

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: స్మార్ట్‌కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. పట్టణ, మండల పరిధిలోని వార్డులు, గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. కార్డుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు



చేశారు. కార్డుదారులందరికీ నూరుశాతం కార్డులను తప్పనిసరిగా అందజేయాలన్నారు. కార్డుల పంపిణీలో అవకతవకలు, జాప్యం లేకుండా అందజేయాలన్నారు. విఆర్వోలు వారికి కేటాయించిన లాగిన్‌లో కార్డు నెంబర్ ఎంటర్ చేసి కార్డుదారుని వివరాలను నమోదు చేసి వారికి సంబంధించిన ఓటీపిని ఎంటర్ చేసి మాత్రమే కార్డులను అందజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కార్డుదారులకు కార్డులను అందజేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి కార్డులు సక్రమంగా అందుతున్నాయా...? విఆర్వోలు, ఇతర సిబ్బంది ఏవిధంగా వ్యవహరిస్తున్నారు...తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు. డీలర్లు సక్రమంగా రేషన్‌ను పంపిణీ చేస్తున్నారా...? లేదా..? కార్డుదారుల పట్ల డీలర్ల వ్యవహార శైలి ఏ విధంగా ఉందన్న వివరాలను కూడా అడిగి తెలుసుకొన్నారు.

## కాకుమాను పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



కాకుమాను ఆగస్టు 6 (ప్రభాతవార్త): స్థానిక పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి ,పెండింగ్ కేసుల వివరాలను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లో మౌళిక వసతులు ,నియంత్రణ పై అవగాహన కలిగి ఉండాలని సబ్బందికి సూచనలు చేశారు. ఈ తనిఖీ లో ఎ ఐ పృథ్వి ఏక్ నాథ్ ,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికా టారిఫ్ పెంపునకు వ్యతిరేకంగా పెదనందిపాడు లో సిపిఎం నిరసన

పెదనందిపాడు సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త).అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల దిగుమతి సరుకులపై 50 శాతం సుంకాల పెంపు నిర్ణయం తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వామపక్ష పార్టీల రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు శనివారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల కమిటీ



ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ అమెరికా నిర్ణయాల వలన రాష్ట్ర ఆక్వా, టెక్స్టైల్, గార్మెంట్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రొయ్యల ధరలు గణనీయంగా పడిపోవడంతో తీరప్రాంత రైతులు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడ్డారని, గార్మెంట్స్ మిల్లులు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న వేలాది మహిళా కార్మికుల ఉపాధి ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, కాపు వెంకట సుబ్బారావు, పసుపులేటి శేషగిరిరావు, అన్నలదాసు ఆశీర్వాదం, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి ్మ, ఆటో కార్మికులు కట్టా విజయ వర్మ, రత్నం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టరింగ్ క్యాంటమ్ కంప్యూటింగ్ పుస్తకావిష్కరణ

పెదనందిపాడు సెప్టెంబర్ 6. (ప్రభాతవార్త).ది పెదనందిపాడు కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్, కళాశాల ఎమ్.సి.ఎ శాఖాధిపతి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జి.వీర రాఘవయ్య విద్యార్థుల కొరకు వ్రాసిన మాస్టరింగ్ క్వాంటుం కంప్యూటింగ్ అనే పుస్తకాన్ని కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత అదనపు ఎ.ఎస్.పి కాళహస్తి సత్యనారాయణ, విజ్ఞాన్ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వి



అనురాధ పుస్తకాన్ని ఆవిష్కరించి పుస్తక రచయిత. డాక్టర్.జి వీర రాఘవయ్యకు అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల అందరు ఏ.ఐ సబ్జెట్ క్వాంటుం కంప్యూటింగ్ గురించి తప్పక తెలుసుకోవాలి అని, ఐ.టి సెక్టార్ లో ఏ.ఐ స్పెషలైజేషన్ చేసిన వారికీ మంచి ఉద్యోగావకాశాలు అందుబాటులో వున్నవి అని తెలిపారు. డాక్టర్. వి అనురాధ మాట్లాడుతూ, రాబోవు రోజులలో విద్యార్థులకు క్వాంటుం కంప్యూయింగ్ తమ కోర్స్ లో భాగమవుతుందని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె ప్రతాప్ కుమార్, అధ్యాపకులు ఎ శ్రీనివాసరావు, ఆఫీస్ ఇంచార్జి డి లక్ష్మీ ్మనారాయణ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అందరికి, ఈ బుక్ ని పబ్లిష్ చేసిన కాశ్మీర్ కు చెందిన క్రిసెంట్ పబ్లిషర్స్ కు రచయిత డాక్టర్ జి వీరరాఘవయ్య ప్రత్యేక ధన్యవాదలు. కృతజ్ఞతలు తెలిపారు. పెదనందిపాడు రెండు ఫోటోలు న్యూస్. యాడ్ పర్పస్ గమనించగలరు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

పెదనందిపాడు సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): మండలంలోని వరగాని ఎంపీపీ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు లోవిందు రామారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా నాయకులు చెన్నుపాటి శివ నాగేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్పర్సన్ కూరేటి భూషయ్య, గ్రామ సర్పంచ్ బొడ్డు మేరమ్మ లు హాజరయ్యారు. ఈసందర్భంగాఅతిథులు మాట్లాడుతూ భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని. సమాజంలో విలువలు నేర్పే జ్ఞాన దీపికలు గురువులని చెప్పారు. గురువులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఈ



సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పాఠశాల ఉపాధ్యాయురాలు ఎన్ సుధారాణి నీ. విశ్రాంత ఉపాధ్యాయులు అంచా రత్తయ్య, ఏక సాయిబాబు లను. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు రామారావు.ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి అరుణ ధనలక్ష్మీ ్మ లను ఘనంగా సన్మానించారు. పాఠశాలకు దాత చేబ్రోలు వెంకటశివరావు ఎనిమిది కుర్చీలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కొరివి సంతోషం.గ్రామ పెద్దలు బండారు రాంబాబు, బొడ్డు బుల్లియ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

**అశోక హైస్కూల్లో......** లైన్స్ క్లబ్ జిల్లా సభ్యులు. హై స్కూల్ కరస్పాండెంట్ సెక్రెటరీ పోపూరి లక్ష్మీ ్మనారాయణ. తనకు 50 సంవత్సరాల క్రితం చదువు చెప్పిన విశ్రాంత ఉపాధ్యాయులు అంచారత్తయ్య. కొల్ల హనుమంతరావు లను. శనివారం హైస్కూల్ ఆవరణలో గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా ఘనంగా సత్కరించారు తనకు చదువు చెప్పిన గురువులను సత్కరిస్తూ. వారి అడుగుజాడలలో నడవడం వల్లనే తాను 35 సంవత్సరాల క్రితం పెదనందిపాడు లో అశోక హై స్కూల్ ను స్థాపించి నాటినుండి నేటి వరకు నిష్టాగరిష్ట లైన్ ఉపాధ్యాయులు సహకారంతో ఎందరో



విద్యార్థులను ఉన్నత స్థాయికి పంపించామని నేటికి కూడా మా విద్యార్థులు ఎక్కడున్నా మా పాఠశాల పై వారి అపూర్వ ఆదరణలో అందిస్తున్నారని పేర్కొన్నారు. తన గురువులను తన పాఠశాలలో సత్కరించు పోవడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. పిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య మాట్లాడుతూ అశోక హై స్కూల్ కరస్పాండెంట్ పోపూరి లక్ష్మీ ్మనారాయణ తన పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం లక్ష్మీ ్మనారాయణ తన పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా వారు గౌరవంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ కమిటీ సభ్యులు నాగేశ్వరమ్మ. పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో మమతానుబంధం ఉండాలి

### -విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ విశ్వవిద్యాలయంలో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు విలువలు కూడా నేర్పించాలన్నారు. ఏ రంగంలోనూ లేని, ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్న అతి గొప్ప అవకాశం సాధ్యమైనంత మంది శిష్యులను పొందడమేనన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్థ్యాన్ని



ఎప్పటికప్పుడు మెరుగుపరచు కోవాలన్నారు. సమాజంలోనే అత్యున్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తేనన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎదిగిన తీరు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారందరికీ ఆదర్శనీయమన్నారు. కొంత మంది విద్యార్థుల చదువులో వెనుకబడినా సరే ఎందరో ప్రపంచ విజేతలుగా నిలిచారని, మేధావులుగా విలసిల్లారన్నారు. ఎవరూ చిన్నారులపై చదువు విషయంలో ఒత్తిడి చేయరాదన్నారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుడి చేతుల్లో ఉందని, భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అతడిదేనని చెప్పారు. రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ వర్తమాన సమస్యలను అధిగమించడమే కాకుండా, భవిష్యత్ తరానికి పునాది వేసే భాగ్యం ఉపాధ్యాయులుగా మనకు మాత్రమే కలిగిందన్నారు. ఇది మనమంతా ఎంతో గర్వించాల్సిన విషయమన్నారు. ఉపాధ్యాయుడుగా ఎంత శాస్త్ర సాంకేతిక రంగాల ఆధారంగా బోధన చేస్తున్నామన్నది కాకుండా, ఎంత లోతుగా మన పరిజ్ఞానాన్ని రాబోయే తరంతో పంచుకుంటున్నామో ఆలోచించాలన్నారు. వృత్తి నైపుణ్యం పెంచటము మాత్రమే విద్య కాదు. కానీ దాని ప్రధాన లక్షణం, వ్యక్తిని సృజనాత్మక విమర్శకుడిగా తయారుచేయడమన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం మన అందరికీ మన ఉన్నతమైన బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. ఎందుకంటే మనమే రాబోయే తరాన్ని సక్రమంగా విద్యావంతులను చేసే వాతావరణాన్ని సృష్టిస్తామన్నారు. అదేవిధంగా విద్యావంతుడైన వ్యక్తి ఎక్కడైనా గౌరవింపబడతాడన్నారు. విద్యే నాజమైన మిత్రుడు, సౌందర్యం, యౌవనం, సంపదని తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ పోటీల్లో గెలుపొందిన అధ్యాపక సిబ్బందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డి.విజయరాము, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కార్డుల పంపిణీ కూటమికే సాధ్యం

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: పారదర్శకంగా రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేసే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టిడిపి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు తోట ప్రసాద్ అన్నారు. పట్టణంలోని తెలగపాలెం తదితర చోట్ల కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట ప్రసాద్ మాట్లాడుతూ గత



ప్రభుత్వం రేషన్‌కార్డులపై కూడా ఫోటోలను ముద్రించి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందన్నారు. అంతేకాకుండా పేదలకు చెందాల్సిన బియ్యాన్ని రేషన్ మాఫియా చేతిలో పెట్టిందన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అధునాతన సాంకేతికతతో స్మార్ట్‌కార్డులను అందజేయాలనే ఆలోచనతో ఈ కార్డులను అందజేస్తుందన్నారు. ప్రతి ఇంటికి విఆర్వోలు, టిడిపి నాయకులు వచ్చి కార్డులను అందజేస్తారని చెప్పారు. కార్డులు ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్డులు రాలేదని దిగులు చెందవద్దన్నారు. అర్హులందరికీ కార్డులు ఇచ్చేందుకు కూడా కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: ఈ నెల 13వ తేదీ రెండవ శనివారం స్థానిక కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, స్థానిక కోర్టు పూర్తి అదనపు బాధ్యతల న్యాయమూర్తి పవన్‌కుమార్ ఏకా కోరారు. స్థానిక కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి పవన్‌కుమార్ ఏకా మాట్లాడుతూ లోక్ అదాలత్‌ల వల్ల కక్షిదారులకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. రాజీపడదగిన కేసులు, బ్యాంకు రుణాలకు సంబంధించిన కేసులు, ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. న్యాయవాదులు కూడా కక్షిదారులను చైతన్యం చేసి, ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చి రాజీ మార్గం ద్వారా పరిష్కరించే అవకాశం ఉన్నవాటిని పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్జి పవన్‌కుమార్ ఏకా కోరారు.

## ఎరువుల పంపిణీలో కూటమి ప్రభుత్వం విఫలం

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: మనకు అన్నం పెట్టే అన్నదాతకు సకాలంలో ఎరువులను అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ



కార్యాలయంలో శనివారం అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంటి మురళీకృష్ణ మాట్లాడుతూ రైతులకు ఎరువులను అందించడంలో ప్రభుత్వాధికారులు, నాయకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి పోతున్నాయన్నారు. ఎరువుల కోసం ఎక్కడ చూసిన రైతులు కిలోమీటర్ల మేర క్యూలైన్లో నిల్చోవాల్సి వస్తుందన్నారు. క్యూలో నిలుచున్నా ఎరువులు అందుతాయన్న నమ్మకం కూడా లేకుండా పోయిందన్నారు. అన్నదాతల పట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రైతుల సమస్యలపై ఈ నెల 9వ తేదీన రెవెన్యూ డివిజన్ కార్యాలయాల వద్ద శాంతియుత నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెనాలిలో జరిగే కార్యక్రమానికి మన నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ప్రభుత్వ వ్యతిరేకతను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. 9వ తేదీ నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమం ద్వారా ప్రభుత్వంలో కదలికి తేవాలన్నారు. అనంతరం అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పొన్నూరు, పెదకాకాని ఎంపిపిలు భవనం పద్మలీల, తుల్లిమిల్లి శ్రీనివాస్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, నాయకులు చింతలపూడి మురళీకృష్ణ, లంకపోతు పిచ్చిరెడ్డి, విజయలక్ష్మి, షేక్ నాజర్,బోయిన శివనాగరాజు, ఎండేటి వెంకటసుబ్బయ్య, ఆకుల వెంకటేశ్వరరావు, గేరా సంజీవ్, కొల్లి శేషిరెడ్డి, ముడియాల మల్లికార్జునరెడ్డి, మురళీమోహనరెడ్డి, అంబటి వెంకటేశ్వరరావు, మరియరాణి, రుద్రపాటి ఆదిశేషు, సుశోభిత, నల్లమోతు రవీంద్రబాబు, తాళ్ళపాలెం సర్పంచి చుండూరు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా టారిఫ్ పెంపుపై ఆందోళన

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: అమెరికా టారిప్ పెంపుపై జిల్లా వామపక్షాల పిలుపు మేరకు శనివారం పొన్నూరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ కార ్యదర్శి పుప్పాల సత్యనారాయణ, పొన్నూరు పట్టణ సిపిఐ



కార్యదర్శి ఆరేటి రామారావులు మాట్లాడుతూ ఆమెరికా అధ్యక్షుడు భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50శాతం పైగా పెంచిన నిర్ణయాన్ని రాష్ట్ర ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. రొయ్యల ధరలు పడిపోవడంతో తీర ప్రాంత రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. వేలాదిమంది కార్మికులకు ఉపాధి అవకాశాలు పోతాయన్నారు. వీసా నిబంధనలు కఠినతరం వల్ల విద్యార్థుల భవిష్యత్తు కూడా సంక్షోభంలో పడుతుందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి ఎదురు చెప్పలేని పరిస్థితి మన కేంద్ర ప్రభుత్వందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమత ్వం రక్షణ కోసం ప్రజలు నడుంబిగించాలని పులుపునిచ్చారు. షేక్ గౌస్, దేవరకొండ శ్రీనివాసు, నాగరాజు, సాంబ య్య, బాబూరావు, బుచ్చిబాబు, సుబ్బయ్య,ముక్కాల రాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విషయంలో ఆందోళన వద్దు

పొన్నూరు, సెప్టెంబరు 6,ప్రభాతవార్త: ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, ఎలాంటి అపోహలను నమ్మవద్దని సంయుక్త వ్యవసాయ సంచాలకురాలు ఎం.విజయభారతి సూచించారు. చేబ్రోలు మండలంలో పలు సొసైటీలు, షాపుల్లో యూరియాకు సంబంధించిన అంశాలపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విజయభారతి మాట్లాడుతూ ఇప్పటి వరకు చేబ్రోలు మండలంలో 1150మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇంకా అవసరమైన ఎరువులను ఎప్పటికప్పుడు



సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు ద్వారా రైతులు అవసరమైన ఎరువులను పొందవచ్చన్నారు. యూరియా లేదని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఎక్కడైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై, షాపులపై, నిర్వాహకులపై చర్యలు తీసుకొంటామన్నారు. అధిక ధరలకు ఎరువుల విక్రయాలు జరిపితే తమకు తెలియజేయాలని మండల వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని కోరారు.

## మాచర్ల దోపిడీ కేసును ఛేదించిన పల్నాడు జిల్లా పోలీసులు- ఎస్పీ వెల్లడి

నరసరావుపేట క్రైం, సెప్టెంబరు6 ప్రభాతవార్త : ఈ నెల 1వ తేదిన మాచర్లలో జరిగిన రూ.5లక్షల దోపిడీ కేసునుజిల్లా పోలీస్‌లు 5రోజులలో ఛేధించారు. వివరాలను జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో శనివారంతెలిపారు. ఈ కేసులో మొత్తం 9మందిని అరెస్ట్ చేసామని పేర్కొన్నారు. మంగళగిరిలో తాకట్టు వ్యాపారం చేసే యాజమానికి నిందితులలో ఒకరైన మహిళ తమ



ప్లానులో భాగంగా వాట్సఫ్ కాల్ చేసి తమ బంగారం మాచర్ల బ్యాంకులో తాకట్టులో ఉందని విడిపించి 62గ్రాముల బంగారం రూ.5 లక్షలకు తీసుకోవాలని కోరింది. తాకట్టు వ్యాపారం చేసే యాజమాని తన సిబ్బంది మహేష్‌ను రూ5లక్షలతో మాచర్లకు ఈ నెల 1న పంపగా మాచర్ల నుండి సాగర్ వైపు వెళ్లే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు రాగా నిందితులు బాధితునిపై దాడి చేసి సెల్‌ఫోన్‌తో పాటు రూ,5లక్షలు చోరీ చేసారు. జరిగిన సంఘటనపై పోలీస్‌లకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురజాల డిఎస్‌పి జగదీష్ ఆధ్వర్యంలో మాచర్ల పోలీస్‌లు విచారణ చేసి కేసును ఛేధించారు. వారిని ఎస్పీ కె శ్రీనివాసరావు అభినందించి వారికి నగదు అవార్డులు ప్రకటించారు.

## చదువు జీవితానికి సంస్కారం, సభ్యత, గౌరవం కల్పిస్తాయి: మున్సిపల్ ఛైర్మన్

మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: చదువు జీవితానికి గొప్ప సంస్కారం, సభ్యత, గౌరవం కల్పిస్తాయని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్‌సాహెబ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చక్రధర్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చదువు మనిషికి మూడో నేత్రం లాంటిదని, జ్ఞానాన్ని అందిస్తుందని చదువుకున్నవారు అందరికీ చదువును పంచి అందరికలో కనువిప్పు తీసుకురావాలన్నారు. మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆదర్శ ఉపాధ్యాయులుగా రాణించాలన్నారు. ప్రతి



ఉపాధ్యాయుడు జీవితానికి వెలుగు చూపే వారని ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎస్‌కే అఫ్జల్ మాట్లాడుతూ విద్య అందరికీ అందినప్పుడే నిజమైన ఉపాధ్యాయుడు, అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న మనం గర్వపడాలన్నారు. అలాగే విశ్రాంత డిప్యూటీ డీఈఓ రామకృష్ణారావు మాట్లాడుతూ వృత్తిలో నేడు కొన్ని ఒడిదొడుకులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయ వృత్తి గౌరవమైందన్నారు. కార్యక్రమానికి చక్రధర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సాయిమార్కొండారెడ్డి, అధ్యక్షత వహించగా, లయన్ చుండూరు వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖరరెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ మేడం నాగేశ్వరరావు, అల్లం కోటిరెడ్డి, మాజీ ఛైర్మన్ బత్తుల ఏడుకొండలు, కళాశాల డైరెక్టర్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ధూపాటి శ్రీనివాసరావు, ఉదయలక్ష్మి, లక్ష్మీ ప్రసన్న కుమారి, పుష్పలత, వర్ధిని కుమారి, అరుణ, షరీఫ్, నిషా, నిర్మల, రాణి, పీర్‌సాహెబ్, విజయలత, కిషోర్, మహమ్మద్, జానీ, కోటేశ్వరరావు, హానీగ్రేస్, దుర్గాదేవి, మణికుమారి, రాజ్యలక్ష్మి, కేళం ఆదినారాయణ తదితరులను ఘనంగా సన్మానించారు.

## కమిషనర్‌కు సమస్యలు విన్నవించిన సచివాలయాల సిబ్బంది

మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: మాచర్ల మున్సిపాలిటీ వార్డు సచివాలయ సిబ్బంది తమ సమస్యలను మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబుకు శనివారం విన్నవించారు. ఉన్నత చదువులు చదివి, గ్రూప్-2 స్థాయికి మించిన ఎగ్జామ్ రాసి, పాసై, ఉద్యోగం సాధించిన మాకు ప్రత్యేక మైన గౌరవం లేకుండా గత ప్రభుత్వంలో ఉన్న వలంటీర్లకంటే ఎక్కువగా పనిభారం కల్పిస్తూ, దిగజార్జి అటెండర్స్ కంటే తక్కువ చూపు చూస్తూ, మనోభావాలను,



ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వానికి తమ సమస్యలను బాధలను, శాంతియుతంగా నిరసన రూపంలో తెలియజేశారు. ఉద్యోగాలకు తగినట్లుగా జాబ్‌చార్ట్‌లు ప్రకటించాలని, సర్వేల భారం, క్లస్టర్ మాపింగ్ నుంచి తప్పించాలన్నారు. అలాగే వాట్సప్ సర్వీస్ రిజిస్ట్రేషన్ విధులు, ప్రభుత్వ ఉద్యోగులను ప్రతి ఇంటికి తిప్పే పని నుంచి తప్పించాలన్నారు. ఉద్యోగుల బాధను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి, సమస్యలు పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులు కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

## స్త్రీశక్తి పథకంతో పాటుగా కర్నూలుకు బస్సు సర్వీసు కొనసాగించాలి

మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీశక్తి పథకం అమలు సందర్భంగా గతంలో మాదిరిగా మాచర్ల నుంచి కర్నూలుకు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును కొనసాగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్సును ఏర్పాటు చేయాలని డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో ప్రయాణికులు కోరారు. దానికి



డీఎం ప్రతిసారి హెడ్ ఆఫీసు నుంచి పర్మిషన్ రాగానే బస్సు నడుపుతామని సమాధానం చెబుతున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టిసారించి కర్నూలుకు బస్సు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్సు ఏర్పాటు వల్ల పల్నాడు, ప్రకాశం, రాయలసీమ వాసులు మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులకు ప్రయోజనం ఉంటుంది. ఆర్టీసీ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, నెల్లూరు జోనల్ -3 ఛైర్మన్ సురేష్‌రెడ్డి, రవాణా ముఖ్య కార్యదర్శి కాంతిలాల్‌దండే, ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావు, ఈడీ నాగేంద్రప్రసాద్, డీపీటీఓ అజితకుమారి, డిపో మేనేజరు బత్తుల వీరాస్వామిలను ప్రయాణికులు కోరుతున్నారు.

## ఇక్కత్ హస్తకళల అభివృద్ధికి ప్రోత్సాహం: హస్తకళా అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మి





విజయపురిసౌత్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: ఇక్కత్ హస్తకళల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని విజయవాడ హస్తకళా సేవా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మి అన్నారు. శనివారం విజయపురిసౌత్ డెవలప్‌మెంట్ కమిషనర్ హ్యాండీక్రాఫ్ట్ సహకారంతో అపిట్కో ఆధ్వర్యంలో హస్తకళాకారులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మి మాట్లాడుతూ హస్తకళాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. హస్తకళాకారుల అభివృద్ధికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హస్తకళా సేవా కేంద్రం విజయవాడ పీడీ సుధీర్‌కుమార్, రిసోర్సు పర్సన్ సుహిత, హస్తకళాకారులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుధీర్‌కు పదోన్నతి



గురజాల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: గురజాల ప్రభుత్వ వైద్యశాలలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ సుధీర్ డిప్యూటీ సివిల్ సర్జన్ ప్రమోషన్‌పై మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. గురజాల ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్‌గా ఆయన చేసిన సేవలకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి తోటి వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఆక్స్‌ఫర్డ్‌లో ప్రైవేటు ఉపాధ్యాయులకు సన్మానం


మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: మాచర్ల నియోజకవర్గ అపుస్మా కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాచర్ల, వెల్దుర్తి, రెంటచింతల, దుర్గి, కారంపూడి మండలాలకు చెందిన





ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఐయిదు మండలాలకు చెందిన సీనియర్ ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్స్ అవార్డులను అందజేసి, సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల ఎంఈఓ అల్లి సురేష్ హాజరై ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రెసిడెంట్ కేవీ రమణ, సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ శ్రీనివాసరాజు, స్టేట్ జాయింట్ సెక్రెటరీ జేపీఎస్ రామకృష్ణశాస్త్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలు అందరూ ఇన్సూరెన్స్, భవిష్యనిధి ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఎంఈఓ అల్లి సురేష్ మాట్లాడుతూ విద్య అభ్యుదయానికి ఉపయోగకరంగా ఉండాలని, టీచర్లు మారుతున్న వైజ్ఞానిక ప్రగతికి అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ' పర్యటన





నరసరావుపేట, సెప్టెంబరు6 ప్రభాత వార్త : పట్టణంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పర్యటించారు. స్థానిక 24వ వార్డులో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. వార్డుల్లో ఎమ్మెల్యేతో పాటు జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి , టిడిపి నాయకులు, అధికారులు పాల్గొని పలు ప్రాంతాలను శుభ్రం చేసారు. వార్డులో ప్రధాన రహదారులు, డ్రైనేజి వ్యవస్థలు శుభ్రం చేసారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ పట్టణం తమ లక్ష్యమన్నారు. పరిశుభ్రత అధికారుల బాద్యత మాత్రమే కాదని అందిరి బాధ్యతన్నారు. ప్రజలు స్వచ్ఛంద్ర-స్వర్ణంధ్ర కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు.

**పట్టణంలో నూతన బోరింగ్ పంపుల ప్రారంభం :**

పట్టణంలోని పలు ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరింగ్ పంపులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం అధికారులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తెనపల్లి రోడ్డులోని స్టేడియం వద్ద, చంద్రబాబునాయుడు కాలనీ, ఎస్ఆర్‌కెటీ కాలనీలలో బోరింగ్ పంపులు నూతనంగా స్థానికులకుఅందుబాటులోకి తీసుకుని రావటం జరిగిందన్నారు. సియం చంద్రబాబు ప్రవేశ పెట్టిన పి-4విధానంలో స్థానిక సంస్థలు, వ్యక్తులు తమ వంతు సహకారం పేదల కాలనీలో నిర్వహించే మౌళిక వసతుల కార్యక్రమాలకు చేయూత అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## 9న వైకాపా ఆధ్వర్యంలో 'అన్నదాత పోరు'

నరసరావుపేట, సెప్టెంబరు6 ప్రభాత వార్త : వైఎస్సార్‌సిపి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో ఈ నెల9న అన్నదాత పోరు ఆందోళన జరుగుతుందని ఆ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో అనుబంధ సంఘాల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రైతు పంట



పండిస్తేనే అన్ని వర్గాలు బాగుంటాయని తెలిపారు. పల్నాడు జిల్లాలో రైతుకు అవసరమైన ఎరువులు ఇవ్వలేదన్నారు. తమ పాలనలో రాజకీయపార్టీలతో సంబంధం లేకుండా అన్ని విధాల అదుకోవటం జరిగిందన్నారు. ఇంత వరకు పంటలకు ఇన్స్యూరెన్స్ చేయలేదన్నారు. రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు 70వేల ఏకరాలకు నష్టం కల్గిన పట్టించుకోవటం లేదన్నారు. రైతు భరోసా పేరు చెప్పి రూ.5వేలు కొందరికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని తెలిపారు. కేంద్రం 2వేలు ఇస్తే వాటిని తమ ఖాతాలో వేసుకున్నారని విమర్శించారు. ఈ నెల 9న నిర్వహించే రైతు ఆందోళన కార్యక్రమానికి అన్ని పార్టీ అనుబంధల నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. తొలుత పార్టీ నాయకులు అన్నదాత పోరు ఆందోళన గోడపత్రికాలను అవిష్కరించారు.

## వాగ్దేవి జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు సత్కారం



నరసరావుపేట, సెప్టెంబరు6 ప్రభాత వార్త : వాగ్దేవి జూనియర్ కళాశాలలో టీచర్స్ డేని పురస్కరించుకుని అధ్యాపకులకు ఘనంగా సత్కారం జరిగింది. కళాశాలలో అధ్యాపకులకు ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం వారిని ఘనంగా సత్కారించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్ కపలవాయి రాజేంద్రప్రసాద్, రామ కోటేశ్వరరావు, కృష్ణారావు, అచ్యుతరావులు పాల్గొని మాట్లాడారు. మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. వారి జీవితం ఆదర్శమని పేర్కొన్నారు. అధ్యాపకులకు టీచర్స్‌డే శుభకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వినాయక పూజలు..అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు6 ప్రభాతవార్త : పట్టణంలోని టెలిఫోన్ ఎక్ఛేంజ్ వద్ద ఉన్న యంగ్‌స్టార్స్ వినాయక మండపం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుకొల్లి బ్రహ్మయ్య కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. డాక్టర్ కొల్లి కృష్ణ చైతన్యతో




పాటు కార్యక్రమ నిర్వహకులు వనమా పవన్‌కుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రతి రోజు కమిటి సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణి చేస్తున్నారని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా కమిటి కుల,మతాలకతీతంగా ప్రత్యేక వేడుకలు నిర్వహించటం అభినందనీయమన్నారు. స్వామి ఆశీస్సులతో ప్రజలు అందరూ సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా కొల్లి బ్రహ్మయ్య అకాంక్షించారు. కమిటి సభ్యులు అతిథులను కార్యక్రమంలో ఘనంగా సత్కారించారు.

## పల్నాడు వైకాపా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా విజయకుమార్



నరసరావుపేట, సెప్టెంబరు6 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా వైఎస్సార్‌సిపి సెల్ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికిచెందిన పంగులూరి విజయకుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమాకనికి సహాకారం అందించిన జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతఙ్ఞతలు తెలిపారు.అదే విధంగా జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. గతంలో తనకు పట్టణ ఎస్సీసెల్ కార్యదర్శిగా అవకాశం కల్పించారని గుర్తు చేసారు. పార్టీ ఎస్సీ సోదరుల సమస్యల పరిష్కారానికి చేసిన అనేక పోరాటాలలో తన వంతు పాత్ర గతంలో పోషించామని తెలిపారు. తనకు పార్టీ ఇచ్చిన బాధ్యతాలను శక్తి వంచన లేకుండా విజయవంతం చేస్తామని తెలిపారు. విజయకుమార్‌కు పలువురు పార్టీ నాయకులు శుభకాంక్షలు తెలిపారు.


## అటవీప్రాంతంలో ఆలయాన్ని సందర్శించిన పోలీసు అధికారులు



కారంపూడి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ శివారు నల్లమల అటవీ ప్రాంతంలోని స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని శనివారం కారంపూడి సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వాసు సందర్శించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారి శినాగిరెడ్డి సీఐ, ఎస్సైలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రతి శనివారం అన్నదానం నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, దేవాదాయ శాఖ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చినగార్లపాడులో 'స్వమిత్వ' సర్వే

కారంపూడి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: ఇల్లు కలిగిన ప్రతి యజమానికి హక్కు కల్పించడమే స్వమిత్వ పథకం లక్ష్యమని ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి అన్నారు. కారంపూడి మండల పరిధిలోని చినగార్లపాడు గ్రామంలో స్వమిత్వ సర్వేను శనివారం



స్వయంగా పర్యవేక్షించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. అక్టోబరు నాటికి పూర్తిస్థాయిలో స్వమిత్వ సర్వే పూర్తవుతుందని ఎంపీడీఓ తెలిపారు. సర్వేకొచ్చిన సిబ్బందికి ఇంటి యజమానులు తమ ఇళ్ల కొలతల వివరాలు తెలియజేయాలన్నారరు. సర్వే పూర్తయిన తర్వాత సమస్యలు ఏమైనా ఉంటే గ్రామసభల దృష్టికి తేవాలన్నారు. ఎలాంటి అభ్యంతరాలు రాకుంటే తీర్మానం చేసి వారికి హక్కుపత్రాలు అందజేస్తామన్నారు. ఈ సర్వేలో గ్రామపంచాయతీ అధికారులు, కార్యదర్శులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నూతన 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన మాచర్ల ఎమ్మెల్యే

మాచర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: ప్రజలకు మెరుగన వైద్యసేవలు అందించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం మాచర్ల





పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన 108 అంబులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అంబులెన్సుల్లో రోగులకు అందించే ప్రథమ చికిత్స పరికరాలను వైద్యులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ నేతలు, ఆసుపత్రి సూపరింటెండెంట్ కేపీ చారి, వైద్యులు, 108 సిబ్బంది పాల్గొన్నారు.

## అంగలూరు సొసైటీలో రైతులకు యూరియా పంపిణీ

ఈపూరు, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త: మండలంలోని అంగలూరు సొసైటీ కార్యాలయంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆర్.రామారావు, సొసైటీ ఛైర్‌పర్సన్ తిరుమలశెట్టి బాలయ్యలు పాల్గొని



రైతులకు పంపిణీ చేశారు. ఏవో రామారావు మాట్లాడుతూ రైతులు అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలని చెప్పారు. ఈపూరు సొసైటీలో 20 టన్నులు సిద్ధంగా ఉన్న యూరియా అక్‌నాలెడ్జ్‌మెంట్ నెంబర్ రాగానే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇనిమెళ్ళ,ముప్పాళ్ళ,కొండ్రముట్ల సొసైటీల ద్వారా కూడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఈవో కోటేశ్వరరావు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## 'వైద్యమిత్రాల సమస్యలు పరిష్కరించాలి'





వినుకొండ,సెప్టెంబర్6,ప్రభాతవార్త: పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరోగ్యభీమా పథకాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్యమిత్ర కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ యూనియన్ నాయకులు,ఉద్యోగులు స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పని చేస్తున్న 2100 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. సమాన వేతనం,ఉద్యోగ భద్రత క్యాడర్ కల్పించాలని యూనియన్ నాయకులతో ప్రభుత్వం చర్చించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి,పల్నాడు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు,నాయకులు హనుమంతరావు,హరిబాబునాయక్,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

వినుకొండ,సెప్టెంబర్6,ప్రభాతవార్త: టీచర్స్ డే పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో పట్టణంలోని జాషువా కళా ప్రాంగణం నందు నియోజకవర్గంలోని వివిధ పాఠశాలకు చెందిన 13 మంది ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు యేరువ వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ





ఎంఈవో జఫ్రుల్లా,మున్సిపల్ ఛైర్మన్ సతీమణి కౌన్సిలర్ షేక్ షకీలా పాల్గొని ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి,సన్మానించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందని చెప్పారు. సన్మాన గ్రహీతల్లో వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ టి. ప్రభాకరరావు, ఎం. రమాదేవి వెల్లటూరు,ఎం శ్రీనివాసరావు శావల్యాపురం,డి.వి రామారావు వెల్లటూరు,సిహెచ్ చంద్రశేఖర్ వినుకొండ,పి. ఖాసింబి ఏనుగుపాలెం,పీఈటీ ఆర్. రాధాకృష్ణమూర్తి వినుకొండ,విక్టోరియారాణి ఉప్పలపాడు గురుకులం,బి. హరియానాయక్ నూజెండ్ల,ఏ. సుజాత కొండ్రముట్ల తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ బాజీ, కోశాధికారి నీవన్,క్లబ్ ముఖ్యులు ఆలా శ్రీనివాసరావు,చిరుమావిళ్ళ కోటేశ్వరరావు,ముత్తినేని గిరిబాబు,మాజీ అధ్యక్ష,కార్యదర్శులు గుమ్మా శ్రీకాంత్‌రెడ్డి,గుత్తా గురునాధం,ఫౌండేషన్ డైరెక్టర్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు ట్రీగార్డులు అందజేత



వినుకొండ,సెప్టెంబర్6,ప్రభాతవార్త: స్థానిక ఎన్నెస్పీ కాలనీలోని జెడ్పి స్కూల్ ఆవరణలోని మొక్కల సంరక్షణార్థం పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ నంది నరసింహారావు 50 ట్రీ గార్డులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం సిహెచ్ వీరప్పయ్య ఆధ్వర్యంలో కౌన్సిలర్ నంది నరసింహారావు సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పీడి రాధాకృష్ణమూర్తి,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పద్మజ,ఎలీషా,రాంబాబు,ఎలిజబెత్ రాణి,మల్లయ్య,శాంతి, గోవిందునాయక్, చంద్రశేఖర్, రామాంజనేయులు,గాయత్రి,సంధ్య,కోటిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## 'ఉద్యాన పంటల రైతులు ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలి'

బొల్లాపల్లి,సెప్టెంబర్6,ప్రభాతవార్త: ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ నెల 30వ తేదిలోగా పంట వివరాలు ఈ క్రాప్ నందు నమోదు చేయించుకోవాలని ఉద్యాన అధికారి ఎస్.కె నబీరసూల్ తెలిపారు. శనివారం మండలకేంద్రమైన బొల్లాపల్లి నందు



ఈ క్రాప్ నమోదు కార్యక్రమం పరిశీలించారు. పంటలకు ప్రభుత్వం అందించే ఇన్సూరెన్స్,బ్యాంకు రుణాలు,పెట్టుబడి రాయితీ,పథకాల వర్తింపు తదితర ఈ క్రాప్ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శెట్టి,భార్గవి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

వినుకొండ,సెప్టెంబర్6,ప్రభాతవార్త: వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వినుకొండ రూరల్,నూజెండ్ల,శావల్యాపురం మండలాలల నందు ఖాళీలుగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త,అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి శనివారం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. అభ్యర్థి అర్హతలు పదో తరగతి పూర్తయి స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలి. అలాగే 1.7.2025 నాటికి 21 ఏళ్ళ వయస్సు నిండి 35ఏళ్ల లోపు వారై ఉండాలి. అర్హులైన వారు ఈ నెల 8వ తేది నుంచి 20వ తేది లోపు నిర్ణీత నమూనాలో దరఖాస్తులు పూర్తి చేసి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## శకుంతల హాస్పిటల్స్‌లో సిస్టోగాస్ట్రోస్టమీ శస్త్రచికిత్స

రొంపిచర్ల, సెప్టెంబరు6 ప్రభాతవార్త : పట్టణంలోని శకుంతల హాస్పిటల్స్‌లో 28సంవత్సరాల వయస్సు ఉన్నవ్యక్తికి వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను నిర్వహించారు. వివరాలను శనివారం హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ ఐలా శ్రీనివాస్‌తెలిపారు. శరీరంలోని క్లోమా గ్రంథివాపు తో ఆరోగ్య సమస్యతో తమ వైద్యశాలకు రోగి రావటం జరిగిందన్నారు. వారికి వచ్చిన సమస్యను ఎండోస్కోపి విధానంలో గుర్తించటం జరిగిందన్నారు. నీటి గడ్డకు వైర్ అమర్చి పొట్టపై చిన్న



రంధ్రం ఏర్పాటు చేసామన్నారు. దాని ద్వారా గడ్డను రంధ్రంలో బెలూన్ ఏర్పాటు చేసి పెద్దదిగా చేసి బైటకు తీసుకుని రావటం, చీము పూర్తిగా తీసివేయటం జరిగిందన్నారు. ఈ విధానాన్ని సిస్టోగాస్ట్రోస్టమీ అంటారని తెలిపారు. ఈ విధానంలో కోత,కుట్లు వంటి ఇబ్బందులు లేక పోవటం వలన రోగి వేగంగా కోలుకోవటం జరుగుతుందని డాక్టర్ ఐలా శ్రీనివాస్ వివరించారు.

## 'కృష్ణవేణి'లో విద్యార్థులకు అవగాహన

నకరికల్లు, సెప్టెంబరు6 ప్రభాతవార్త : పట్టణంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు హెచ్ఐవి-ఎయిడ్స్, మత్తు పదార్థల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపి రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ ,హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ సంయుక్తంగా విద్యార్థులతో కార్యక్రమం ఏర్పాటు చేసారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సతీష్‌లు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ హెచ్ఐవి-ఎయిడ్స్, డ్రగ్స్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలనికోరారు. సోషల్ మీడియాతో ఎక్కువుగా మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటు పడే పరిస్థితి ఉందన్నారు. స్వచ్ఛంద సంస్థ మేనేజర్ ఉదయరాజు మాట్లాడుతూ రెండు నెలల పాటు ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించారు.1097 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే వ్యాధుల పై పూర్తి సమాచారం తెలియచేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు మీరా, శివ, మేరీ, పిఈలు విజయ, రజని, మణికంఠ, ఫాతిమా, హమిదున్ పాల్గొన్నారు.

07-9Pg5 9_07-9Pg5.qxd 9/6/2025 10:17 PM Page 1



# కిమ్‌పై గూఢచర్యంలో నేవీసీల్స్ వైఫల్యం!



**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌పై గూఢచర్యం చేసేందుకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఓ రహస్య ప్రయత్నం దారుణంగా విఫలమైంది. 2019లో జరిగిన ఈ సీక్రెట్ ఆపరేషన్‌లో అమెరికా నేవీ సీల్స్ బృందం కొందరు ఉత్తర కొరియా పౌరులను హతమార్చి, లక్ష్యాన్ని పూర్తి చేయకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. ఈ సంచలన విషయాలను అమెరికా ఆంగ్లపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. 2019లో కిమ్‌తో అణు చర్చలు జరగడానికి ముందు ఆయన కమ్యూనికేషన్లను రహస్యంగా తెలుసుకునేందుకు ట్రంప్ యంత్రాంగం ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా కిమ్ ఫోన్ సంభాషణలను సైతం వినగలిగే ఒక ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉత్తర కొరియా భూభాగంలో అమర్చాలని భావించింది. ఈ బాధ్యతను అత్యంత నైపుణ్యం కలిగిన నేవీ సీల్ టీమ్ 6 కు అప్పగించారు. నెలల తరబడి శిక్షణ పొంది, పక్కా ప్రణాళికతో ఈ ఆపరేషన్ ప్రారంభించారు. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలించలేదు. జలాంతర్గామి నుంచి మినీ సబ్‌మెరైన్ల ద్వారా తీరానికి చేరుకున్న సీల్స్ బృందానికి ఊహించని అవాంతరాలు ఎదురయ్యాయి. మొదట వారి మినీ సబ్‌మెరైన్ల సమన్వయం దెబ్బతింది. ఆ తర్వాత, వారికి రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ లేకపోవడం పెద్ద లోపంగా మారింది. తాము ఉన్న ప్రాంతంలో ఎవరూ లేరని భావించిన వారికి ఓ చిన్న చేపల పడవ కంటపడింది. ఆ పడవలోని మత్స్యకారులు తమను గమనిస్తున్నారని, మిషన్ రహస్యం బయటపడిపోతుందని సీల్స్ బృందం ఆందోళన చెందింది. తమ ఆచూకీ బయటపడకముందే అప్రమత్తమైన సీల్స్.. ఆ మత్స్యకారులపై కాల్పులు జరిపి వారిని హతమార్చింది.

# న్యాయవ్యవస్థలోకి 'రోబోజడ్జి'లు!

## నరేంద్రమోడీ ప్రభుత్వం వినూత్న నిర్ణయం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** దేశంలోని న్యాయ వ్యవస్థలో పేరుకుపోయిన కోట్ల కొద్దీ కేసులకు పరిష్కారం చూపే దిశగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. చిన్నపాటి నేరాలు, భూ వివాదాలు వంటి సాధారణ కేసుల్లో తీర్పులను వేగవంతం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ప్రవేశపెట్టనుంది. రోబో జడ్జిలుగా పిలుస్తున్న ఈ కొత్త విధానం, భారత న్యాయ వ్యవస్థ రూపురేఖలనే మార్చే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. రోబో జడ్జి అంటే న్యాయమూర్తి స్థానంలో ఒక రోబో కూర్చుని తీర్పులు చెప్పడం కాదు. కేసులకు సంబంధించిన సమాచారం, పాత రికార్డులు, గతంలో వెలువడిన తీర్పులు వంటి వాటిని ఏఐ టెక్నాలజీ వేగంగా విశ్లేషిస్తుంది. ఈ సమాచారం ఆధారంగా న్యాయమూర్తులు త్వరితగతిన ఒక నిర్ణయానికి రావడానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా ట్రాఫిక్ ఉల్లంఘనలు, చిన్నపాటి దొంగతనాలు, భూ తగాదాలు వంటి కేసుల విచారణలో ఈ విధానాన్ని ఉపయోగించనున్నారు. దీని ప్రధాన ఉద్దేశం మానవ న్యాయమూర్తులను తొలగించడం కాదు, వారికి సహాయకారిగా ఉంటూ న్యాయ ప్రక్రియను వేగవంతం చేయడమే. విదేశాల్లో జడ్జిలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారుకూడా. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. జిల్లా, సెషన్స్ కోర్టుల న్యాయమూర్తులకు ఏఐ వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు బృందాలుగా సుమారు 70 నుంచి 80 మంది ఐసీటీ (సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ) అధికారులు, న్యాయమూర్తులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారు.

ఎస్టోనియా, చైనా వంటి దేశాల్లో విజయవంతమైన ఏఐ నమూనాలను అధ్యయనం చేసి, మన దేశ న్యాయ వ్యవస్థకు అనుగుణంగా ఒక స్వదేశీ వ్యవస్థను నిర్మించడం ఈ శిక్షణ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ) పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం దేశంలోని దిగువ కోర్టుల్లో సుమారు 3.6 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ భారాన్ని తగ్గించేందుకు ఏఐ టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. పైలట్ ప్రాజెక్టులు చేపట్టిన ఢిల్లీ, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో కేసుల విచారణ సమయం 30 శాతం వరకు మెరుగుపడినట్లు న్యాయశాఖ అధ్యయనంలో తేలింది. అదేవిధంగా, ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థలు వాడిన కోర్టుల్లో రెండేళ్లలో పెండింగ్ కేసులు 15నుంచి 20 శాతం తగ్గినట్టు నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ) నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచం టెక్నాలజీ వైపు పరుగులు పెడుతున్నప్పుడు మనం వెనుకబడి ఉండలేమని, న్యాయ వ్యవస్థలో ఏఐ ప్రవేశం అనివార్యమని ఓ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో రోబో జడ్జి అనేది కేవలం ఒక ఆలోచనగా కాకుండా, భారత న్యాయస్థానాల్లో వాస్తవరూపం దాల్చనుంది.

# హనీమూన్ హత్యకేసులో పురోగతి

## 790 పేజీల చార్జిషీటు దాఖలుచేసిన మేఘాలయ పోలీసులు



**భోపాల్, సెప్టెంబర్ 6:**భర్తను మధ్యప్రదేశ్ నుంచి హనీమూన్‌పేరుతో మేఘాలయకు తీసుకెళ్లి హత్య చేయించిన కేసు దర్యాప్తు కోసం మేఘాలయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. మొత్తం 790 పేజీల చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. ఈ చార్జిషీట్‌లో హతుడి భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుశ్వాహ్ సహా ఐదుగురు నిందితులపై పోలీసులు అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆ ఐదుగురు నిందితులు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో మరిన్ని ఫోరెన్సిక్ రిపోర్టులు అందిన తర్వాత మరో ముగ్గురు సహ నిందితులపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు సిట్ వెల్లడించింది. సోనమ్‌ను ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉంది. హత్య అనంతరం 17 రోజులపాటు సోనమ్ దాగివున్న భవన యజమానిని కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. ఈ ఛార్జిషీట్‌ను పరిశీలించిన తర్వాత కోర్టు ఈ కేసులో తదుపరి విచారణ జరపనుంది. కాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. ఈ ఏడాది మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరిగింది. ప్రియుడి కోసం భర్త హత్యకు ప్లాన్ చేసిన సోనమ్ రఘువంశీ మే 20న హనీమూన్ పేరుతో భర్తను మేఘాలయకు తీసుకెళ్లింది. అక్కడ మే 22న రాజా రఘువంశీని ప్రియుడి స్నేహితులతో హత్య చేయించింది. తర్వాత నిందితులు ఇండోర్ వచ్చి ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లారు. సోనమ్‌ను ఆమె ప్రియుడు కుశ్వాహ్ ఓ అద్దె ఇంట్లో ఉంచాడు. హనీమూన్‌కు వెళ్లిన కొడుకు, కోడలు తిరిగి రాకపోవడంతో రఘువంశీ కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ క్రమంలోనే అదృశ్యమైన 11 రోజుల తర్వాత అంటే జూన్ 1న సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలోగల లోతైన లోయలో పోలీసులు రాజారఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా ఉన్నట్టుండి జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ఎవరో తన కిడ్నాప్ చేసి ఘాజీపూర్‌లో వదిలివెళ్లినట్లు నాటకం ఆడింది. కానీ పోలీసులు అప్పటికే తమకు లభించిన ఆధారాల ఆధారంగా తమదైన శైలిలో ప్రశ్నించడంతో నేరం ఒప్పుకుంది. ప్రియుడితో కలిసి తానే తన భర్తను హత్య చేయించినట్లు చెప్పింది.

# డిస్కౌంట్ ఆఫర్‌లో సిఎం సిద్దరామయ్య

## ట్రాఫిక్ జరిమానాలు చెల్లింపు

**బెంగళూరు, సెప్టెంబరు 6:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తాను ప్రయాణించే వాహనంపై ఉన్న పెండింగ్ చలానాలను రాయితీతో చెల్లించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు ఊరటనిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఇటీవల 50 శాతం రాయితీ పథకాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఈ పథకాన్ని ఉపయోగించుకుని జరిమానా చెల్లించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయాణించే వాహనంపై మొత్తం ఏడు ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదయ్యాయి. వాటిలో సీటు బెల్టు ధరించనందుకు ఆరుసార్లు, అతివేగం కారణంగా ఒకసారి చలానా విధించారు. అయితే, ముఖ్యమంత్రి వాహనానికి జరిమానా ఉన్నప్పటికీ చెల్లించలేదంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చ జరిగింది. దీనితో ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది స్పందించి, రాయితీ పథకం ద్వారా చలానా చెల్లించారు. రాయితీ మినహాయించి రూ. 8,750 చెల్లించారు. ట్రాఫిక్ చలానాల రాయితీ పథకాన్ని ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 19 వరకు ప్రభుత్వం ప్రకటించింది. జరిమానాకు గురైన వాహనదారులు 50 శాతం చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని మాఫీ చేస్తామని తెలిపింది.

# భారత్‌లో పెరుగుతున్న వృద్ధతరం

## - పడిపోతున్న పునరుత్పత్తిరేటు - తక్షణ కార్యాచరణ చేపట్టాలని నిపుణుల హెచ్చరికలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఆసియాలోనే అగ్రరాజ్యం అయిన చైనాలో వృద్ధజనాభా పెరుగుతుండటంపై ఆదేశం ఆందోళన వ్యక్తంచేస్తున్నట్లుగానే మన దేశ జనాభాలోకూడా వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఇందుకోసమే ఇపుడు ప్రతి కుటుంబంలోను నవ దంపతులు కనీసం ముగ్గురుపిల్లల్ని కనాలని రాష్ట్రాల ముఖ్య మంత్రులుసైతం ఇపుడు బహిరంగంగానే ప్రోత్సహిస్తున్నారు. కొన్ని ప్రభుత్వాలయితే ఇక్రిమెంట్లు, పారితోషికాలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. అర్థగణాంకశాఖ వివరాలను పరికిస్తే ప్రతి పది మందిలో ఒకరు 60 ఏళ్ల పైబడిన వారు ఉన్నారు. నమూనా నమోదు సిస్టం 2023 నివేదిక ఇటీవల ఆ గణాంకాలను వెల్లడించింది. పడిపోతున్న జననాల రేటు, పెరుగుతున్న ఆయుర్దాయంతో వయోవృద్ధ భారతంగా దేశం మారుతోందని నిపుణులు చెబుతున్నారు. వయోధికుల ఆరోగ్య సంరక్షణ, పింఛన్లు, సామాజిక భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదిక ప్రకారం దేశ జనాభాలో ప్రస్తుతం 60 ఏళ్లు పైబడ్డ వృద్ధులు 9.7 శాతంగా ఉన్నారు. 2011లో అది 8.6గా మాత్రమే ఉంది. 65 ఏళ్లు పైబడ్డ వారిలో పెరుగుదల 6.4 శాతంగా నమోదైంది. 60 ఏళ్లు పైబడిన వయోధికుల జనాభాలో కేరళ 15 శాతంతో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉంది. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు, హిమాచల్, పంజాబ్, మహారాష్ట్ర వృద్ధుల జనాభా జాతీయ సగటు 9.7% కంటే ఎక్కువ ఉంది. ఇక బీహార్, మధ్యప్రదేశ్, యూపీ, జార్ఖండ్ రాష్ట్రాల్లో వయోధికుల జనాభా 8 లోపే ఉంది. అంటే ఈ రాష్ట్రాల్లో జనాభా వృద్ధి బాగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాల్లో జనాభా తగ్గుముఖం పట్టింది. వృద్ధుల జనాభా పెరుగుదలకు రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, మొత్తం పునరుత్పత్తి రేటు జనాభా భర్తీ స్థాయి 2.1 కంటే తగ్గి పోవడం, ఆయుష్షు పురుషులకు 68.5 ఏళ్లకు, మహిళలకు 72.5 ఏళ్లకు పెరగడం. పునరుత్పత్తిరేటు తగ్గడం వల్ల జనాభాలో పిల్లల సంఖ్య తగ్గిపోతోంది. ఆయుర్దాయం పెరగడం వల్ల వృద్ధుల జనాభా పెరుగుతూపోతోంది. దేశంలో తక్కువ మంది ప్రజలు మాత్రమే శ్రామిక శక్తిగా ఉంటారు. యువత ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయి. వృద్ధ జనాభా ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో శ్రామిక శక్తి తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. సంప్రదాయ ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. వృద్ధులు ఒంటరిగా మిగిలిపోయి ప్రభుత్వం పైనో, సేవా సంస్థలపైనో ఆధారపడాల్సి వస్తోంది. ఇప్పటికీ దేశంలో యువ జనాభా ఎక్కువగానే ఉన్నా వృద్ధ జనాభాలో పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల ఓ హెచ్చరికగా నిపుణులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వృద్ధుల జనాభా అధికంగా ఉన్న చైనా, జపాన్, యూరప్ దేశాల సరసన భారత్ కూడా చేరడానికి ఎంతో సమయం పట్టదు. వృద్ధులకు సదుపాయాలు కల్పిస్తూనే, యువ జనాభా పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆరోగ్య రంగ నిపుణులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.


# స్నేహితుడిపై పగతీర్చుకోడానికే బాంబు బెదరింపులు చేసా!

## ముంబయి ఆర్డీఎక్స్, మానవబాంబుల బెదరింపుల వ్యక్తి అరెస్ట్

**ముంబయి, సెప్టెంబరు 6:** దేశ ఆర్థిక రాజధాని ముంబైకి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. ముంబై నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబై పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ఈ బెదిరింపు మెయిల్ రావడంతో ముంబై పోలీసులు హై అలర్ట్ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్వినీ కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు ఈ బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందిన వారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు.

# అన్నాడిఎంకె సీనియర్‌నేత సెంగొట్టియన్‌పై క్రమశిక్షణ వేటు!



**మదురై, సెప్టెంబరు 6:** అన్నాడీఎంకేలో విభేదాలు ముదిరాయి. పార్టీ సీనియర్ నేత, శాసనసభ్యుడు కేఏ సెంగొట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి శనివారంనాడు తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వచ్చాయి. సెంగొట్టియన్ ప్రస్తుతం ఈరోడ్ సబర్బన్ వెస్ట్ డిస్ట్రిక్‌కు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ, జిల్లా సెక్రటరీగా ఉన్నారు. పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులతో దిండిగల్‌లోని ఓ హోటల్‌లో పళనిస్వామి శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సెంగొట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. పళనిస్వామిని కలిసిన వారిలో మాజీ మంత్రులు దిండిగల్ శ్రీనివాసన్, నాథం విశ్వనాథన్, కేపీ మునుసామి, ఎస్‌పీ వేలుమణి, కామరాజ్, ఓసీ మణియన్, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు. అన్నాడీఎంకే అధిష్ఠానవర్గం పార్టీ పదవుల నుంచి తనను తప్పించడంపై సెంగొట్టియన్ సంతోషం వ్యక్తం చేసారు. ఐ యామ్ హ్యాపీ అని చెప్పారు. వీకే శశికళ, ఓ పన్నీర్ సెల్వం, టీటీవీ దినకరన్‌తో సహా బహిష్కృత నేతలందరినీ తిరిగి పార్టీలోకి తీసుకోవాలని సెంగొట్టియన్ డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే ఈ చర్య తప్పనిసరని ముందురోజుమీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత కూడా పార్టీ సీనియర్ నేతలు ఈపీఎస్‌ను కలిసి పార్టీని వీడిన వారిని వెనక్కి తీసుకురావాలని కోరామని, అయినప్పటికీ తమ సలహాను ఈపీఎస్ ఖాతరు చేయలేదని అన్నారు. ఐక్య అన్నాడీఎంకే కోసం తాను కృషి చేస్తున్నానని, 2016 నుంచి ఏ ఎన్నికలు తమకు అనుకూలంగా రాలేదని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుని ఉంటే తమకు 30 సీట్లు వచ్చేవని అన్నారు. బహిష్కృత నేతలను తిరిగి పార్టీలోకి తీసుకుంటేనే అన్నాడీఎంకే ఈసారి ఎన్నికల్లో గెలుస్తుందని కుండబద్ధలు కొట్టారు.

# సంక్షిప్తంగా..

## అక్టోబర్ 5 వరకు ముంబయిలో డ్రోన్లపై నిషేధం



**ముంబయి, సెప్టెంబర్ 6:** వినాయక నిమజ్జనాలు కొనసాగుతున్న వేళ ముంబయి పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. భద్రతా పరమైన ఆందోళన కారణంగా ముంబయి వీధుల్లో డ్రోన్లు, పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్‌తో నడిచే మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హాట్ ఎయిర్‌బెలూన్లు ఎగుర వేయడంపై నిషేధం విధించారు. సెప్టెంబర్6 నుంచి అక్టోబర్ 5 వరకు మొత్తం 30 రోజులు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయని అధికారులు వెల్లడించారు. వినాయక నిమజ్జనాలు కొనసాగుతుండడం, త్వరలో దసరా నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 6న నిమజ్జనం సందర్భంగా నగరంలో భారీ జనసమూహం ఉంటుందని అంచనావేశారు. దీంతో నగరంలో శాంతి భద్రతలను రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేసినట్లు తెలిపారు. డ్రోన్లు, పారాగ్లైడర్లు వంటి ఎగిరే వస్తువుల ద్వారా ఎలాంటి విధ్వంసం జరగకుండా ఈ ఆంక్షలు విధించామన్నారు.

## ట్రంప్, మోడీల మధ్య బలమైన మైత్రీబంధం: జైశంకర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత్‌అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, ఇరువురు అగ్రనేతల స్నేహబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికాతో మన భాగస్వామ్యానికి ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధానికి ఎప్పుడూ మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అమెరికాతో చర్చలు నిరంతరం కొనసాగుతాయని, ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని జైశంకర్ పేర్కొన్నారు. ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోడీని తన మిత్రుడు , గొప్ప ప్రధాని అని ప్రశంసించారు. దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు.

## ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో న్యూడ్‌గ్యాంగ్..



లక్నో, సెప్టెంబర్ 6: ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో న్యూడ్‌గ్యాంగ్ హల్‌చల్ చేస్తుండడంతో అక్కడి ప్రజలు హడలెత్తిపోతున్నారు. కొద్దిరోజులుగా మేరఠ్‌లోని పలు గ్రామాల్లోకి కొందరు పురుషులు నగ్నంగా వచ్చి మహిళలను నిర్జన ప్రాంతాలకు ఈడ్చుకెళుతున్నట్లు అక్కడి వారు తెలిపారు. ఇప్పటికీ నాలుగుసార్లు ఆ ముఠా మహిళలపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల మేరఠ్‌లోని భారాలా గ్రామంలో ఓ మహిళ ఒంటరిగా ఆఫీస్‌కు వెళుతున్న సమయంలో నిర్జన ప్రదేశంలో న్యూడ్‌గ్యాంగ్ ఆమెను పొలంలోకి లాగడానికి యత్నించినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధిత మహిళ కేకలు వేయడంతో వారు అక్కడి నుంచి పారిపోయారన్నారు. స్థానికంగా వారి కోసం గాలించినా ఎవరూ కనిపించలేదని అన్నారు. అయితే తనను లాక్కెళ్లడానికి యత్నించిన వ్యక్తులు ఎటు వంటి దుస్తులు ధరించలేదని బాధిత మహిళ పేర్కొంది.

## ఇమ్రాన్ సోదరిపై కోడిగుడ్డు విసిరిన సొంతపార్టీనేత



**రావల్పిండి, సెప్టెంబరు 6:** పాకిస్థాన్ రాజకీయాల్లో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖానుమ్‌పై సొంత పార్టీకి చెందిన ఓ మహిళ కోడిగుడ్డుతో దాడి చేయడం సంచలనంగా మారింది. రావల్పిండిలోని ఆడియాలా జైలు వెలుపల ఈ సంఘటన జరిగింది. తో షాఖానా కేసుకు సంబంధించి ఆడియాలా జైలు లో జరుగుతున్న విచారణకు అలీమా ఖానుమ్ హాజరయ్యారు. విచారణ ముగిసిన అనంతరం ఆమె జైలు బయట మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్నారు. అదేసమయంలో, జనంలోంచి వచ్చిన ఓ మహిళ ఆమెపైకి కోడిగుడ్డు విసిరింది. ఈ పరిణామంతో అక్కడున్న వారంతా షాక్‌కు గురయ్యారు.దాడి జరిగిన వెంటనే అలీమా పక్కనే ఉన్న ఓ మహిళ ఎవరు ఈ పని చేసిందంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, అలీమా ఖానుమ్ మాత్రం ఎంతో సంయమనంతో స్పందించారు.

# ఆపరేషన్ సిందూర్ 3 రోజులే కాదు..

## ఆర్మీ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 6:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7న చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కేవలం మూడు రోజుల్లో ముగిసిపోలేదని, చాలా కాలం పాటు కొనసాగిందని ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సంచలన ప్రకటనచేసారు. ఆయన స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మే 10 నాటికి ఆపరేషన్ ముగిసిందని మీరు అనుకోవచ్చు. కానీ అది నిజం కాదు. ఆ తర్వాత కూడా ఇది చాలా కాలం పాటు కొనసాగింది. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. దీనికి మించి మరిన్ని వివరాలు ఇక్కడ పంచుకోవడం కష్టమని జనరల్ ద్వివేది వివరించారు. నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం ఇంకా అంతం కాలేదని, చొరబాట్ల ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ప్రభావంపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం ఆగిపోయిందా నాకైతే అలా అనిపించడం లేదు. ఎంతమంది ఉగ్రవాదులు హతమయ్యారో, ఎంతమంది తప్పించుకున్నారో మనందరికీ తెలుసని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ యుద్ధ వ్యూహాల్లో భాగంగా సైన్యంలో థియేటరైజేషన్ (త్రివిధ దళాల ఏకీకరణ) కచ్చితంగా జరిగి తీరుతుందని జనరల్ ద్వివేది స్పష్టం చేశారు. థియేటరైజేషన్ ఈరోజో, రేపో జరగడం ఖాయం. ఎంత సమయం పడుతుందన్నదే ప్రశ్న. ఆధునిక యుద్ధాల్లో సైన్యంతో పాటు సివిల్, సైబర్ వంటి ఎన్నో విభాగాలు పనిచేయాల్సి ఉంటుంది. వీటన్నింటినీ సమన్వయం చేయాలంటే ఏకీకృత కమాండ్ తప్పనిసరని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ప్రభుత్వం డ్రోన్లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడాన్ని ఆయన స్వాగతించారు. ఈ నిర్ణయం సైనిక ఆధునీకీకరణకు ఎంతో దోహదపడుతుందని, దీనివల్ల పెద్ద ఎత్తున డ్రోన్లను కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.

ఈ సంస్కరణలతో డిఫెన్స్ కారిడార్లు బలపడతాయని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ), స్టార్టప్‌లకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ సింగ్ అమర్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో త్రివిధ దళాలు, ఇతర ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం కనిపించిందని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన యువ అధికారులకు పిలుపునిచ్చారు.



# బ్రిటన్ హోంమంత్రిగా షబానా మహమూద్

**లండన్, సెప్టెంబరు 6:** బ్రిటన్ రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ హోం మంత్రి (హోం సెక్రటరీ) పదవిని తొలిసారిగా ఒక ముస్లిం మహిళ చేపట్టారు. పాకిస్థాన్ మూలాలున్న షబానా మహమూద్‌కు ప్రధాని కీర్ స్టార్మర్ హోంశాఖ బాధ్యతలు అప్పగించారు. ప్రధాని తన మంత్రివర్గంలో చేపట్టిన పునర్వ్యవస్థీకరణలో భాగంగా షబానాను ఈ పదవిలో నియమించారు. ఏంజెలా రేనర్ రాజీనామా అనంతరం య్వెట్ కూపర్ స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకంతో దేశ అంతర్గత భద్రత, వలస విధానాలు, పోలీసింగ్ వంటి అత్యంత కీలకమైన విభాగాలు షబానా పర్యవేక్షణలోకి వస్తాయి. ప్రస్తుతం దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో ఆమె నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎవరీ షబానా మహమూద్ తల్లిదండ్రులు పాకిస్థాన్ నుంచి బ్రిటన్‌కు వలస వచ్చారు.

# దుర్గమ్మ ఆలయంలో కమిషనర్ ఆకస్మిక పర్యటన



హైకోర్టు న్యాయమూర్తి కి దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆయన నూతన అన్నదాన భవనం, కనకదుర్గానగర్లోని రోడ్డు నిర్మాణం పరిశీలించి పనుల స్థితిగతులు తెలుసుకున్నారు. దసరా ఉత్సవాలకోసం త్వరితంగా ఈ పనులు పూర్తి చేయాలన్నారు. దుర్గమ్మవారి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ కార్యక్రమం పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం 5.55లకు శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ప్రారంభిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారి ఆయం ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3.30 గంటలకు మూసివేసి, సోమవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ పూర్తయిన తరువాత ఉదయం 8.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలకోసం నూతనంగా నిర్మాణంలో వున్న పోటు భవనంలో దసరా ఉత్సవాల్లో అన్నప్రసాదాల తయారీ, లడ్డూ తయారీ చేయడానికి కావాల్సిన వంట ప్రారంభించేందుకు శనివారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ రెండు ప్రాంతాల్లో పూజలు నిర్వహించిన అనంతరం ఇఓ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భక్తులకు నిరంతరం ప్రసాదాలు అందించడానికి ఈ రెండు ప్రాంగణాలు ఉపయోగపడతాయని, భక్తులకు సౌలభ్యం కోసం ఉచితంగా అల్పాహారం అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాలు, మూలా నక్షత్రం, విజయదశమి రోజుల్లో చిన్న లడ్డూ పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. కార్యక్రమంలో స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్ రంగారావు, ఆఆ కోటేశ్వరరావు, రాంబాబు, ఏఇఓలు శ్రీనివాస్, వెంకటరెడ్డి, రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలోని యాగశాలను, శివాలయం ప్రాంతంలో ఇఓ కెవి శీనా నాయక్ శనివారం పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆలయ స్థానాచార్యులు వి శివప్రసాద్ శర్మ, దాత ఎస్ నరసింహారావు, ఇఇ కోటేశ్వరరావులతో పరిశీలించి వారి అభిప్రాయాలు తెలుసుకుని ఆ మేరకు ఆలయ మాస్టర్ ప్లాన్‌లో మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టటానికి చర్యలు నిర్ణయించారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు రాబోయే దసరా ఉత్సవాల్లో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా దర్శించుకోడానికి వీలుగా ఇఓ ఆదేశాల మేరకు శనివారం క్యూలైన్లలో మ్యాట్లు ఏర్పాటు చేశారు. దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి వై లక్ష్మణరావు దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోను ఇవో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రైతులు వర్షపు నీటిని సంరక్షించుకోవాలి

## ఐఐటి ఇంజనీర్ చైతన్య



తిరుపతి ఐఐటిలో నీటి నిల్వ పాండ్స్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** మానవ మనుగడకు నీటి సంరక్షణ ఎంతో అవసరమని తిరుపతి ఐఐటి ఇఇ చైతన్య అన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ నేడు తమ బిడ్డలకు ఆస్తులకంటే నీటి నిల్వలు అవసరం గురించి వివరించాలని తెలిపారు.ఈ నేపథ్యంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐఐటి పరిధిలో కొలనులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రాబోవు రో జుల్లో నీటి కై తిప్పలు పడే ప్రమాదం పొంచి ఉందని దానిని గుర్తించాలని ఆయన అభిప్రాయపడ్డారు. నేటి జీవన విధానంలో అన్నింటికంటే ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నది మంచినీరు అని వివరించారు.రానున్న రోజుల్లో మంచినీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మకమైన ఐఐటి ఆవరణలో నీటి సంరక్షణకు స్థిరమైన అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను చైతన్య వివరించారు.నేడు వేగంగా నీటి అవసరాలు పెరుగుతున్నాయన్నారు. నీటి కొరత సవాలుగా మారనుందన్నారు. సహజ భూభాగంలో నీటి పరిరక్షణకు ప్రత్యేక అవకాశాలను కల్పిస్తుందన్నారు. 70మీటర్ల ఎత్తులో 548 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాంపస్ పడమర వైపు కొండల నుంచి వచ్చే వర్షపు నీరు నిల్వకు ప్రత్యేకప్రణాళికలు రూపొందించినట్లు చైతన్య వివరించారు. ఇక్కడ నీటిని వృధా కాకుండా ప్రత్యేక స్పాన్స్ ద్వారా తూర్పు వైపున ఉన్న చెరువులకు మళ్ళించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి ఐఐటి పరిసరాల్లో ప్రతి ఏడాది భారీ వర్షాలు కురుస్తున్నాయి. కానీ ఈ నీరు దిగువకు వెళుతున్నాయి.సముద్రం పాలౌతున్నట్లు గుర్తించి ఒరెండు కొత్త చెరువులను నిర్మించుటకు చర్యలు తీసుకుంటున్నామని చైతన్య వివరించారు. రూ.8.37 కోట్లు లీటర్ల నీటి అంచనాలతో చెరువులను నిర్మించి నీటిని నిల్వ చేయటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.దీని ముఖ్య ఉద్దేశ్యం పది ఎకరాల విస్తీర్ణంలో చెరువులను నిర్మించనున్నట్లు తెలిపారు.ఈనీటి నిల్వ చేయటానికి ప్రత్యేక బోట్లు ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకొనుటకు చర్యలు తీసుకుంటున్నామని చైతన్య తెలిపారు. ఇక్కడ పాండ్స్ ఏర్పాటుతో స్టోన్ మరియు ప్రాదేశిక వనరులను కాపాడితే భూగర్భ నిల్వలు పెరుగుతాయని చైతన్య వివరించారు. ఇక్కడున్న క్యాంపస్‌కు నీటిని అందించుటకు నిల్వ చేసుకొనుటకు స్కద విధానాన్ని ప్రవేశ పెట్టబోతున్నట్లు వివరించారు.దీనివల్ల ప్రతి చోట వినియోగమౌతున్న నీటి పరిమాణాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చునన్నారు.లీకేజీలు తగ్గి నీటి వినియోగం మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు.



# మెడికల్ కాలేజీలు ప్రైవేటు నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి

## బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం

**పుంగనూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని కూటమి తీసుకున్న నిర్ణయంపై బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ భగ్గుమన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ నిధులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. రాష్ట్రంలో తామే వైద్య విద్యను ప్రోత్సహిస్తున్నామని వైసిపి సొంత డబ్బా కొట్టుకుందే తప్ప నిధులను మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కు చిత్తశుద్ధి ఉండి ఉంటే అధికారంలో ఉన్నప్పుడే నిధులను మంజూరు చేసి మెడికల్ కాలేజీల నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. జగన్ అధికారంలోకి రాకముందు 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా ఆయన అధికారంలోకి వచ్చాక 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి పూనుకున్నారని, వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే అవి పూర్తి కాలేదన్నారు. చివరకు జగన్ హయాంలో ఆరోగ్య శ్రీ బిల్లులు కూడా పెండింగ్ లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటు పరం చేయడంతో పాటు ప్రజారోగ్యాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. జగన్ హయాంలో నిర్మించతలపెట్టిన 17 మెడికల్ కాలేజీల్లో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. వైద్య విద్యను ప్రైవేటు పరం చేస్తే ఫీజులు గణనీయంగా పెరుగుతుయాన్నారు. ప్రైవేటు సంస్థలు లాభాపేక్షతో పనిచేస్తాయన్నారు. దీని వల్ల నిరుపేద విద్యార్థులకు అవకాశాలు తగ్గుతాయని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రం నుంచి చాలా మండి నిరుపేద విద్యార్థులు నీట్ లో సీట్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకప్పుడు 2,360 సీట్లు ఉంటే ఈ కొత్త కాలేజీల వల్ల ఆ సంఖ్య 4910 కి పెరుగుతుందని దానివల్ల మరో 2500 విద్యార్థులకు మేలు జరుగుతుందున్నారు. అయితే మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ఇవ్వడం వల్ల చాలా మంది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు.

# రైల్వే స్టేషన్లలో పోలీసుల తనిఖీలు

## - 17.6 కిలోల గంజాయి పట్టివేత



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని చీరాల, ఒంగోలు, నెల్లూరు రైల్వే స్టేషన్లలో రైల్వే పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రైళ్లలో ప్రయాణిస్తూ గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 17.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలకు సంబంధించిన వివరాలను నెల్లూరు రైల్వే డిఎస్పి మురళీకృష్ణ శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి తదితర మత్తు పదార్థాలను రైళ్లలో రవాణా చేసే వారిపై రైల్వే పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో నెల్లూరు రైల్వే సీఐ సుధాకర్ రావు తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఆరు కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఒంగోలు రైల్వే స్టేషన్ లో పూరి తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న చెన్నై సాలిగ్రామ్ ప్రాంతానికి చెందిన ప్రేమ్ చంద్, అదే ప్రాంతానికి చెందిన మనీ దూబేలను అదుపులోనికి తీసుకుని విచారించగా, వారి వద్ద 7.6 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా చీరాల రైల్వే స్టేషన్లో చేపట్టిన తనిఖీల్లో కేరళ రాష్ట్రం అలపుజ ప్రాంతానికి చెందిన పి ఇబ్రహీం అనే వ్యక్తిని లోకి తీసుకొని అతని వద్ద నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వెరసి మొత్తం నలుగురు నిందితుల నుండి 17.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు తరచూ కొనసాగుతూనే ఉంటాయని, గంజేయిని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి పేర్కొన్నారు.

# 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం..

**అనంతపురం ,సెప్టెంబర్ 6:(ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీన అనంతపురం పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక జిఎంఆర్ ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న ప్రాంతంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయి సభ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, వెనుకబడిన వర్గాల సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్ సవిత, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా. పి నారాయణ , ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు సంయుక్తంగా సభా వేదిక ఏర్పాటు, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , అహుడా చైర్మెన్ వరుణ్, రాష్ట్ర నాయకులు కే. రవీంద్ర(నాని), కిలారి రాజేష్, చిలక మధుసూదన్ రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బి. వి . వెంకట రాముడు తో పాటు పలువురు కూటమి ముఖ్య నాయకులతో కలిసి సమీక్షించి మాట్లాడుతూ సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతోకార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.

# వాసవీ వృద్ధాప్య పింఛన్ పంపిణీ

**విజయవాడ,సెప్టెంబరు6ప్రభాతవార్తప్రతినిధి:**ఆర్య వైశ్య సంఘం(నందిగామ) వారి ఆధ్వర్యంలో, కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో వాసవీ వృధ్యాప్య పెన్షన్స్" పంపిణీ కార్యక్రమం ఈరోజు జరిగింది. స్థానికంగా. జిల్లా,రాష్ట్రీయంగా పేదలను గుర్తించి వారి కొన్నేళ్ళు వాసవి పెన్షన్లును ప్రతి నెల ఆర్యవైశ్యసంఘం అందిస్తోంది.ఆర్థికంగా చితికిపోయిన ఆర్యవైశ్యపెద్దలకు ఈ కార్యక్రమ కొంత వరకు సహకరిస్తోంది. సెప్టెంబరు నెలకుగాను ఒక్కో కుటుంబానికి 500:00 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 500000 పంపిణీ ఆర్యవైశ్యసంఘం అందజేసింది.కార్యక్రమానికి స్థానికులు, విశ్రాంత ఉద్యోగస్తులు, ఆధ్యాత్మిక సేవకులు కొత్తా భాను ప్రసాద్ ధర్మపత్ని గిరిజ,వారి అల్లుడు కుమార్తెలు కాకరపర్తి మధుకర్, రేవతి మనుమరాలు మనవడులసౌజన్యంతో.పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ మారం అమరయ్య పాల్గొన్నారు.

# టిటిడి ఉద్యోగుల ఇళ్లస్థలాల కాలనీలనుఅభివృద్ధి చేయండి

## - టిటిడి ఛైర్మన్ నాయుడుకు ఉద్యోగుల జెఎసి వినతి



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు తిరుపతి జిల్లా వడమాలపేటమండలం పాదిరేడు సమీపంలో కేటాయించిన ఇంటిస్థలాల కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని, అభివృద్ధి పనులు చేపట్టాలని ఉద్యోగుల జెఎసి నాయకులు కోరారు. ఇంటిస్థలాలకు సంబంధించి 3లక్షల రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే అక్కడ అందుకు సంబంధించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వాటర్,ఎలక్ట్రిసిటీ,తుడ అనుమతులు తెప్పించి అభివృద్ధి పనులు చేయాలని జెఎసి విన్నవించింది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును తిరుమలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో టిటిడి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు గోల్కొండ వెంకటేశం,జి.వెంకటరమణారెడ్డి, జె.భాస్కర్, ఎం.ప్రసాదరావు, ఎ.వాసు, కె.ఇందిర,మహేశ్, కృష్ణమూర్తి,నీమియానాయక్, సురేశ్ తదితరులు కలిశారు. టిటిడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. టిటిడి ఆధ్వర్యంలోని దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్మితమవుతున్న ఆలయాల నిర్వహణకోసం ప్రత్యేక అధికారులను నియామకం కోసం నోటిఫికేషన్ జారీచేయడాన్ని ఉద్యోగులు ఛైర్మన్‌తో చర్చించారు. టిటిడిలో శాశ్వత ఉద్యోగాల నియామకాల కోసం ప్రభుత్వంనుండి అనుమతితీసుకుని భర్తీచేయాలని కోరారు. పల్లంలో ఇచ్చిన 350 ఎకరాల స్థలం విశ్రాంత ఉద్యోగులకు, ఉద్యోగులకు కేటాయింపులు ప్రొసీడింగ్స్ ఇచ్చారని, ఉద్యోగులకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. మిగిలిన ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పిలిగ్రిమ్ కాంపన్జేషన్ అలవెన్స్ పెంచాలని వినతిపత్రం అందించారు.

# 9న డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం



డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్, రాధికారెడ్డి తదితరులు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27వ మరియు 28 వ స్నాతకోత్సవం సెప్టెంబర్ 9 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని విశ్వవిద్యాలయ విసి డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. శనివారం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కోవిడ్ వల్ల 2021 వ బ్యాచ్ కి చెందిన 27 వ, 2022 వ బ్యాచ్ కి చెందిన 28 వ స్నాతకోత్సవం నిర్వహించలేదన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఉదయం 11.30 నిమిషాలకు 27 వ మరియు 28 వ స్నాతకోత్సవాలు రాష్ట్ర గవర్నర్ విశ్వ విద్యాలయ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీ ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ ) కోసం ముగ్గురు పేర్లతో గవర్నర్ కు పంపించగా డిల్లీలోని నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ కి ఎంపిక చేశారన్నారు. 27 వ స్నాతకోత్స వానికి 53 మంది విద్యార్థులకు, 28 వ స్నాతకోత్సవానికి 67 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించను న్నార న్నారు. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ గా స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. యూని వర్శిటీలో రీసెర్చ్ యాక్టివిటీస్ కొరకు 75 లక్షల గ్రాంట్ ఇవ్వటం జరిగిందన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ 2021, 2022 సంవత్సరాలకు సంబంధించిన 27 వ, 28 వ స్నాతకోత్సవాలను ఒకేసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 వ స్నాతకోత్సవానికి సంబంధించి 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ ( 55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజ్ లు, 28 వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ ( 60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజ్ లు అందించనున్నా రన్నారు. పీహెచ్ డీ పూర్తి చేసిన 5 మందికి పీహెచ్ డీ పట్టాలు, సూపర్ స్పెషాలిటీ లో 1 కి డిగ్రీ అందించనున్నారు. మెడల్స్ వచ్చిన వారు స్నాతకోత్సవానికి వచ్చి తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్. సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కే. నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే. సుసన్న రామర్స్ , ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ ఎమ్.వీ. అక్కి రాజు లు పాల్గొన్నారు.

# కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయంలో శనివారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతుండడంతో కాణిపాకం ఆలయ భక్తజన సంద్రంగా తయారైంది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు,వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది.ఈమేరకు శనివారం వారంతపు రోజు కావడంతో పాటు దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుండడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరువణ్ణామలై పౌర్ణమి సందర్భంగా వెళ్ళే భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. రద్దీ కారణంగా ఆలయంలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల

# విద్యావేత్తయర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు గౌరవ డాక్టరేట్



**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** సహకార,గ్రామీణ రంగంలో విశిష్ట సేవలు అందించిన ఎన్టీఆర్ జిల్లా వెల్లంకి గ్రామనివాశితుడు విద్యావేత్తకు యర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది.ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. బ్యాంకింగ్ అండ్ సర్వీసెస్ మీద ఆయన సమర్పించిన సిద్దాంత గ్రంధానికిగాను సిడార్ బ్రూక్ విశ్వవిద్యాలయం(యుఎస్ఏ) పీహెచ్‌డిని ప్రధానం చేసింది. సహకార రంగంలోయర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు పలు పురస్కారాలు లభించాయి.విష్ణువర్దన్‌రావుకు డాక్టరేట్ రావడం పట్ల మాజీ మంత్రి దేవినేని ఉమా,ఎంఎల్ తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు.

# ఆర్టీసి ఉద్యోగులు సమైక్యంగా పోరాడాలి

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ను రాష్ట్రానికి తీసుకొచ్చి మన సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తానని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ తెలిపారు. శనివారం స్వాతంత్ర్య సమరయోధుల భవన్ లో ఏర్పాటు చేసిన ఏపీపీటీడీ మరియు ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను బాగు చేసే ఉద్యోగులుగా ఎస్సీ, ఎస్టీ లు ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాని వాస్తవ జీవితంలో వచ్చేటప్పటికి వారిని తోటి ఉద్యోగులతోపాటు ఉన్నతాధికారులు ఎన్నో ఇబ్బందులు పెట్టడం సోచనీయమన్నారు. స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు అవుతున్నా ఇంకా ఎస్సీ, ఎస్టీ లను అంటరానివారిగానే చూస్తున్నారన్నారు. ఈ పరిస్థితులు మారాలంటే మనం పోరాటాలు చేయకతప్పదన్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసులుగా మనం ఆయన చూపిన బాటలో పయనించక తప్పదన్నారు. అప్పట్లో ఆయన ఒక్కడే మన జాతి కోసం పోరాడారని, ఇప్పుడు ఎంతోమంది చదువుకున్న వాళ్లు ఉన్నా పోరాడే తత్వం కొరవడిందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ఏవీ రాజు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు. ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. ఎవ్వరికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఉద్యోగులకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఆర్టీసీ లో కల్పించిన గ్రీవెన్స్ జాయింట్ మీటింగ్ సర్క్యులర్ నెం. టీడీ 24/2006 ను తక్షణం అమలు చేయాలన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తురుకపాలెం మరణాలు

## - మాజీ మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతి నిధి:**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తురకపాలెంలో మరణాలు జరిగాయని, కనీసం రక్షిత మంచినీటిని కూడా అందించలేదని అసమర్థతతో కూటమి ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అంబటి మాట్లాడుతూ, తురకపాలెంలో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఇంటింటికీ ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా చేయాలని, జిజిహెచ్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రత్యేకవార్డు ఏర్పాటు చేయాలని కోరారు. మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలన్నారు. సుదీర్ఘ పాలనా అనుభవం ఉన్న చంద్రబాబునాయుడికి ప్రజల ప్రాణాలు లెక్కలేకుండా పోయాయా అని ప్రశ్నించారు. వర్షాలతో నిండిన సంజీవయ్య గుంటలో నీటిని ట్యాంకు ద్వారా సరఫరా చేశారని, అలా ఎందుకు చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. గ్రామంలో నీరు దొరకడం లేదని, ఐదు మద్యం బెల్టు షాపులు ఉన్నాయని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. చనిపోయిన వారందరూ జ్వరంబారినపడి అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యంపాలై ఆయాసం, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్నారని వివరించారు. తనపై కావాలనే ప్రభుత్వం కేసులు బనాయిస్తోందని, వాటికి భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అన్నిటికీ సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చామని, దేన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని అన్నారు.

# గణేశ్ దీక్ష ఇరుముడులు సమర్పణ



**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** గణేష్‌దీక్ష మాలధారణ చేపట్టిన భక్తులు శనివారం కాణిపాకంలో ఇరుముడులను సమర్పించారు. కాణిపాకం దేవస్థానంలో గత కొన్నేళ్ళుగా గణేష్‌దీక్షా మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈమేరకు ఆలయ పరిసర గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా గణేష్‌దీక్ష మాలధారణ చేపట్టిన భక్తులు ఇరుముడులను సమర్పిస్తుంటారు,

ఈమేరకు కాకినాడ జిల్లా తుని నుండి 30 మంది గణేష్‌దీక్ష చేపట్టిన భక్తులు దీక్ష పూర్తి చేసుకుని కాణిపాకం చేరుకుని ఆలయంలో స్వామివారికి ఇరుముడులను సమర్పించారు. వీరు ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనానంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన గణేష్‌దీక్షా మందిరంలో ఇరుముడులను సమర్పించారు.

వీరికి ఆలయం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

7-9P□g7exHMNWJQE 11_7-9P□g7exHMNWJQE.qxd 9/7/2025 12:20 AM Page 1



# మహేశ్‌కుమార్‌ను అభినందించిన రేవంత్‌రెడ్డి

## సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి ప్రెసిడెంట్

**హైదరాబాద్, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీని సంస్థాగతం అభివృద్ధిచేయడంతో పాటు ప్రభుత్వానికి పార్టీకి అనుసంధానకర్తగా టిపిసిసి ప్రసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్ పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. శనివారం మహేష్ కుమార్ గౌడ్ టిపిసిసి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిశారు.పిసిసి చీఫ్‌ను సిఎం శాలువా కప్పి అభినం దించారు. స్థానిక సంస్థల ఎన్నికలు,బిసి రిజర్వేషన్‌తోపాటు,రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది.

కామారెడ్డి జిల్లాలో ఈనెల 15న తలపెట్టిన భారీ బహిరంగ సభ పైకూడా సమాలోచనలు చేశారని కాంగ్రెస్‌వర్గాలు వివరించాయి. రానున్న పదిరోజుల్లో గ్రామ,మండల జిల్లా కమిటీలు ప్రకటించబోతుండటంతో అన్ని కమిటీల కూర్పు విధివిధానాలపై కూడా వారిరువు చర్చించారు.

టిపిసిసి సంస్థాగత నిర్మాణం కానప్పటికి పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌తో చేసిన పాదయాత్ర అంశాలను,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపే ఔత్సాహికుల సంఖ్య పెరుగుతుండటంతో వాటిపై కూడా వారిరువురు? చర్చించినట్లు తెలిసింది.

### నామినేటెడ్ పదవులు ఇవ్వండి: మాజీ ఎంపి విహెచ్

తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌కు సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు అభినం దించారు. రానున్న రోజులో మహేశ్‌గౌడ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం కావాలని, అందుకోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుంది అని వి.హెచ్. హామి ఇచ్చారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం చేసిన కార్యకర్తలకు రానున్న రోజుల్లో వివిధ పార్టీ మరియు నామినేటెడ్ పదవిలో తగ్గిన గుర్తింపును ఇవ్వాలని సూచించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యంతో పూనుకోవాలని అన్నారు.

### ప్రతికార్యకర్తకు భరోసా ఇచ్చిన మహేశ్ కుమార్‌గౌడ్: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

"పిసిసి అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్ పార్టీ సంస్థాగత బలోపేతానికి చేపట్టిన చర్యలు ప్రతి కార్యకర్తకు భరోసాను పెంపొందించేలా చేశాయని పాదయాత్ర నుంచి మొదలుకొని ప్రజాసమస్యల దాక ప్రతి ఉద్య మంలో మీరు పోరాట పటిమ కనబరిచిన తీరు కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా ఉందని ఆయన మహేశ్‌కుమార్‌ను అభినందించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నాయకత్వంలో మీ మార్గదర్శకంలో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎక్స్ వేదికపై ట్వీట్ చేస్తూ అభినందించారు.

# జాతీయ చిహ్నాన్ని దుర్వినియోగపరచిన బిజెపి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** జాతీయ చిహ్నాన్ని భారతీయ జనతా పార్టీ(బిజెపి) దుర్వినియోగం చేస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. హజ్రత్‌బాల్ మం దిరంలో బిజెపి.. జాతీయ చిహ్నాన్ని దుర్వినియోగం చేయడాన్ని సిపిఐ ఖండిస్తుందన్నారు. బిజెపి తనరాజకీయ లాభం కోసం జాతీయ చిహ్నాలను దుర్వినియోగం చేయడానికి బిజెపి చేసిన ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జమ్మూ అండ్‌కాశ్మీర్ వక్ఫ్ బోర్డు ఛైర్‌పర్సన్, బిజెపి నాయకురాలు డాక్టర్ దరక్షన్ అంద్రాబి ఇటీవల హజ్రత్‌బాల్ మందిరంలో ఒక ఫలకాన్ని ప్రారంభించారని.. ఆ ఫలకంపై భారత జాతీయ చిహ్నంతో పాటు ఆమె పేరు కూడా ఉందని నారాయణ అన్నారు. జాతీయ చిహ్నాల ముసుగులో బిజెపి పక్షపాత ప్రచారాన్ని ప్రదర్శించడానికి పవిత్ర మత స్థలాన్ని ఉద్దేశపూర్వకంగా రాజకీయంగా ఉపయోగించే చర్యగా అభివర్ణించారు. జాతీయ చిహ్నం గణతంత్రం యొక్క సామూహిక గౌరవాన్ని సూచిస్తుందని.. దానిని వ్యక్తిగత కీర్తింపు రాజకీయ తారుమారు సాధనంగా ఎప్పటికీ తగ్గించకూడదన్నారు. ఇటువంటి చర్యను వ్యతి రేకించిన వారిని బిజెపి నాయకత్వం 'ఉగ్రవాదులు'గా ముద్ర వేస్తుందని, ప్రజాస్వామ్య అసమ్మతిని నేరంగా పరిగణించి, ప్రజల నిరసన హక్కును నిశ్శబ్దం చేసే ప్రయత్నాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో అధికారులకు లోకాయుక్త నోటీసు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటీపీపీ) భూసేకరణలో అవకతవకలు జరిగాయని నిర్వాసితులు చేసిన ఫిర్యాదుపై లోకాయుక్త విచారణ చేపట్టింది. ఈ విషయంపై బాధితులు గత నెల 4న లోకాయక్తను ఆశ్రయించగా కేసు నమోదు చేసిన సంస్థ వివరణ ఇవ్వాలని తాజాగా అధికారులకు నోటీసు జారీ చేసింది. ఇందులో తెలంగాణ జెన్కో మాజీ సీఎండీ, ప్రస్తుత కలెక్టర్, జెన్‌కో సివిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మాజీ, ప్రస్తుత చీఫ్ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు. భూపాలపల్లి సమీపంలోని చెల్పూర్ రెవెన్యూలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు రెండో దశ నిర్మాణం కోసం 2019లో సర్కారు నోటిఫికేషన్ జారీ చేసింది.

2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇస్తామని చెప్పిన అధికారులు ఆ తర్వాత తమకు చెప్పకుండానే 2017 తెలంగాణ భూసేకరణ చట్టాన్ని అనుసరించి స్థలాల సేకరణకు అంగీకరిస్తున్నట్టు తమ నుంచి సంతకాలు తీసుకున్నారని దుబ్బపల్లి గ్రామస్థులు చెబుతున్నారు. ప్రాథమిక ప్రకటనలో ఇచ్చిన బాధితుల పేర్లను డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో ప్రకటించినప్పటికీ అవార్డుల జారీలో చాలామంది పేర్లను తొలగించారని విమర్శలు ఉన్నాయి. 2017 చట్టం ప్రకారం ప్రకటించిన అవార్డులో పునరావాసానికి సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేకపోవడంతో బాధితులు అధికారుల తీరుపై భగ్గుమంటున్నారు. పరిహారం విషయంలోనూ సంప్రదింపుల సందర్భంగా నిర్ణయించిన మొత్తాన్ని కాకుండా అవార్డు తగ్గించి ప్రకటించడం పట్ల మండిపడుతున్నారు. ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ జాబితాలో మైనర్లను చేర్చాల్సి ఉన్నా.. వారి ప్రస్తావనే లేదని బాధితులు ఆరోపిస్తూ లోకాయుక్తను ఆశ్రయించారు.

# నెరవేరిన పేదల సొంతింటి కల



సమావేశంలో మాట్లాడుతున్న గృహనిర్మాణ, ప్రచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, జూపల్లి, వాకిటి శ్రీహరి

**నందిగామ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ప్రజలు ఇచ్చిన శక్తి సామర్థ్యాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు.. విధ్వంసం నుండి వికా సం వైపు నడిపిస్తున్నామని గృహ నిర్మాణ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు స్పష్టం చేశారు. నందిగామ మం డలం అప్పారెడ్డి గూడలో శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్య క్రమాలను ప్రారం భించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దుస్తులు పెట్టి వారితో ముఖాముఖి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకు పోయిన పేదవారికి సన్న బియ్యం ఇచ్చామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మూడు విడతలుగా ఇస్తామన్నారు. పట్టుదల, కార్యదక్షతకు కష్టపడి పని చేసే మంచి నాయకుడు వీర్లపల్లి శంకర్ దొరకడం అదృష్టంగా భావించాలన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ కుటుంబ పాలనలో రాష్ట్రం ఆగం, ఆగం చేశారనీ, కాళేశ్వరం పేరుతో కమిషన్లు కాజేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆగం చేశారని, ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిట శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల కోసం సన్న బియ్యం పంపిణీ విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్ర రెడ్డి, ఎమ్మార్వో సైదులు, ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ నాయక్, మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన జెఎంఇటిల పునర్నియామకం

## సింగరేణి ఉత్తర్వులు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) పనిచేస్తున్న పలువురిని తొలగించిన యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టింది. వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది జేఎంఈటీ ఉద్యోగులను పునర్ని యామకం చేస్తూ సింగరేణి యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వీరంతా విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వంటి కారణాలతో విధుల నుంచి తొలగించడం జరిగింది. అయితే వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘంకు మధ్య త్రైపా క్షిక ఒప్పందం జరిగింది.ఈ నేపథ్యంలో వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా యాజమాన్యం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు తదితర వాటిని సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరవ్వాలి. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. ఇక తిరిగి ఉద్యోగంలో చేరిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలు తమ తొలి ఏడాది తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాల్సి ఉంటుంది.



మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సతీమణికి 'పివి మెమోరియల్ పురస్కారం' ప్రదానం చేస్తున్న ప్రముఖులు

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు పివి స్మారక పురస్కారం

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఆర్థిక శాస్త్రంలో భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన పద్మవిభూషణ్ డా.మన్మోహన్ సింగ్‌కు 2025 సంవ త్సరానికి 'పివి మెమోరియల్ పురస్కారాన్ని' పివి మెమోరియల్ ఫౌండేషన్ ప్రక టించింది. ఈ మేరకు శనివారం ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో ఈ పురస్కారాన్ని మన్మోహన్‌సింగ్ సతీమణి గురు శరణ్‌కౌర్‌కు ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు, ప్రముఖ పాత్రి కేయులు కె.రామ చంద్రమూర్తి, గౌరవ సలహాదారులు డా.జయప్రకాశ్‌నారాయణ, పోలా విజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మాధంశెట్టి అనిల్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా పివి మెమోరియల్ ఫౌండేషన్‌కు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ అభినందనలు తెలియజేశారు. గాంధీ సిద్ధాంతాలను అమలుచేస్తున్న సబర్మతి హరిజన ఆశ్రమ్ మేనేజింగ్ ట్రస్టీ ఈశ్వరీబాయి పటేల్, దాతృత్వ సేవలకు గాను పద్మవిభూషణ్ రతన్‌నావల్ టాటాకు, విశ్వశాంతి స్థాపనకు చేసిన సేవలకు గాను దలైలామాకు, పద్మవిభూషణ్ ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఇప్పటి వరకు పివి మెమోరియల్ పురస్కారాలను పివి ఫౌండేషన్ అందజేసింది.

# సౌత్ ఇండియా బిజినెస్ అవార్డ్స్-2025లో డాక్టర్ సింధూర నారాయణకు అరుదైన గౌరవం!

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** విద్యారంగంలో అసాధారణ కృషి, సమర్థ నాయకత్వానికిగాను నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. సింధూర నారాయణ దుబాయ్‌లో అంగరంగ వైభవంగా జరిగిన ప్రతిష్టాత్మక సౌత్ ఇండియా బిజినెస్ అవార్డు(ఎస్ఐబిఏ)-2025ను అందుకున్నారు.



సంస్థ ప్రతినిధులు డాక్టర్ పి. సింధూర నారాయణను అవార్డుతో సత్కరించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి వేర్వేరు రంగాల్లో రాణిస్తున్న ప్రభావశీల వ్యక్తులను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. డాక్టర్ పి. సింధూర నారాయణ నాయకత్వంలో నారాయణ విద్యాసంస్థ భారత దేశంలోనే కాకుండా, ఆసియాలోనే అతిపెద్ద విద్యాసంస్థల్లో ఒకటిగా ఎదిగిందని నిర్వాహకులు ప్రశంసించారు. విద్యా ర్థుల, తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడటంలో ముందుంటూ విద్యారంగంలో విశ్వసనీయతకు చిరునామాగా నిలవటంలో ఆమె కృషిని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ కార్మికశాఖ మంత్రి వివేక్, సినీ తారలు శ్రియాశరణ్, మంచు లక్ష్మి ్మ పాల్గొన్నారు. పదేళ్లకు పైగా దక్షిణ భారత సినీ రంగంలోని ప్రముఖులను, అగ్రగాములను గౌరవిస్తున్న సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎంఏ) వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఎస్ఐబిఏ వ్యాపార రంగానికి విస్తరించింది. దక్షిణ భారత వ్యాపార రంగంలో ఉన్నత విలువలు, నూతన ఆవిష్కరణలను గుర్తించి ప్రోత్సహించేందుకు సౌత్ ఇండియా బిజినెస్ ఆవార్డ్స్ (ఎస్ఐబిఏ)ను నెలకొల్పగా, ఈ ఆవార్డులు ఆర్థికాభివృద్ధి, పురోగతికి విశిష్టమైన కృషి చేసిన పారిశ్రామికవేత్తలు, సంస్థలు, వ్యాపార దక్షత గల నాయకులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు నడుంకట్టింది. అవార్డును స్వీకరిస్తూ డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ "ఒక వ్యాపారవేత్తగా, ముందు ఉత్పత్తి తయారు చేసి దానికి మార్కెట్ వెతకడం కంటే, ఉన్న సమస్యలకు పరిష్కారాలను వెతకటం ముఖ్యం అని నేను నమ్ముతాను. నిజమైన పురోగతి అనేది అర్థవంతమైన, ప్రయోజనకరమైన పరిష్కారాల ద్వారా వస్తుంది. నారాయణ విద్యాసంస్థల్లో, ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధి సాధించే విధంగా, విద్యార్థులు, తల్లిదండ్రుల అవసరాలకు తగినట్లుగా నేరుగా స్పందించే విధంగా ఫ్రేమ్ వర్క్లు, పాఠ్యప్రణాళికలను రూపొందించామన్నారు. దీంతో విద్య ఎల్లప్పుడూ ప్రామాణికంగా, ప్రభావ వంతంగా, భవిష్యత్తుకు అనుగుణంగా ఉంటుంది. '46 ఏళ్ల వారసత్వంతో, నారాయణ విద్యాసంస్థలు ఆసియాలో అతి పెద్ద విద్యాసంస్థలలో ఒకటిగా ఎదిగింది. 900కి పైగా పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లలో 6 లక్షలకు పైగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతోంది. 'మీ కలలే, మా కలలు' అనే నినాదాన్ని నిజం చేస్తూ, నారాయణ నాణ్యమైన విద్యను అంది స్తూ, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను నెరవేర్చడానికి తోడ్పడుతోందన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రానికి నాలుగు అవార్డులు

## రైతులకు అందుబాటులో సాంకేతికత

## కేంద్రం ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)కు నాలు గు అవార్డులు లభించాయి. తమిళనాడులోని వెల్లూరులో మూడు రోజుల పాటు జరిగిన అటారి జోన్-10 పరిధిలోని 72 కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక జోనల్ వర్క్‌షాప్ ముగిసింది. ఈ సంద ర్భంగా ప్రతి యేడాది జరిగే ఈ సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్రాల పనితీరు సమీక్ష నిర్వహించి అవార్డులు ప్రశంస పత్రాలను అందచేశారు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం నాలుగు విభాగాల్లో అవార్డులు సాధించింది.

స్థాని క డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్ర వేత్త డాక్టర్ సి. వరప్రసాద్ వెల్లూరులో ఈ అవార్డులు, ప్రశంస పత్రాలను అందుకున్నారు. మట్టి ఆరోగ్య కార్డులు, మట్టిశాస్త్రంపై ఆధారపడి సమగ్ర పోషక పదా ర్థాల నిర్వ హణను ప్రోత్స హించడంలో విశిష్ట ప్రతిభ కనబర్చినందుకు ప్రత్యేక అభినందన పత్రాన్ని ఈ కృషి విజ్ఞాన కేంద్రం అందుకుంది.

ఉత్తమ విజయగాథల విభాగంలో రెండో స్థానం, ఉత్తమ బాక్స్ ఐటెమ్స్ కంటెంట్ విభాగంలో రెండో స్థానం, అత్యధిక భూమి ఆరోగ్య కార్డులు జారీ చేసిన విభాగంలో మూడో స్థానం లభించింది. 2024 సంవత్సరంలో ఇక్కడి కృషి విజ్ఞాన కేంద్రంలో అధికారులు సుమారు 2 వేల మట్టిసాంపిళ్లను విశ్లేషించి, రైతులకు ఉచితంగా మట్టి ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ నేపథ్యంలో శాస్త్రవేత్తల సహాయ సహకారాలతో సాధించిన విజయాలతో ఈ కృషి విజ్ఞాన కేంద్రం జాతీయ వేదికపై మరోసారి తన ప్రతిభను చాటుకుంది.

ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం తో బాధ్యత మరింత పెరిగిందన్నారు. రైతులకు శాస్త్రీయ, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, దిగుబడులు సాధించేందుకు అవలంబించే విధానాల నిమిత్తం తమ కేంద్రం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

# బిసి రిజర్వేషన్ల సాధన కోసం పోరాట కార్యాచరణ

## కవితకు బాసటగా బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్

## తెలంగాణ జాగృతిలో చేరిన బిసి నాయకులతో కవిత

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రిజర్వేషన్ల సాధన కోసం బిసి నాయ కులు, వివిధ కులాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యా చరణ ప్రకటిస్తామన్నారు. హైదరాబాదులో తెలం గాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో శనివారం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్,ఇతర నాయకులు వారిని కలిసి మద్దతు ప్రకటించారు.ఈ సంద ర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. బిసి ఉద్యమ బలోపేతం మరియు నలబై రెండు శాతం రిజర్వేషన్ పైన మరింత తీవ్రస్థాయిలో ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచాలని బిసి రిజర్వేషన్ అమలు కోసం జాగృతి,యునైటెడ్ ఫూలే ఫ్రంట్ సంయుక్తంగా భవిష్యత్తు లొ అనేక కార్యక్రమల రూపకల్పన జరుగుతుందని వారు అన్నారు. రానున్న రోజులలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ చేసే ప్రతి ఉద్యమాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకు పోవాలని 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం బిసిలను, బిసి సంఘం నాయకులను మేధావులను, ఇతర ప్రజా సంఘాలను, కలుపుక విస్తృతమైన ప్రజా జాగరణ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఉద్యమాన్ని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని కవిత పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయకుండానే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ఉందనీ అదే జరిగితే ఈ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ జాగృతి, బిసి సమాజం ఒత్తిడికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లులు పాస్ చేసిందే తప్ప వాటికి రాష్ట్రపతి ఆమోదం కోసం చిన్న ప్రయత్నం కూడా చేయలేద న్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షం తీసుకెళ్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. కేంద్రం వద్ద బిల్లులు పెండింగ్ లో ఉండగానే రాష్ట్ర కేబినెట్ రిజర్వేషన్ల పెంపునకు చట్ట సవరణ చేస్తున్నట్టుగా ప్రకటించి ఆ ప్రతిపాదనలు గవర్నర్ కు పంపిందన్నారు.

అటు కేంద్రం, ఇటు గవర్నర్ ను కలిసి రిజర్వేషన్లు సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ప్రయత్నాలు చేయలేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను, కేంద్రం, కేబినెట్ తీర్మానాన్ని గవర్నర్ తొక్కిపెట్టినా న్యాయపోరాటం చేసి ఒత్తిడి తెచ్చే ప్రయత్నమేది చేయలేదన్నారు. బిసిలను మభ్యపెట్టేందుకు ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ పేరుతో మళ్లీ మోసపూరిత రాజకీయాలకు తెర తీసిందన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.తెలంగాణ జాగృతి లో బిసి నాయకులు చేరిక షురూ అయింది.

శనివారం బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2001 నుంచి కెసిఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో కలిసి నడిచిన జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరె కటిక సంఘం సురేందర్ తమ అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు. బిసి రిజర్వేషన్ల పెంపు కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని గుర్తించే తాము జాగృతిలో చేరుతున్నామని వారు ప్రకటించారు. బిసి42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని వారు పేర్కొన్నారు.

# ఐదు నెలల్లో రైల్వేశాఖకు రూ.8,593 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ఆదాయం ఐదు నెలల కాలంలో రికార్డు సృష్టించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో అత్యధిక స్థూల మూల ఆదాయం రూ.8,593 కోట్లను నమోదు చేసి రికార్డు సృష్టించింది. గత సంవత్సరం ఇదే కాలంలో సాధించిన రూ.8,457 కోట్ల కంటే ఇది ఎక్కువ. ఈ వృద్ధికి ప్రధానంగా సరుకు రవాణా కారణంగా మారినట్లు తెలుస్తోంది. ఈ జోన్ 60.4 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేసింది. రూ.5,634 కోట్ల సరుకు రవాణా ఆదాయాన్ని ఆర్జించింది. ఇది అత్యుత్తమ పనితీరును సూచిస్తుంది. గత సంవత్సరం లోడింగ్ 56.6 మిలియన్ టన్నులతో పోలిస్తే ఇది 6.7 శాతం పెరుగుదలను చూపిస్తుంది. ప్రయాణికుల రద్దీ కూడా రికార్డు వృద్ధిని సాధించింది. ఏప్రిల్, ఆగస్టు 2025 మధ్య దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల ఆదాయంలో రూ.2,500 కోట్లు ఆర్జించింది. ఇది గత సంవత్సరం రూ. 2,445 కోట్లతో పోలిస్తే 2.2 శాతం పెరుగుదల. ఈ కాలంలో 119 మిలి యన్ల ప్రయాణికులను తీసుకెళ్లింది. బొగ్గు (28.5 మెట్రిక్ టన్నులు), సిమెం ట్ (15.7 మెట్రిక్ టన్నులు), ఇనుప ఖనిజం (3.6 మెట్రిక్ టన్నులు), ఎరు వులు (3.0 మెట్రిక్ టన్నులు), ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు (2.5 మెట్రిక్ టన్నులు), ఆహారధాన్యాలు (2.5 మెట్రిక్ టన్నులు), ఇతర వస్తువు లు (4.6 మెట్రిక్ టన్నులు) సరుకు రవాణాతో ఆదాయం పెరిగింది.

# వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల బదలీపై స్టేటస్‌కో

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) ఉద్యోగుల బదిలీలు, సంబంధిత విధానం అమలుపై హైకోర్టు యథాతథ స్థితిని విధించింది. బదిలీలపై ఉద్యోగుల అభ్యంతరాలు స్వీకరించాలనే హైకోర్టు గత ఉత్తర్వులను పట్టించుకోకుండా రాష్ట్ర స్థాయి కన్వీనర్ ఆగస్టు 22న పీఏసీఎస్ ఉద్యోగుల యూనిఫాం హెచ్ఆర్ పాలసీ ట్రాన్స్ ఫర్ పాలసీ ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారని, వాటిని కొట్టేయాలని పేర్కొంటూ రాష్ట్ర వ్యవసాయ సహకార సొసైటీ ఉద్యోగుల సంఘం సహా పలువురు ఉద్యోగులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదిస్తూ గతంలో ఇదే హైకోర్టు బదిలీల పాలసీని కొట్టేసిందని, ఉద్యోగుల అభ్యంతరాలు స్వీకరించాలని ఆదేశించిందని పేర్కొన్నారు. ఆ ఆదేశాలను పట్టించుకోకుండా బదిలీలు చేపట్టాలని ఆదేశిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీచేశారన్నారు. వాదనలు విన్న ధర్మాసనం వివరణ ఇవ్వాలని స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు ఛైర్మన్, చీఫ్ జనరల్ మేనేజర్, ఎండీ, పీఏసీఎస్ సెల్ కన్వీనర్, సీఈవో తదితరులకు నోటీసులు జారీచేసింది. బదిలీలపై యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని పేర్కొంటూ విచారణను అక్టోబరు 7కు వాయిదా వేసింది.

# ఇష్టారాజ్యంగా ఇసుక మాఫియా!

## దళారులు చెప్పిన రేటుకే కొనాలి

## ప్రజాప్రతినిధుల అండదండలతో కొనసాగింపు

## వర్షం కురిస్తే చాలు కాసుల పంటే

## భారీగా ఇసుక నిల్వలు...బ్లాక్ చేస్తున్న వైనం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక మాఫియాకు అడ్డూఅదుపులేకుండా పోతుంది. తక్కువ ధరలకు ఇసుకను అందుబాటులోకి తీసుకు రావాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకంటే దళారుల చేసే దోపిడి ఎక్కువైంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ఇసుక రీచ్‌లలో ప్రజాప్రతినిధుల అండదండంలో ఇష్టారాజ్యంగా ధరలను నిర్ణయిస్తూ అమ్మకాలు కొనసాగి స్తున్నారు. రీచ్‌ల వద్ద ఇసుకను వారు నిర్ణయించిన ధరలకే అమ్మాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి తోడు ప్రభుత్వంలో కీలకంగా ఉన్న వారు తోడవ్వడంతో ఇష్టారాజ్యంగా మారింది. ఇసుక మాఫియా దెబ్బతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాండ్ బజార్ లక్ష్యం రోజురోజు నీరుగారుతుంది. నాసిరకం ఇసుక సరఫరా చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేసి .. ఆ ఇసుకను కొనకుండా చేస్తున్నారు. దీంతో సాండ్ బజార్‌లలో ఇసుకను కొనుగోలు చేసేవారు కనిపించడం లేదు. ఇసుక మాఫియా ముందు సాండ్ బజారు బేజారవుతోంది. ఇసుక మాఫియా మూలంగా సాండ్ బజార్లకు అనుకున్న స్థాయిలో ఆదరణ లభించకుండా చేస్తున్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఇసుక ఇబ్బందులు తప్పడం లేదు. మాఫియా నేతల తప్పుడు ప్రచారంతో బడా బిల్డర్లు సాండ్ బజార్ వైపు కన్నెత్తి చూడడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉండేలా నగరానికి నాలుగు వైపులా ప్రభుత్వం ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది. ఉప్పల్, ఎల్‌బినగర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది. దొడ్డు ఇసుకకు టన్నుకు రూ. 1600, సన్న ఇసుకకు టనున్న రూ.1800 ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. ధర తక్కువగా నిర్ణయించడంతో అనూహ్య స్పందన వస్తుందని, పెద్ద సంఖ్యలో నిర్మాణదారులు వచ్చి ఇసుక కొనుగోలు చేస్తారని ప్రభుత్వం భావించింది. అయితే రోజుకు వేల సంఖ్యల్లో లారీల ఇసుకను వినియోగించే బడా బిల్డర్లు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఎప్పటి మాదిరిగానే మధ్య దళారుల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే టన్నుకు అదనంగా రూ.400 నుంచి రూ.600 చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో నాలుగైదు నెలలుగా ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగడం లేదు. తక్కువ ధరకే ఇసుక అందుబాటులో ఉంచినా ఎందుకు కొనుగోలు చేయడం లేదని ఉన్నతాధికారులు ఆరాతీస్తున్నారు. ప్రచార లోపమా, మాఫియాకు అంతర్గతంగా సహకరిస్తున్నారా? అన్న వాటిపై ఆరా తీస్తే నాసి రకం ఇసుక అంటూ తప్పుడు ప్రచారం చేయడంతోటే ఇలా జరుగుతుందని తెలిసింది.

**రీచ్‌లు బ్లాక్..**

పలువురు ప్రజాప్రతినిధుల అండదడలతో మాఫియా దళారులు ఇసుక రీచ్‌లను బ్లాక్ చేస్తున్నారు. రెండు, మూడు రోజులు ఇసుకను బ్లాక్ చేసి, ఆ తరువాత సరఫరా చేస్తున్నారు. మధ్యమధ్యలో ఇసుకను బ్లాక్ చేస్తూ ధరలను అమాంతంగా పెంచేస్తున్నారు. కనీసం టన్ను ధర రూ.400 నుంచి రూ.700 వరకు పెంచుతున్నారు. ఇటీవల వర్షాలు కురిసిన సమయంలో ఇసుకకు భారీగా డిమాండ్ చేశారు. టన్నుకు రూ.1000ల మేర వసూలు చేశారంటే పరిస్థితులు అర్థం చేసుకోవచ్చు.

**దాడులే..**

ఇసుక రీచ్‌ల వద్ద దళారులు చెప్పింది వినాల్సిందే. ఏ మాత్రం తేడా వచ్చిన దాడులు తప్పవు. ఇటీవల ఒక ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక లారీ డ్రైవర్‌కు, ఒక దళారికి మధ్య గొడవ జరిగడంతో లారీ డ్రైవర్‌పై చేయిచేసు కున్నట్లు తెలిసింది. ఇసుక రీచ్‌ల వద్ద దళారులు నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయాల్సిందే, లేదంటే తమను ఇబ్బందులు పెడుతున్నారంటూ లారీడ్రైవర్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇసుక సరఫ రాకు సంబంధించిన విషయంలో క్షేత్రస్థాయిలో ఉన్నతా ధికారులు ఎందుకు పర్యటనలు చేయడం లేదన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగామారింది. సమీక్షలు నిర్వహిం చడం తప్ప, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలిస్తే ధరలు తగ్గడంతోపాటు దళారుల పాత్ర తగ్గి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సాండ్ బజార్‌కు మంచి స్పందన వచ్చే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

07-09pg10 12 GNT_07-09pg10.qxd 9/6/2025 10:20 PM Page 1



# వుషు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అపర్ణ, కరీనా, శివాని



**న్యూఢిల్లీ:** వుషు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అపర్ణ, కరీనా, శివాని ఫైనల్స్‌కు, పురుషుల 56 కేజీల విభాగంలో సాగర్ దహియా సెమీఫైనల్‌లోకి దూసుకెళ్లాడు. బ్రెజిల్‌లోని బ్రెసిలియాలో శనివారం జరిగిన 17వ ప్రపంచ వుషు ఛాంపియన్‌షిప్‌లో భారత్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది, ముగ్గురు మహిళలు ఫైనల్స్‌కు చేరుకోగా, ఇద్దరు పురుషులు నాకౌట్ దశల్లో పురోగతి సాధించారు. మహిళల 52 కిలోల సెమీఫైనల్లో అపర్ణ ఇండోనేషియాకు చెందిన థరిసా డీ ఫ్లోరింటినాను ఓడించి బంగారు పతక పోరులో స్థానం సంపాదించుకుంది. అలాగే 60 కిలోల విభాగంలో కరీనా కౌశిక్ బ్రెజిల్‌కు చెందిన నథాలియా బ్రిక్వేసి సిల్వాను, 5 కిలోల విభాగంలో పోటీ పడుతున్న శివాని రష్యాకు చెందిన ఎకటెరినా వాల్చుక్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు. ఇక పురుషుల జట్టులో, సాగర్ దహియా 56 కిలోల సెమీఫైనల్‌కు చేరుకున్నాడు.



# యుఎస్ ఓపెన్‌లో అల్కరాజ్ చేతిలో జొకోవిచ్ చిత్తు

**న్యూఢిల్లీ:** జొకోవిచ్‌ను ఓడించి అల్కరాజ్ యుఎస్ ఓపెన్ 2025 ఫైనల్‌కు చేరుకున్నాడు. యుఎస్ ఓపెన్ ఫైనల్‌కు రెండవ సీడ్ కార్లోస్ అల్కరాజ్ 6-4, 7-6(4), 6-2 తేడాతో 24 సార్లు మేజర్ విజేత నోవాక్ జొకోవిచ్‌ను చిత్తు చేసి విజయం సాధించాడు. తొలి గేమ్‌లో బేస్‌లైన్ దాటి షాట్ పంపినప్పుడు జొకోవిచ్ తన సర్వ్‌ను వదులుకుని. మొదటి సెట్‌లో ఒక్క బ్రేక్ పాయింట్ అవకాశాన్ని కూడా సృష్టించలేకపోయాడు. ఏడో సీడ్ అల్కరాజ్ రెండో గేమ్‌లో బ్రేక్ పాయింట్‌ను గోల్‌గా మార్చడానికి అద్భుతమైన బ్యాక్‌హ్యాండ్‌ను పంపాడు. అయితే, ఐదవ గేమ్‌లో అల్కరాజ్ 16షాట్ల ర్యాలీని తట్టుకుని, బేస్‌లైన్ నుండి వచ్చిన అవకాశాన్ని గోల్‌గా మార్చి తర్వాత బ్రేక్ పాయింట్‌ను ఏర్పాటు చేశాడు. ట్రైబ్రేక్‌లో 0-2 తేడాతోజొకోవిచ్ వెనుకబడిపయాడు. ఆ తర్వాత జొకోవిచ్ మూడవ సెట్‌లోని నాల్గవ గేమ్‌లో డబుల్ ఫాల్ట్‌తో అతనికి బ్రేక్ పాయింట్‌ను బహుమతిగా ఇచ్చాడు. మ్యాచ్ చివరి పాయింట్ వద్ద జొకోవిచ్ మరో డబుల్ ఫాల్ట్ కొట్టాడు. అల్కరాజ్ తదుపరి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ జానిక్ సిన్నర్ లేదా కెనడాకు చెందిన 25వ సీడ్ ఫెలిక్స్ అగర్‌అలియాసిమ్‌తో తలపడతాడు.

## మహిళల హాకీ ఆసియా కప్..
# జపాన్‌ను 2-2తో డ్రాగా ముగించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025లో భారత్, జపాన్‌కు మధ్య జరిగిన మ్యాచ్ డ్రా అయింది. చైనాలోని హాంగ్‌జౌలో శనివారం జరిగిన మహిళల హాకీ ఆసియా కప్‌లో పూల్ బిలో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో జపాన్‌ను 2-2తో డ్రాగా ముగించడంలో నవనీత్ కౌర్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచింది. భారత్ తరఫున రుతుజా దాదాసో పిసల్ (30వ నిముషం), నవనీత్ (60) గోల్స్ చేయగా, జపాన్ తరఫున హిరోకా మురయామా (10), చికో ఫుజిబయాషి (58వ నిముషం) గోల్స్ చేశారు. తొలి క్వార్టర్ లో 10వ నిమిషంలో హిరోకా మురాయమా గోల్ చేయడంతో జపాన్ ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో క్వార్టర్ లో 30 సెకన్ల కంటే తక్కువ సమయంలో రుతుజా



దాదాసో పిసల్ గోల్ చేసి స్కోరును సమం చేసింది. మ్యాచ్ ముగియడానికి మూడు నిమిషాల కంటే తక్కువ సమయం ఉండగానే, చివరి క్వార్టర్‌లో చికో ఫుజిబయాషి పెనాల్టీ స్ట్రోక్ ద్వారా జపాన్ గోల్ చేసి మ్యాచ్‌లో రెండోసారి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత భారత గోల్ కీపర్ బిచ్చు దేవిని ప్రత్యామ్నాయంగా ఆట వెలుపల ఉంచారు. మ్యాచ్ చివరి క్షణాల్లో ప్రధాన కోచ్ హరేంద్ర సింగ్ అదనపు అవుట్‌ఫీల్డ్ ప్లేయర్‌ను ఎంచుకున్నాడు. పూర్తి సమయం హూటర్ మోగడానికి ముందు వెనుకబడిన జట్టు పెనాల్టీ కార్నర్ మిల్లీ సెకన్లను గెలుచుకుంది. నవనీత్ బంతిని గోల్‌లోకి డ్రిల్ చేసి మ్యాచ్‌ను డ్రా గా ముగించి భారతదేశాన్ని తన గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిపింది.



## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్
# సెమీఫైనల్స్‌కు జైస్మిన్, ఫోగట్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మహిళా బాక్సర్లు జైస్మిన్ లంబోరియా, నీరజ్ ఫోగట్ సెమీఫైనల్స్‌కు, పురుషుల బాక్సింగ్‌లో నరేందర్ బెర్వాల్, సుమిత్ కుందు కూడా ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఇంగ్లాండ్‌లోని లివర్‌పూల్‌లో జరిగిన ఈ పోటీల్లో మహిళ విభాగంలో జైస్మిన్ (57 కిలోలు), నీరజ్ ఫోగట్ (65 కిలోలు) ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. జైస్మిన్ ఆధిపత్య ఆరంభాన్ని ఇచ్చింది, ఉక్రేనియన్ బాక్సర్ డారియాఓల్వా హుతారినాపై ఏకగ్రీవంగా 5-0తో బౌట్‌ను గెలుచుకుంది. మరోవైపు, నీరజ్ వారి రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో ఫిన్నిష్ బాక్సర్ క్రిస్టా కోవలైనెన్‌ను తృటిలో ఓడించి 29-28 స్కోరుతో 32 స్ప్లిట్ డెసిషన్ విజయాన్ని సాధించారు. పురుష బాక్సర్లు సుమిత్ కుందు (75 కిలోలు), నరేందర్ బెర్వాల్ (90+ కిలోలు) రెండవ రోజున నాలుగు బౌట్‌లలో నాలుగు విజయాలు సాధించారు. నరేందర్, ఐరిష్ బాక్సర్ మార్టిన్ క్రిస్టోఫర్ మెక్‌డొనాగ్‌పై 4-1 స్ప్లిట్ నిర్ణయంతో తన రౌండ్ ఆఫ్ 32 బౌట్‌ను గెలిచాడు. అతను తొలి రౌండ్ పేలవంగా ఆడి మార్టిన్‌పై స్పష్టమైన పంచ్‌లు వేయలేకపోయాడు. దీంతో న్యాయమూర్తులు ఐరిష్ బాక్సర్‌కు అనుకూలంగా 4-1 తీర్పు ఇవ్వవలసి వచ్చింది. కానీ, మార్టిన్‌పై నరేందర్ స్ట్రెయిట్ పంచ్‌లతో 2, 3 రౌండ్లలో ఆధిపత్యం చెలాయించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరాడు. సుమిత్ రౌండ్ ఆఫ్ 32 బౌట్‌లో జోర్డాన్‌కు చెందిన మొహమ్మద్ అల్ హుస్సేన్‌పై 5-0 తేడాతో గెలుపొందాడు.

## జట్టులో సెలక్టైనా
# నో ఛాన్స్
### వీరంతా బెంచ్‌కే పరిమితం
### ఒక్క మ్యాచ్‌లోనూ ఆడని ప్లేయర్లు

ఆట




**న్యూఢిల్లీ:** 2025 ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుండి యుఎఈ లో ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. యుఎఈ తో పాటు, భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్, శ్రీలంక, హాంకాంగ్ ఇందులో ఉన్నాయి. ఈసారి టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇక ప్రతి పెద్ద టోర్నమెంట్‌లో, చాలా మంది ఆటగాళ్ళు బెంచ్ మీదే ఉంటారు. ఎంపికైనా వారికి మ్యాచ్‌లో ఆడే ఛాన్స్ రాదు. ఈ ఆసియా కప్‌లో కూడా ఇలా జరిగే అవకాశాలు ఉన్నాయి. అటువంటి వారిలో అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్ నూరుల్ హసన్ ఒకరు. బంగ్లాదేశ్ జట్టులో అతడు చోటు దక్కించుకున్నాడు. జట్టు కెప్టెన్ లిటన్ దాస్ కూడా వికెట్ కీపర్. నూరుల్ కు నెదర్లాండ్స్ తో జరిగిన ఒకే ఒక మ్యాచ్‌లో అవకాశం లభించింది. 2022 తర్వాత అతను ఆ జట్టు తరఫున ఆడిన ఏకైక టీ20 ఇది. అలాగే పాకిస్తాన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో హసన్ అలీకి చోటు దక్కుతుందనే ఆశ చాలా తక్కువ. అతనిని జట్టులోకి తీసుకోవడం చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో, అతను దాదాపు 9 ఎకానమీ రేటుతో పరుగులు ఇస్తాడు. భారత జట్టులో అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా రూపంలో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. శివం దూబే, హార్దిక్ పాండ్యా కూడా ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణాకు అవకాశం లభించే అవకాశం లేదు. ఇప్పటివరకు అతను ఒకే ఒక టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు, అది కూడా కంకషన్ ప్రత్యామ్నాయంగా మాత్రమే. దర్వేష్ రసూలి ఇప్పటివరకు ఆఫ్ఘనిస్తాన్ తరఫున 12 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను కేవలం 15 సగటుతో మరియు 112 స్ట్రైక్ రేట్‌తో 149 పరుగులు చేశాడు. అందుకే అతనికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశం రావడం కష్టంగా అనిపిస్తుంది. శ్రీలంక గురించి చెప్పాలంటే, చమిక కరుణరత్నే ఆసియా కప్ 2025లో ఒక్క మ్యాచ్ కూడా ఆడటం కష్టంగా అనిపిస్తుంది. గత రెండేళ్లలో, అతను శ్రీలంక తరఫున రెండు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.

# గ్రాండ్ స్విస్‌లో వైశాలి రెండో విజయం




## ప్రజ్ఞా, అర్జున్ హ్యాట్రిక్

**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్-2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ల దూసుకుపోతున్నారు. ఆర్ వైశాలి వరుసగా రెండో విజయాన్ని నమోదు చేయగా, ప్రజ్ఞానంద, ఎరిగైసి అర్జున్ తదితరులు రౌండ్ 2లో తమ తొలి హ్యాట్రిక్ గెలుపు సాధించారు. ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన సిల్క్ రోడ్ ఎక్స్‌పోలో తన విజయ ఊపును కొనసాగించి, ఆస్ట్రియాకు చెందిన ఓల్గా బెడెల్కాతో కలిసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఓపెన్ కేటగిరీలో, విజయాలతో తమ ప్రచారాన్ని ప్రారంభించిన విదిత్ గుజరాతీ, గుకేష్ దొమ్మరాజు, రెండవ రౌండ్‌లో డ్రాగా ఆడి, స్టాండింగ్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్, గ్రాండ్‌మాస్టర్ వైశాలి, మొదటి రెండు రౌండ్లలో వరుస విజయాలతో తన గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌ను ప్రారంభించింది. ఈ మ్యాచ్‌లో వైశాలి నెదర్లాండ్స్‌కు చెందిన ఎలైన్ రోబర్స్‌ను బ్లాక్ పావులతో ఓడించి దిగజారారు. డిఫెండింగ్ ఛాంపియన్ విదిత్, అభిమన్యు పురాణిక్ తో కలిసి ఆడిన ఈ మ్యాచ్‌లో 38 మూవ్‌ల డ్రాతో ఇద్దరు ఆటగాళ్లు 98 శాతం ఖచ్చితత్వంతో రాణించారు. ఇక గుకేష్ తుర్కియేకు చెందిన యాగిజ్ కాన్ ఎర్డోగ్మస్‌తో 46 మూవ్‌ల డ్రాగా ఆడాడు. ఇతర అగ్రశ్రేణి భారత గ్రాండ్‌మాస్టర్లు, ఆర్. పరాజ్ఞానంద, ఎరిగైసి అర్జున్ తమ తొలి రౌండ్ మ్యాచ్‌లలో డ్రాగా ముగిసిన తర్వాత చివరకు విజయాల బాటలోకి వచ్చారు. అర్జున్ నల్లటి పావులతో అర్మేనియాకు చెందిన హైక్ మార్టిరోస్యన్ పై, ప్రజ్ఞానంధ తెల్లటి పావులతో రష్యాకు చెందిన ఇవాన్ జెమ్లియాన్స్కీపై విజయం సాధించారు. అలాగే నిహాల్ సరిన్, లియోన్ మెండోంకా రెండవ రౌండ్‌లో టోర్నమెంట్‌లో తమ మొదటి విజయాన్ని సాధించారు.

వాణిజ్యం

## మంచి రిటర్నుల కోసం సావరిన్
# గోల్డ్‌బాండ్స్ మేలు!



**ముంబయి, సెప్టెంబరు 6:** బంగారంపై పెట్టుబడి కోసం ఫిజికల్ గోల్డ్, డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఇలా చాలానే ఉన్నా సావరిన్ గోల్డ్‌బాండ్స్ మంచి పెట్టుబడి సాధనంగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. గతంలో సావరిన్ గోల్డ్ బాండ్స్ అన్నింటికంటే బెస్ట్ ఆప్షన్‌గా ఉండేది. ఇక్కడ బంగారాన్ని కొనుగోలు చేసి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మనకు బంగారం రాదు కానీ బంగారం పెరిగిన దానికి అను గుణంగా నగదు వస్తుంది. ఇక్కడ 8 సంవత్సరం కాల పరిమితి ఉంటుంది కానీ ఐదేళ్ల దాటాక కూడా ముందుగానే తీసుకునేందుకు ఆప్షన్ ఉంటుంది. ఇప్పుడు ఐదేళ్ల గడిచిన సావరిన్ గోల్డ్ బాండ్ ఒక ట్రాంచీకి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ముందస్తు విమోచన ధర ప్రకటించింది. అదే గోల్డ్ బాండ్ 2020-21 సిరీస్ 6. దీనిని 2020, సెప్టెంబర్ 8న కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ ఇష్యూ చేసింది. ఈసారి సెప్టెంబర్ 7,8 హాలిడేస్ ఉన్న క్రమంలో సెప్టెంబర్ 6నే రిడీమ్ చేసుకునేందుకు డేట్‌గా ప్రకటించింది. ఇండియా బులియన్ అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ ధరల్ని బట్టి ఆర్బీఐ దీనిని ఖరారు చేస్తుంది. ఇప్పుడు ఈ సిరీస్‌కు సంబంధించి గోల్డ్ బాండ్ రిడెంప్షన్ ధర యూనిట్‌కు రూ. 10,610 గా పేర్కొంది. ఇది సెప్టెంబర్ 3,4,5 తేదీల్లో బంగారం ధరకు సంబంధించి సగటు ధర అని చెప్పొచ్చు. దీని ఇష్యూ ధర అంటే 2020 లో ప్రకటించిన ధర గ్రాము లేదా యూనిట్‌కు రూ. 5,117 గా ఉంది. ఇంకా ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసి డిజిటల్ మోడ్‌లో పేమెంట్ చేస్తే ఇక్కడ గ్రాముపై రూ. 50 డిస్కౌంట్ లభిస్తుంది. అంటే ఇక్కడ రూ. 5,067 కే ఒక యూనిట్ వచ్చిందన్నమాట. ఉదాహరణకు రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసి గోల్డ్ బాండ్ యూనిట్లు కొనుగోలు చేస్తే ఇష్యూ ధర రూ. 5067 చొప్పున రూ. 1 లక్షకు 19.73 గ్రాముల బంగారం వచ్చేది. ఇక ఇక్కడ ఇప్పటి ధర రూ. 10,610 తో చూస్తే ఇది రూ. 2,09,394 అయింది. దీనికి ఇంకా 2.50 శాతం వడ్డీ రేటు అదనం. అంటే రూ. లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి రూ. 1.10 లక్షలకుపైగా లాభం వస్తుందని బాండ్ ఇన్వెస్టర్లు పేర్కొంటుండటంతో సహజంగానే కొనుగోలుకు ఆసక్తి పెరుగుతోంది.



# జీఎస్టీ హేతుబద్ధీకరణ ఏకగ్రీవ ఆమోదంతోనే
### రాష్ట్రాల ఆర్థికమంత్రులకు కేంద్ర మంత్రి నిర్మలమ్మ లేఖలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** జీఎస్టీ శ్లాబులను కుదించి రెండు శ్లాబ్‌లకే పరిమితంచేస్తూ కేంద్రంచేపట్టిన జీఎస్టీ సంస్కరణలకు రాష్ట్రాలు మద్దతు ఇవ్వడంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీఎస్టీ మండలికి ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.
ఈనెల 3వ తేదీనే సమావేశం అయిన మండలి మొత్తం పన్ను శ్లాబ్‌లనుప్రక్షాళనచేసి హేతుబద్ధీకరించారు. ఈనెల 22వ తేదీనుంచి అమలుకు వస్తున్న ఈ కొత్తశ్లాబులు సామాన్య,మధ్యతరగతి, వాణిజ్యవర్గాలకు ఎంతో మేలుచేస్తుందని ప్రధానిమోడీనుంచి కేంద్రమంత్రులు అందరూ ప్రకటించారు. ఈనేపథ్యంలో ప్రక్షాళనకు జీఎస్టీమండలిలో సభ్యులుగా ఉన్న అన్ని రాష్ట్రాలుమద్దతివ్వడంపై నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తంచేస్తూ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థికమంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి రాష్ట్ర ఆర్థిక మంత్రికి స్వయంగా తాను లేఖ రాసి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపానని ఆమె అన్నారు. అలాగే జీఎస్టీ మండలి కూడా రాబడినష్టంపైనా పరిహారం అందించేందుకు కేంద్రం ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడంపై ఆమె హర్షం ప్రకటించారు.
ప్రస్తుతం శ్లాబుల్లో ఐదుశాతం మొత్తం సామాన్య మధ్యతరగతి కేటగిరీదేనని, 18శాతం మిగిలిన రంగాలకు ఉంటుందన్నారు. అలాగే 40శాతం శ్లాబ్ కేవలం లగ్జరీ, నాన్ ఆల్కహాలిక్ పానీయాలకు మాత్రమే విధిస్తామని చెప్పినసంగతి తెలిసిందే.

## జియో ఐపిఒ వచ్చే యేడాది తెచ్చేస్తాం!
### ముకేష్ అంబాని

**ముంబయి,సెప్టెంబరు 6:** వచ్చే ఏడాది మొదటి అర్థభాగంలో రిలయన్స్ వార్షిక సర్వసభ్య సమావేశంతోపాటు జియో ఐపిఒ కూడా ఉంటుందని రిల్ అధినేత ముకేష్ అంబాని ప్రకటించారు. భారతదేశం ప్రస్తుతం పురోగ




మిస్తోందని అన్నారు. చాలాకాలంగా ఎదురు చూస్తున్న జియో ఐపిఒపై ఆయన మాట్లా డుతూ ఐపిఒకోసం అనిన ఏర్పాట్లు పూర్తి చేసిన తర్వాత 2026 మొదటి అర్థభాగంలో తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతాయని అన్నారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత్ మరింత అభివృద్ధిలోకి దూసుకువెళుతున్నదని, అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. ఇప్పటికే భారత్ ప్రపంచంలోని నాలుగో ఆర్థిక వ్యవస్థ దేశంగా నమోదయిందని, ప్రధానిమోడీ నాయకత్వం లో భారత్ జిడిపి అన్ని ప్రధాన ఆర్థిక వ్యవ స్థలతో పోలిస్తే శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. భారత్ ప్రపంచ నమూ నాను కాపీచేయాల్సిన అవసరంమనకు లేదని, మనకు మన సొంత ప్రణాళిక ఉం దని, మన సొంతమైన ఇండియా ఫస్ట్‌మో డల్‌ను సృష్టించగల సామర్థ్యం మనకు ఉం దని అన్నారు. లోతైన సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించి మా మోడల్ భారత్ దేశ భద్రతను బలోపేతంచేస్తుందన్నారు. ఇది ప్రజలజీవితాలనుమెరుగుపరుస్తుందని పర్యా వరణాన్నికాపాడుతుందని అంబాని అన్నారు.



## 9న ఐఫోన్ 17 సిరీస్ విడుదల!

**బెంగళూరు, సెప్టెంబరు 6:** టెక్ దిగ్గజం యాపిల్ తన కొత్త ఐఫోన్ సిరీస్‌ను ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. 'డ్రాపింగ్' పేరుతో వచ్చే సెప్టెంబర్ 9న నిర్వహించనున్న ప్రత్యేక ఈవెంట్‌లో ఐఫోన్ 17 సిరీస్‌ను అధికారికంగా లాంచ్ చేయనుంది. ఈసారి ఐఫోన్ డిజైన్‌లో గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా భారీ మార్పులు ఉండబోతున్నాయని, 'ప్లస్' మోడల్ స్థానంలో సరికొత్తగా 'ఐఫోన్ 17 ఎయిర్'ను పరిచయం చేస్తున్నట్లు అంచనా. కొత్తగా రాబోయే ఐఫోన్ 17 ఎయిర్ కేవలం 5.5 మిల్లీమీటర్ల మందంతో అత్యంత సన్నని ఐఫోన్‌గా రికార్డు సృష్టించే అవకాశం ఉంది. మ్యాక్‌బుక్ ఎయిర్, ఐప్యాడ్ ఎయిర్ స్ఫూర్తితో దీనిని రూపొందించారు. ఇందులో 6.6 అంగుళాల స్క్రీన్, ప్రోమోషన్ సపోర్ట్, ఏ19 ప్రాసెసర్ వంటి ఫీచర్లు ఉంటాయి. బేసిక్ ఐఫోన్ 17తో పాటు ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ మోడళ్లు కూడా విడుదల కానున్నాయి. ఐఫోన్ 17 ప్రో కెమెరాలో మార్పులున్నాయి. ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ మోడల్‌లో సుమారు 5,000ఢత్తి సామర్థంతో ఇప్పటివరకూ ఐఫోన్లలో కెల్లా అతిపెద్ద బ్యాటరీని అమర్చనున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రస్తుత ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ (4,676ఎంఎహెచ్) కంటే ఎక్కువ. ఆకుపచ్చ, పర్పుల్ వంటి తాజా రంగులలో అందుబాటులోకి రానున్నది. ఐఫోన్17 బేస్ ధర సుమారు రూ. 89,900 నుంచి ఉంటుంది. ఐఫోన్ 17 ఎయిర్ ధర రూ.95,000 వరకు, అత్యంత ఖరీదైన ప్రో మ్యాక్స్ మోడల్ ధర రూ. 1,64,900 వరకు ఉండొచ్చని భావిస్తున్నారు.

# కాసులు కురిపిస్తున్న పెన్నీ స్టాక్!




**ముంబయి, సెప్టెంబరు 6:** స్టాక్ మార్కెట్లలో పెన్నీ స్టాక్స్‌పై రిటైల్ ఇన్వెస్టర్లు సహజంగానే దృష్టి పెంచుతూ ఉంటారు. అతిచిన్న మొత్తంతో ఉన్న ఈ స్టాక్స్ ధరలు కంపెనీ పనితీరును బట్టి, ఆర్థిక పరిపుష్టినిబట్టి 52 వారాల గరిష్టాన్ని కూడా చేరుకుంటాయి. అందువల్లనే ఈ స్టాక్స్ ఎక్కువ కొనుగోలుదారులను ఊరిస్తుంటాయి. ఎక్కువగా ఎస్ఎంఇ కేటగిరీలోనే ఇలాంటి స్టాక్స్ కనిపిస్తుంటాయి. వరుసగా అప్పర్ సర్క్యూట్లు కొడుతూ అనతి కాలంలోనే ఇన్వెస్టర్లకు మల్టీ బ్యాగర్ రిటర్న్లు అందిస్తుంటాయి. ఇందుకోసం మార్కెట్లను జాగ్రత్తగా పరిశీలించడం ముఖ్యం. ఏ కంపెనీ నుంచి ఎలాంటి ప్రకటనలు వస్తున్నాయి ఫ్యూచర్ ప్లాన్స్ ఏంటి ఫలితాలు ఎలా వస్తున్నాయి ఇలా అన్నీ గమనిస్తే ఈజీగానే మంచి రిటర్నులిచ్చే పెన్నీస్టాక్స్ గుర్తించవచ్చు..ఇప్పుడు గత కొద్ది రోజులుగా వరుసగా పెరుగుతూ కాసుల పంట పండిస్తున్న ఒక స్టాక్ గురించి చూస్తే అదే సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్. ఈ పెన్నీ స్టాక్ ఒకటి, రెండు కాదు.. ఏకంగా వరుసగా 25 ట్రేడింగ్ సెషన్లలో అప్పర్ సర్క్యూట్ కొడుతూనే వచ్చింది. దీంతో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. ఇది పశ్చిమ్ బెంగాల్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వర్తిస్తున్న ఒక కమర్షియల్ సర్వీసెస్ కంపెనీ. వరుస అప్పర్ సర్క్యూట్ల నేపథ్యంలో ఈ స్టాక్‌పై సోమవారం దృష్టి కేంద్రీకరించాలి. గురువారం సెషన్‌లో ఈ స్టాక్ ధర రూ. 11.84 వద్ద ముగియగా.. శుక్రవారం రోజు 2 శాతం అప్పర్ సర్క్యూట్‌తో రూ. 12.07 వద్ద స్థిరపడింది.
ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్ లిమిట్ 2 శాతంగానే ఉంది. అంటే రోజూ 2 శాతం చొప్పున పెరుగుతూ పోతోంది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 277.52 కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 12.07 కాగా.. కనిష్ట ధర రూ. 2.71 గా ఉంది. ఈ క్రమంలోనే గత 5 రోజుల్లో ఈ స్టాక్ ధర 8 శాతానికిపైగా పెరిగింది. నెలలో 47 శాతానికిపైగా పెరిగింది. ఆగస్ట్ 1 నుంచి ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్ కొడుతుంది. గత 6 నెలల్లో 260 శాతానికిపైగా పుంజుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14